PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

# ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu


సంపుటి : 43 సంచిక : 332 | విజయవాడ, శుక్రవారం 5 జులై 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 5 July 2024 | Rs

## నిరుద్యోగ భారతం

- జూన్‌లో 9.2 శాతం
- ఎనిమిది నెలల గరిష్టానికి చేరిక
- 18.5 శాతం మహిళలకు పని దొరకడం లేదు
- దేశంలో ఆర్థిక మందగమనం..!

లోపలి పేజీలో..



ముంబయిలోని వాంఖడే స్టేడియంలో టీమిండియా ఆటగాళ్లకు రూ.125కోట్ల చెక్‌ను అందజేస్తున్న బిసిసిఐ అధ్యక్షులు రోజర్ బిన్ని, సెక్రటరీ జే షా తదితరులు



# జగజ్జేతలకు జేజేలు

- 'విక్టరీ పరేడ్'కు పోటెత్తిన అభిమానులు
- ప్రపంచ ఛాంపియన్స్‌కు ఘన స్వాగతం
- ప్రధానిని కలిసిన రోహిత్ బృందం
- వాంఖడే స్టేడియంలో సన్మానం
- రూ.125కోట్ల చెక్ అందజేత

**న్యూఢిల్లీ:** 17ఏళ్ల తర్వాత టి20 ప్రపంచకప్ సాధించిన ఆటగాళ్లను చూసేందుకు అభిమానులు లక్షలాదిగా తరలి వచ్చారు. విశ్వ విజేతలుగా స్వదేశంలో అడుగుపెట్టిన భారత జట్టుకు తొలుత అపూర్వ స్వాగతం లభించింది. మువ్వన్నెల జెండాలు చేతబూనిన అభిమానులతో ముంబయిలోని నారీమన్ బీచ్‌రోడ్డు కిక్కిరిసింది. గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో టాప్‌లెస్ బస్సులో ట్రోఫీని చూపుతూ ఆటగాళ్ళు అభిమానులను ఉత్సాహపరిచారు. అశేషమైన అభిమానులు దారిపొడవునా నీరాజనాలు పలుకుతూ 'జయహో టీమిండియా' నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ 'విక్టరీ పరేడ్' వాంఖడే స్టేడియం వరకు(సుమారు రెండు కిలోమీటర్లు) సాగింది. బార్బొడాస్‌లో వర్షాల కారణంగా నిలిచిన ఆటగాళ్ల కోసం బిసిసిఐ ప్రత్యేక విమానం ఏర్పాటు చేయగా.. ఉదయం ఢిల్లీకి చేరుకున్న ఆటగాళ్లకు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ కలిసి టీమిండియా ఆటగాళ్లు ముంబయికి బయల్దేరి వెళ్లారు.

# ఆర్థికంగా ఆదుకోండి

- ప్రధానికి చంద్రబాబు వినతి • గత ప్రభుత్వ తప్పిదాలే కారణమని వివరణ • హోదా, విశాఖ ఉక్కు ఊసే లేదు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తి చేశారు. తాజా ఎన్నికల్లో గెలిచి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారిగా గురువారం ఢిల్లీ వెళ్లిన ఆయన ప్రధానమంత్రితో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. ఉదయం 10.15 గంటలకు ప్రధానిని ఆయన నివాసంలో కలిసిన చంద్రబాబు వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రాన్ని ఆదుకోవాలంటూ వినతిపత్రం అందచేశారు. 'గత ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలు, అవినీతి కారణంగా రాష్ట్రం గతంలో ఎన్నడూ లేని క్లిష్ట పరిస్థితులను ఎదుర్కుంటోంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకోవడం తప్ప మరో మార్గం లేదు' అని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు సిఎం



కార్యాలయం పత్రికా ప్రకటనను విడుదల చేసింది. తొలి పర్యటనలో ప్రధాని వద్ద వివిధ అంశాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కీలకమైన ప్రత్యేకహోదా, విశాఖ ఉక్కు పరరిరక్షణ అంశాలను మాత్రం ప్రస్తావించలేదని సమాచారం. సిఎం కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలోనూ ఈ అంశాలు ప్రస్తావనకు నోచుకోలేదు. ఆ ప్రకటన ప్రకారం సిఎం ప్రస్తావించిన అంశాలు:

**మోడీ నాయకత్వంపై విశ్వాసం**

ముఖ్యమంత్రి హోదాలో ప్రధాని మోడీని తొలిసారి కలిసిన చంద్రబాబు ఆయన నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్‌డిఎ కూటమికి దేశ ప్రజలు మూడవ సారి కూడా అపూర్వ విజయాన్ని కట్టబెట్టారని, రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమిపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారని తెలిపారు.

**వైసిపి పాలనపై**

2014లో జరిగిన అశాస్త్రీయ, అన్యాయమైన విభజన కారణంగా తలెత్తిన మిగతా 2లో

**ప్రధానికి చేసిన విజ్ఞప్తులివి**

- రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల నిర్వహణకు కొంత కాలం పాటు కేంద్రం పూర్తి చేయూత
- పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి సంపూర్ణ మద్దతు
- రాజధాని అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్‌తో పాటు మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన సమగ్ర ఆర్థిక సహాయం.
- పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహకాలు
- రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం పథకం కింద రోడ్లు, వంతెనలు, నీటిపారుదల, తాగునీటి ప్రాజెక్టుల వంటి రంగాలకు పెట్టుబడి సాయం కింద అదనపునిధుల మంజూరు
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి బుందేల్‌ఖండ్ ప్యాకేజి తరహా సాయం
- దుగరాజపట్నం పోర్టు అభివృద్ధికి సాయం

## జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం

**రాంచీ :** జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. జెఎంఎం, ఇండియా వేదిక ఎమ్మెల్యేలు బుధవారం సమావేశమై హేమంత్ సోరెన్‌ను తమ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, ఆయనకు మార్గం సుగమం చేసేందుకు చంపయి సోరెన్ రాజీనామా వెంటవెంటనే జరిగిపోయాయి. . జూన్ 28న బెయిల్‌పై విడుదలైన సోరెన్ ఐదు నెలల క్రితం మనీలాండరింగ్ కేసులో ఇడి తనను అరెస్టు చేయడానికి ముందు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో హేమంత్ సోరెన్‌కు విధేయుడైన చంపయి సోరెన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

గురువారం సాయంత్రం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జార్ఖండ్ 13వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ చేత గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సోరెన్ తండ్రి, జెఎంఎం అధ్యక్షులు శిబు సోరెన్, అతని తల్లి రూపి సోరెన్, భార్య కల్పనా సోరెన్, ఇండియా వేదిక నాయకులు పాల్గొన్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం హేమంత్ సోరెన్‌కు ఇది



ప్రమాణ స్వీకారం చేస్తున్న హేమంత్ సోరెన్

మూడోసారి. కాగా, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల తరువాత జార్ఖండ్‌లో ఎమ్మెల్యేల సంఖ్య 76కు తగ్గింది. ఇండియా వేదికలోని జెఎంఎంకు 27, కాంగ్రెస్‌కు 17, ఆర్‌జెడికి ఒక్క ఎమ్మెల్యే ఉన్నారు. బిజెపికి 24 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం ఎమ్మెల్యేలు సంఖ్య 81కాగా, ఇటీవల నలుగురు ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. బిజెపి ఎమ్మెల్యే జైప్రకాశ్ భాయ్ పటేల్ కాంగ్రెస్‌లో చేరడంతో అతనిపై వేటు పడింది. జార్ఖండ్‌లో ఈ ఏడాదిలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# మా రియాక్షన్ ఉంటుంది..!

- ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక
- పిన్నెల్లితో గంటపాటు ములాఖత్

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

రాష్ట్రంలో విధ్వంస పాలన సాగుతుందని, ఇదే జరిగితే మా రియాక్షన్ చూడాల్సి వస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఆస్తులు ధ్వంసం చేస్తూ తిరిగి బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, ఇది ఏ మాత్రమూ న్యాయం కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాపాలు పండుతున్నాయని, రాష్ట్రంలో విధ్వంస రాజకీయాలకు పాల్పడుతూ విష సంస్కృతికి బీజం వేస్తున్నారని, దీనికి ఫుల్ స్టాప్ పెట్టకపోతే రియాక్షన్ కూడా అదే స్థాయిలో ఉంటుందంటూ హెచ్చరిం చారు. నెల్లూరు జిల్లా జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ములాఖత్ అయ్యేందుకు గురువారం ఉదయం విజయవాడ నుంచి హెలికాప్టర్‌లో కనుపర్తిపాడు లోని ఉన్నత పాఠశాలకు, అక్కడి నుంచి జైలు వద్దకు చేరుకున్నారు. పిన్నెల్లితో గంటపాటు ములాఖత్ అయ్యారు. అనంతరం జైలు బయట మీడియాతో జగన్ మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, మంచి పాలన అందించడంలో చంద్రబాబు దృష్టిపెడితే మంచిదన్నారు. కేవలం టిడిపికి ఓటు వేయలేదన్న కారణం తో ఏకంగా



మాట్లాడుతున్న జగన్

ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో కులం, మతం, ప్రాంతం, ఏ పార్టీకి ఓటు వేశారన్నది చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికీ ప్రతి పథకం డోర్ డెలివరీ చేశామని తెలిపారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసపూరిత హామీలకు ప్రజలు కాస్తో కూస్తో ఆకర్షితులై, ఆ పది శాతం ఓట్లు అటు షిఫ్ట్ అయి అధికారంలోకి వచ్చారన్నారు. . రైతులకు రైతు భరోసా కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పారని, కానీ ఖరీఫ్ ప్రారంభమైనా ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు స్థాయిలో ఒక రెడ్ బుక్, లోకేష్ స్థాయిలో మరో రెడ్ బుక్, ఎమ్మెల్యే స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ఇలా రెడ్ బుక్‌లు పెట్టుకుని ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని చెప్పారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఏకంగా 307 సెక్షన్ కేసు పెట్టారన్నారు. మే 14న ఘటన జరిగితే 23న హత్యాయత్నం కేసు నమోదు చేశారని, నిజంగా దాడి జరిగితే ఆ రోజు ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. జగన్ వెంట ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పి.అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మనుక్రాంత్‌రెడ్డిలు ఉన్నారు.

# ఉద్యమించిన విద్యార్థి లోకం

## దేశవ్యాప్త బంద్ సక్సెస్ • పలుచోట్ల అరెస్టులు

- ఎన్‌టిఎ రద్దు, కేంద్ర విద్యామంత్రి రాజీనామాకు డిమాండ్
- యువతను బిజెపి మోసం చేస్తోంది : మయూఖ్ బిశ్వాస్



కర్ణాటకలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

ఎన్‌టిఎను రద్దు చేయాలని, కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపుమేరకు గురువారం దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. విద్యా రంగం పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, వినాశకర నూతన విద్యా విధానంపైనా విద్యార్థి లోకం గళమెత్తింది. అటు కాశ్మీర్ నుండి ఇటు కన్యాకుమారి వరకు అంతటా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు సమస్త విద్యా సంస్థలు బంద్ పాటించాయి.

కొన్ని రాష్ట్రాల్లో విద్యా సంస్థలు ముందుగానే సెలవుగా ప్రకటించాయి. . వివిధ రాష్ట్రాల్లో ఎస్‌ఎఫ్‌ఐతో సహా పలు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేశారు.

త్రిపురలో అక్కడి బిజెపి ప్రభుత్వం విద్యార్థులపై అణచివేత చర్యలకు దిగింది. అగర్తలలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సులేమాన్ అలీ, సద్నిపాన్ దేబ్, గిరిజన విద్యార్థి సంఘం (టిఎస్‌యు) నేతలు నేతాజీ దేబ్ వర్మ, సుజిత్ త్రిపురలతో సహా 50 మందిని పోలీసులు అరెస్టు చేశారు. హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లా నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ విద్యార్థులు వీధుల్లోకి వచ్చి బంద్‌ను విజయవంతం చేశారు. కాశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు రోడ్డెక్కారు.

కేరళలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు రాజ్‌భవన్‌కు భారీ మార్చ్‌ను నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ కేరళ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అనుశ్రీ, అర్షోలతో సహా పలువురిని పోలీసులు అరెస్టు చేశారు.

తెలుగు రాష్ట్రాల్లోనూ బంద్‌కు విశేష స్పందన లభించింది. పలు విశ్వవిద్యాలయాలు పరీక్షలను వాయిదా వేశాయి. ఎస్‌ఎఫ్‌ఐతో పాటు ఎఐఎస్‌ఎఫ్, ఎన్‌ఎస్‌యుఐ, ఎఐఎస్‌ఎ, పిడిఎస్‌యు, పిడిఎస్ఒ సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. అలాగే ఎస్‌ఎస్‌ఐ తమిళనాడు రాష్ట్ర కమిటీ బంద్‌ను విజయవంతంగా నిర్వహించింది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో ఎస్‌ఎఫ్‌ఐ నిరసన ర్యాలీ నిర్వహించింది.

పశ్చిమ బెంగాల్‌లో అన్ని ప్రధాన విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు బంద్‌ను మిగతా 7లో

లోపలి పేజీలో..

### కాంటూరు లెక్కలకు ముంపునకు సంబంధం లేదు

- ముంపు ప్రాంతాల్లో రైతు, కౌలురైతు, వ్యకాస నాయకుల పర్యటన

### జోషీ..సంఘ్ పరివార్ మనిషి !

- ఎన్‌టిఎ ఛైర్మన్‌పై గతంలో నిఘా నివేదిక
- ఆర్‌ఎస్‌ఎస్ ప్రతిపాదనతోనే 2006 ఎంపిపిఎస్‌సి పదవి
- 2009లో ప్రొఫెసర్ల నియామకంలో అక్రమాలు

### విద్యుదాఘాతంతో పారిశుధ్య కార్మికుడు మృతి

- నష్టపరిహారం, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్

## మధ్యాహ్న భోజన కార్మికురాలి ఆత్మహత్యాయత్నం

- టిడిపి నేతల వేధింపులు

**ప్రజాశక్తి-ఉరవకొండ (అనంతపురం జిల్లా)**

మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయాపురం ఎంపిపి పాఠశాలలో గురువారం జరిగింది. బాధితురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛాయాపురం గ్రామానికి చెందిన సుంకమ్మ గత 23 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికురాలిగా ఉంటూ పిల్లలకు భోజనం అందిస్తున్నారు. ఇటీవల టిడిపి అధికారంలోకి రావడంతో భోజన ఏజెన్సీని వదిలేయాలంటూ టిడిపి నాయకులు ఆమెను బెదిరించారు. తాను ఎలాంటి వివాదాల్లో లేనని, తన జీవనాధారం దూరం చేయొద్దంటూ ఆమె ప్రాధేయపడినా వినిపించుకోలేదు. దీంతో మనస్తాపానికి గురై పాఠశాల ఆవరణంలోనే పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆత్మహత్యాయత్నంకు కారణమైన టిడిపి నేతలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి విరూపాక్షి, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి డిమాండ్ చేశారు. గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని వారు పరామర్శించారు.

## బ్రిటన్ సాధారణ ఎన్నికలు

# ఓటమి దిశగా టోరీలు

**లండన్:** బ్రిటన్‌లో పద్నాలుగేళ్ల టోరీల పాలనకు చరమగీతం పాడే కీలకమైన పార్లమెంటు ఎన్నికలు గురువారం నాడిక్కడ జరిగాయి. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సాగింది. దేశ వ్యాపితంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే ప్రజలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పోలింగ్ ప్రారంభమైన మొదటి గంటలోనే ప్రధాని రిషి సునాక్, లేబర్ పార్టీ నాయకుడు కీర్ స్టార్మర్ సతీ సమేతంగా వచ్చి ఓటు హక్కు వినియోగించు కున్నారు. సునాక్ తన నియోజకవర్గమైన నార్త్ యార్క్‌షైర్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేయగా, తదుపరి ప్రధానిగా ప్రచారంలో ఉన్న స్టార్మర్ లండన్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇతర ప్రముఖుల్లో లేబర్ పార్టీ నుంచి బహిష్కరించబడిన వామపక్ష వాది జెరిమి కార్బిన్ గొడాల్మింగ్ అండ్ యాష్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఆయన ఇస్లింగ్టన్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. మొత్తం 650 స్థానాలున్న పార్లమెంటు దిగువ సభ (హౌస్ ఆఫ్ కామన్స్)కు జరుగుతున్న ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ విజయం ఖాయమని, మెజార్టీ ఎంత అన్నదే తేలాల్సి ఉందని దాదాపు అన్ని ప్రధాన సర్వేలు చెబుతున్నాయి. స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ అపూర్వమైన విజయం సాధించబోతోందని, గత ఎన్నికలతో పోల్చితే ఈ సారి లేబర్ పార్టీకి 200 సీట్లు అధికంగా రావచ్చని అంచనా. ఈ అంచనాలన్నీ కచ్చితమని తేలితే అధికార కన్సర్వేటివ్ పార్టీకి 80 సీట్లకు మించి రాకపోవచ్చు.




ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఇంగ్లండ్ పౌరులు

# పార్లమెంట్‌లో అల్లూరి విగ్రహం పెట్టాలి

- మన్యం పోరాట స్ఫూర్తితో సామ్రాజ్యవాదంపై పోరు
- సీతారామరాజు శత వర్ధంతి సభలో వక్తల పిలుపు

**ప్రజాశక్తి - భీమవరం టౌన్, నరసాపురం**

మన్యం విప్లవ పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని, పార్లమెంట్‌లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రజాశక్తి మాజీ సంపాదకులు వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అల్లూరి 127వ జయంతి సందర్భంగా గురువారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలోని జువ్వలపాలెం రోడ్డులో ఉన్న అల్లూరి స్మృతి వనం వద్ద శత వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ఛైర్మన్ బి.బలరాం అధ్యక్షత వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అల్లూరి అభిమానులు మోగల్లు చేరుకుని అక్కడి నుంచి కుముదవల్లి మీదుగా మోటార్ సైకిల్ ర్యాలీతో భీమవరంలోని స్మృతి వనానికి చేరుకున్నారు. అల్లూరి కాంస్య విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అల్లూరి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగలా నిర్వహించడం అభినందనీయమన్నారు. భీమవరంలో అల్లూరి విగ్రహాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించడం హర్షణీయమని, అయితే 2017లో అల్లూరి కాంస్య విగ్రహం పార్లమెంట్‌లో ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేసి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో అల్లూరి విగ్రహం పెట్టడానికి నరసాపురం ఎంపి, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మతోపాటు ఈ ప్రాంత ఎంపిలంతా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో అల్లూరి జ్ఞాపకాలను అభివృద్ధి చేసేందుకు అల్లూరి విజ్ఞాన యాత్ర ప్రారంభించాలన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినప్పటికీ ఇంకా మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఎవరి మత విశ్వాసాలు వారివని, ఎవరి సంప్రదాయాలు వారికి ఉంటాయని, ఈ విషయాన్ని మిగతా 2లో



అల్లూరి కాంస్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

## మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అరెస్ట్

- మైనర్ బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మైనర్ బాలికను అత్యాచారం చేసిన ఘటనలో కోడుమూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్‌పై కర్నూలు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. విచారణలో భాగంగా ఆయనను ఓర్వకల్లు పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలుస్తోంది. శుక్రవారం రిమాండుకు తరలించే అవకాశం ఉన్నట్లు సమాచారం. తన ఇంట్లో పనిచేసే ఓ బాలికను చాలాకాలంగా లైంగికంగా వేధింపులకు గురిచేస్తూ, బలవంతంగా అత్యాచారం చేసినట్లు బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కర్నూలు రెండో పట్టణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణను ప్రారంభించారు. ఈ ఘటనపై ఎన్నికలకు ముందే బాధితురాలిని బెదిరించి, పెద్దల సమక్షంలో చర్చలు జరిపి పంచాయితీతో సరిపెట్టినట్లు తెలుస్తోంది. అధికారం చేతులు మారాక తిరిగి బాధితులు సదరు ఘటనపై రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. తిరిగి కేసును తాజాగా గురువారం నమోదు చేసినట్లు సమాచారం. ఈ కేసును కర్నూలు డిఎస్‌పి కె.విజయ్ కుమార్ విచారణ చేపడుతున్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించండి

- ఎపి గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలను పరిష్కరించాలని ఎపి గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌ల అసోసియేషన్ కోరింది. ఈ మేరకు గురువారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో డిప్యూటీ సిఎం కార్యాలయంలో వినతిపత్రం అందజేసింది. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, నాయకులు పరంధామయ్య, బి నర్సింహులు, వీరేష్‌గౌడ్, మహేష్, హరినాథ్, రామానాయక్, బాలు, రాజు నాయక్, గోపాల్ తదితరులు డిప్యూటీ సిఎం కార్యాలయంలోని కార్యదర్శి హరి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్‌ల అక్రమ తొలగింపులను ఆపాలని కోరారు. అలాగే వేతనాలు పెంచాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై కూడా వినతిపత్రం అందజేశారు. సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.

## సమస్యలు పరిష్కరించండి

- ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జెఎసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నేషనల్ హెల్త్ మిషన్‌లోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జెఎసి కోరింది. ఈ మేరకు ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జెఎసి గౌరవ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, ఛైర్మన్ డి దయామణి, కోశాధికారి ఎ సింహాచలం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మానవవనరుల అభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్, వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో 2014కు ముందు నుండి పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా చూడాలన్నారు. ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్‌ను అమలు చేయాలని కోరారు. బదిలీలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## 8న వైఎస్‌ఆర్ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

- పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఈ నెల 8న రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యాన సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు. తాడేపల్లిలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డి ఆశయాల సాధన కోసం పెట్టిన పార్టీ వైసిపి అని, ఆయన స్ఫూర్తితో ముందుకెళతామని చెప్పారు. వైఎస్‌ఆర్ జయంతిని ఘనంగా నిర్వహించడంతోపాటు రక్తదానం, పాఠశాలల్లో పుస్తకాల కంపెనీ తదితర సేవా కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

## ఆర్థికంగా ఆదుకోండి

మొదటిపేజీ తరువాయి

పరిణామాలతో రాష్ట్రం ఇంకా పోరాడుతోందని తెలిపారు. అదనంగా గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవినీతి, దూరదృష్టిలేని పాలన కారణంగా రాష్ట్ర ఆర్థికస్థితి దయనీయంగా మారిందని ప్రధాని దృష్టికి తీసుకువెళ్లారు. విభజన కన్నా ఎక్కువ నష్టం గత పాలన కారణంగా రాష్ట్రానికి జరిగిందని తెలిపారు.

**భారీ మూల్యం**

'గత ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి పై దృష్టి లేదు. వృద్ధి క్షీణించింది. ఆదాయ వసూళ్లు తగ్గిపోయాయి. పోలవరం ప్రాజెక్ట్, నీటి వనరులు, రోడ్లు, రాజధాని నగరం వంటి కీలకమైన మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను విస్మరించారు' అని తెలిపారు.

**వనరుల కొరత**

రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక వనరుల కొరత ఎదుర్కుంటోందని ప్రధానికి చంద్రబాబు వివరించారు. జీతాలు, పెన్షన్‌లు, డెట్ సర్వీసింగ్‌తో సహా వివిధ పథకాల ఖర్చులు రాష్ట్ర ఆదాయాన్ని మించిపోయాయని పేర్కొన్నారు. గత ప్రభుతం రాష్ట్ర ఖజానాకు భవిష్యత్తులో వచ్చే ఆదాయాలను, ప్రభుత్వ భవనాలను సైతం తనఖా పెట్టి రుణాలు తెచ్చిందని తెలిపారు. మరోవైపు ప్రజల్లో ఆకాంక్షలు విపరీతంగా పెరిగాయని చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనివ్వడం తప్ప మరో మార్గం లేదని, ఆ దిశలో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మారుస్తాం

- రవాణా నియంత్రణకు యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్
- హోంమంత్రి అనిత


మంత్రుల సబ్‌కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మారుస్తామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించేందుకు యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణపై రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన మంత్రుల సబ్ కమిటీ తొలి సమావేశం గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. మంత్రి అనిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సబ్ కమిటీ సభ్యులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణితోపాటు డిజిపి ద్వారకా తిరుమలరావు, సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంజాయి, అక్రమ మద్యం, సారా, మత్తు పదార్థాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం పబ్లిసిటీ సెల్‌లో మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి కలిసి మీడియాతో మాట్లాడారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసైతే వారి భవిష్యత్తుకు, కుటుంబాలకు తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. త్వరలోనే ఒక ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరును కూడా ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో గంజాయి పంటను నాశనం చేసేందుకు గత రెండేళ్లుగా ప్రభుత్వం సెబ్‌కు అనుమతులివ్వలేదని విమర్శించారు. గంజాయి సాగుకు పెట్టుబడి పెట్టే, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మత్తు పదార్థాల అలవాటును నియంత్రించే డి-అడిక్షన్, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కేసుల్లో ఖైదీలుగా శిక్షలు అనుభవిస్తున్న వారిలో అత్యధికం మైనర్లే ఉండటం బాధాకరమన్నారు. గంజాయి సాగుపై సమాచారం ఇచ్చిన వారికి ప్రభుత్వం తరపున తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో కాఫీ, అల్లం, చింతపండు, పసుపు వంటి పంటలను మాత్రమే సాగు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు ఐటిడిఎను కూడా భాగస్వామ్యం చేస్తామన్నారు.

# విద్యార్థులకు గుడ్లు, చిక్కీలు

- గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తాం
- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థులకు గుడ్లు, చిక్కీలను పంపిణీ చేయాలని అధికారులను విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలోని బకాయిలను అతి త్వరలో చెల్లిస్తామని చెప్పారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఇవ్వాల్సిన గుడ్లు ఇవ్వడం లేదని లోకేష్ దృష్టికి వచ్చింది. ఈ అంశంపై మధ్యాహ్న భోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో సచివాలయంలో గురువారం ఆయన సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా గుడ్ల కాంట్రాక్టర్లకు రూ.112.5 కోట్లు, చిక్కీల కాంట్రాక్టర్లకు రూ.66 కోట్లు చొప్పున వైఎస్ జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని తేలింది. బకాయిలు భారీగా ఉండటంతో గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని కాంట్రాక్టరు గుడ్లు సరఫరా నిలిపివేశారని మంత్రి దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టరు బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**పరిశ్రమల అనుసంధానంతో ఉపాధి అవకాశాలు**

ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలను పరిశ్రమలతో అనుసంధానం చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను లోకేష్ ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంటుశాఖ ఉన్నతాధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) సెంటర్, మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ ట్రైనింగ్ సెంటర్ నెలకొల్పేందుకు సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విదేశాల్లోని కేరళ ప్రజలకు ఉపాధి కల్పనపై ఆ రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో స్కిల్‌డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఎమ్‌డి రాజబాబు, ఎంప్లాయిమెంటు అండ్ ట్రైనింగ్ డైరెక్టరు నవ్య, సీడ్‌యాప్ సిఇఒ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**జగన్‌కు లోకేష్ ప్రశ్నలు**

గత ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్‌ను చంపింది, ప్రజా వేదికను కూల్చింది, బిసి బిడ్డ అమర్‌నాథ్ గౌడ్‌ను చంపింది, ప్రతిపక్ష నేత ఇంటిపై దాడి చేసింది, అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి చంపింది, టిడిపి కార్యకర్త చంద్రయ్యను చంపింది ఎవరు? అని నారా లోకేష్ ఒక ప్రకటనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. రూ.25 లక్షలు ఖర్చు చేసి హెలికాప్టర్‌లో వెళ్లిమరీ ఇవిఎం పగలగొట్టిన వ్యక్తిని ఓదార్చిన పెత్తందారు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. దోపిడీకి హద్దులేదా? అని జగన్‌ను మరో ప్రకటనలో ప్రశ్నించారు.


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న విఒఎల సంఘం నేతలు

## విఒఎల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

**మంత్రికి ఎపి వెలుగు విఒఎల సంఘం వినతి**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విఒఎల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) కోరింది. ఈ మేరకు గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీలకు నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి మాట్లాడుతూ.. విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. అలాగే రూ.పది లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనేక మంది అనారోగ్యంతో, ప్రమాదాలుపాలై ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. యాక్సిడెంట్ సహజ మరణాలకు పిఎంజెజెబివై పథకాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం అధ్యక్షులు రూపాదేవి, నాయకులు తిరుపతయ్య, సోమన్న, కృష్ణమ్మ, మహేష్, గిరిజ, గుంటెప్ప తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి కెరటం.. అల్లూరి

- రూ.50 లక్షలతో సీతారామరాజు పార్కు అభివృద్ధి : స్పీకర్


అల్లూరి సమాధి వద్ద నివాళ్లర్పిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి - యంత్రాంగం

అల్లూరి 127వ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా జరిగాయి. బ్రిటిష్ వాళ్లకు ముచ్చెమటలు పట్టించిన గొప్ప పోరాట యోధుడు అల్లూరి అని పలువురు నేతలు కొనియాడారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని చిన్న వయస్సులోనే గడగడలాడించిన ఆ మహనీయుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఎ.ఎల్.పురంలో ఉన్న అల్లూరి ఘాట్ వద్ద అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమంలో ఎపి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అల్లూరి సమాధి వద్ద నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజును నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. అల్లూరికి జాతి మొత్తం రుణపడి ఉంటుందని తెలిపారు. రూ.50 లక్షల నిధులతో అల్లూరి పార్కును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడే అల్లూరి జాతీయ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు ఏర్పాటు చేసిన అల్లూరి చిత్రకళా మందిరాన్ని అయ్యన్న ప్రారంభించారు. అల్లూరి చరిత్రకు సంబంధించిన కళాఖండాలు విద్యార్థుల పరిశోధనలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెలియజేసే ఇటువంటి చిత్రకళా మందిరాలు ఎంతో ఉపయుక్తమన్నారు. అల్లూరి జన్మస్థలమైన విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో పర్యాటక శాఖ ఆధ్వర్యాన జయంతి ఉత్సవాలు జరిగాయి. భీమిలి ఆర్‌డిఒ భాస్కరరెడ్డి, మాజీ మంత్రి ఆర్‌ఎస్‌డిపి.అప్పలనరసింహరాజు పాల్గొన్నారు. అల్లూరి జయంతిని పురస్కరించుకుని సిఐటియు ఆధ్వర్యాన విశాఖలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు సర్వే పనుల అడ్డగింత

ప్రజాశక్తి - దేవరాపల్లి (అనకాపల్లి)

సరియా జలపాతం ప్రాంతంలోని రిజర్వు ఫారెస్టులో హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం అదానీ కంపెనీకి చెందిన కొంత మంది రహస్య సర్వేకు పూనుకోగా వారిని స్థానిక గిరిజనులు గురువారం అడ్డుకున్నారు. తమ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా ఎందుకు సర్వే చేపడుతున్నారని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి.దొర మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే దేవరాపల్లి మండలంలోని వాలాబు పంచాయతీలో సగం గ్రామాలకు, అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని కొన్ని గ్రామాలకు, చీడికాడ మండలం కోనాం ప్రాజెక్టు ఆయకట్టుదారులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలోని అమాయక గిరిజనులను మోసం చేసి డబ్బులు ఆశ చూపి సర్వే పనులు చేస్తున్నారని తెలిపారు. మోసపూరిత మాటలను గిరిజనులు నమ్మొద్దని అన్నారు. రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో ఇంత జరుగుతున్నా అటవీ అధికారులు చోద్యం చూడటం దారుణమన్నారు.

గిరిజనులకు, అదానీ కంపెనీ మనుషులకు ఘర్షణలు తలెత్తే ప్రమాదముందన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నెలకొల్పాలంటే గిరిజనుల గ్రామ సభ అనుమతి ఉండాలన్నారు. పీసా, అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టం వంటివాటిని అతిక్రమించి ముందుకెళ్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రహస్యంగా సర్వే నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సుంకమ్మపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి


- ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అనంతపురం జిల్లా ఛాయాపురం ఎంపిపి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు సుంకమ్మపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి డి రమాదేవి డిమాండ్ చేశారు. ఎన్నికల అనంతరం అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో చిన్న కార్మికులపై దౌర్జన్యం చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని గురువారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలను అని చూడకుండా దుర్భాషలాడుతూ భౌతిక దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఛాయాపురం పాఠశాలలో 23 ఏళ్లుగా వంట చేస్తున్న సుంకమ్మపై ఆ గ్రామానికి చెందిన 30 మంది పురుషులు దాడికి దిగారని వివరించారు. అవమానాన్ని భరించలేక సుంకమ్మ పురుగులు మంది తాగిందని తెలిపారు. గుంతకల్లు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. యథాతథంగా ఆమెను పనిలో కొనసాగించాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గుండెపోటుతో ఆర్మీ జవాన్ మృతి

ప్రజాశక్తి- బాపట్ల


రజ్జుబాషా (ఫైల్)

బాపట్లకు చెందిన ఇండియన్ ఆర్మీ ఉద్యోగి షేక్ రజ్జు బాషా (42) గుండెపోటుతో మృతి చెందారు. జమ్ముకాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతో కన్నుమూశారని కుటుంబసభ్యులకు గురువారం ఆర్మీ అధికారులు సమాచారమిచ్చారు. ఈ విషయాన్ని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. రజ్జు బాషా మృతదేహం శుక్రవారం బాపట్లకు చేరుకోవచ్చుని ఆయన తెలిపారు.

## వైద్య రంగంలోకి విదేశీ పెట్టుబడులు

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైద్య రంగంలో పెట్టుబడులకు రాష్ట్రంలో అపారమైన అవకాశాలు వున్నాయని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్‌లో వైద్యారోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో జినోమిక్స్, పర్యావరణ మెడ్ టెక్, బయోటెక్ విభాగాల్లో అనుభవం వున్న అబుదాబి ఎంఎఫ్2 సంస్థ ప్రతినిధులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

రాష్ట్రంలో మూడు ఎకానమిక్ కారిడార్లు, తొమ్మిది మున్సిపాలిటీల్లో హెల్త్ హబ్‌లు, అమరావతి హెల్త్ సిటీలో పెట్టుబడులకు అవకాశాలు ఎక్కువగా వున్నాయని చెప్పారు. ఆస్పత్రుల నిర్మాణాల్లో పెట్టుబడులు పెట్టడంతోపాటు ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చే సరికొత్త టెక్నాలజీ అయిన జీనోమ్ సీక్వెన్సీ గురించి ప్రతినిధులతో చర్చించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యన్ యువరాజ్, ఎపిఎంఎస్‌ఐడిసి ఎమ్‌డి లక్ష్మీశా తదితరులు పాల్గొన్నారు.


నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

## కాంటూరు లెక్కలకు ముంపునకు సంబంధం లేదు

- నిర్వాసితుల సమస్యలను కేంద్ర మంత్రులకు వివరిస్తాం
- ముంపు ప్రాంతాల్లో రైతు, కౌలురైతు, వ్యకాస నాయకుల పర్యటన

ప్రజాశక్తి - కుక్కునూరు

కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా మండలం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకుని పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి రైతు సంఘం, ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము గ్రామం, కుక్కునూరు మండలంలోని మర్రిపాడు, కివ్వాక ఆర్ అండ్ ఆర్ కాలనీలను రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు సందర్శించి, నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసి నిరాశ్రయులవుతున్న నిర్వాసితులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అసలు కాంటూరు లెక్కలకు, ముంపుకు సంబంధం లేదన్నారు. 2022 గోదావరి వరదల రూపంలో ప్రకృతి తేల్చి చెప్పిందన్నారు. ప్రభుత్వాలు ఆ సర్వేలు.. ఈ సర్వేలు అని చెబుతూ కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ఇస్తామని చెప్పి కనీసం నిర్వాసితుల ముఖం కూడా చూడలేదన్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో మాత్రం అక్కడక్కడా నిర్వాసితులకు ప్యాకేజీ అందజేశారని, పూర్తి పరిహారం ఏ ఒక్క గ్రామానికీ అందించలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా మండలం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకుని పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటిపై ఈ నెల పదో తేదీన కేంద్ర మంత్రులను ఢిల్లీలో కలుస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగరాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, ఏలూరు జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ, రైతు సంఘం నాయకులు నరసింహారావు, స్థానిక నేతలు యర్రంశెట్టి నాగేంద్రరావు, నిర్వాసితులు పాల్గొన్నారు.

## రేషన్ మాఫియాపై కఠిన చర్యలు

- గత ప్రభుత్వం రైతులకు పెట్టిన ధాన్యం బకాయిల చెల్లింపు : మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ప్రభుత్వంలో కొందరు రేషన్ మాఫియాగా మారి బియ్యం అక్రమ రవాణాను పెద్దయెత్తున చేశారని, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి కుటుంబం నిర్వహిస్తున్న అక్రమ రవాణాపై దాడులు జరిపి రూ.159 కోట్ల విలువ చేసే 35,404 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశామని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన దాన్యం డబ్బుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు చెల్లించిందని అన్నారు. మిగిలిన రూ.600 కోట్లను త్వరలో చెల్లిస్తామని తెలిపారు. గురువారం ఆటోనగర్‌లోని సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రంలో కాకినాడ పోర్టును అడ్డాగా మార్చుకుని మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మాజీ ఎమ్మెల్యే కుటుంబం బియ్యం మాఫియాను పెంచి పోషించిందన్నారు. పౌరసరఫరాల వ్యవస్థ ప్రక్షాళన జరిగే వరకు తనిఖీలు చేస్తూనే ఉంటామని తెలిపారు. అలాగే వ్యవస్థాపరంగా బలంగా వున్న సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్‌ను కూడా రూ.36 వేల కోట్ల అప్పుల్లోకి నెట్టేశారని అన్నారు. రానున్న మార్చి నాటికి కనీసం రూ.10 వేల కోట్ల అప్పులు తీర్చేలా ప్రణాళిక తయారు చేసుకుంటున్నామని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు కచ్చితంగా నాణ్యతతో ప్రజలకు అందేలా చర్యలు చేపట్టబోతున్నామన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 251 స్టాక్ పాయింట్స్‌లో తనిఖీలు జరిగాయన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యేంద్రజైన్, కార్పొరేషన్ ఎమ్‌డి వీరపాండ్యన్ పాల్గొన్నారు.

## సమ్మెకాలపు ఒప్పందం అమలు చేయాలి

- సమగ్రశిక్షా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమ్మెకాలంలో జరిగిన ఒప్పందంలో భాగంగా తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలని ఎపి సమగ్రశిక్షా కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌కు గురువారం లేఖ రాశారు. సమ్మె సందర్భంగా 2024 జనవరి 10న అప్పటి విద్యాశాఖ మంత్రి అధ్యక్షతన అధికారులు, ఉద్యోగ సంఘాలు, జెఎసి నాయకులతో హెచ్‌ఆర్‌సి పాలసీ అమలు కోసం కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం సమ్మె విరమణ జరిగిందని పేర్కొన్నారు. సమ్మెకాలపు వేతనాలు, హెచ్‌ఆర్‌సి పాలసీ తయారీ, అమలు కోసం సమగ్రశిక్షా, సాధారణ పరిపాలనశాఖ, ఆర్థికశాఖలతో కమిటీ ఏర్పాటు, ఇతర అంశాల పరిష్కారం కోసం 2024 జనవరి 10న అగ్రిమెంట్ కుదిరిందని తెలిపారు. అయినా ఇప్పటికీ అమలు చేయలేదని పేర్కొన్నారు. హెచ్‌ఆర్‌సి పాలసీపై వెంటనే కమిటీని ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని పలుమార్లు కోరినా ఉత్తర్వులు జారీ కాలేదని తెలిపారు. సమ్మెకాలం వేతనాలు చెల్లించలేదని, దీంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే జారీ చేసి వేతనాలను ఈ నెలలోనే చెల్లించే ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 759 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - చింతపల్లి (అల్లూరి జిల్లా)

ఒడిశా నుంచి అల్లూరి జిల్లా మీదుగా మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలుతున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాలను ఎఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ చింతపల్లిలో గురువారం వెల్లడించారు. చింతపల్లి, జికె వీధి మండలాలల్లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యాను, బొలెరో వాహనంలో తరలిస్తున్న 759 కిలోల గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితులుగా ఉన్న బాబు బద్దర్, లింగు, పాంగి గోవర్ధన్, కొర్రా లైకోన్, కెట్లో శంకరరావులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిపారు.

## పార్లమెంట్‌లో అల్లూరి విగ్రహం పెట్టాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. అల్లూరి తిరిగిన మన్యం ప్రాంతంలో ఇప్పటికీ రోడ్లు, తాగునీరు, వంతెనలు లేవని విమర్శించారు. అటవీ సహజ సంపద దోచుకోవడానికి అదానీ కంపెనీకి రూ.500 కోట్లతో హైవే నిర్మిస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆనాడు ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రజలను దోచుకుంటే ఈనాడు వెస్ట్ ఇండియా కంపెనీ ప్రజలను దోచుకుంటుందని విమర్శించారు. అల్లూరి స్ఫూర్తితో యువత సంఘటిత పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ సాధన కోసం వేలాది మంది ప్రాణత్యాగం చేశారని, విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ సాధించిన విశాఖ ఉక్కును ప్రయివేట్‌పరం చేయడానికి వీలులేదని అన్నారు. బి.బలరాం మాట్లాడుతూ.. అల్లూరి సొంత గ్రామం మోగల్లుతోపాటు ఆయన సంచరించిన దేవీపట్నం, అడ్డతీగల, చింతపల్లి మన్యం, రంపచోడవరం ప్రాంతాలను స్మారక చిహ్నాలుగా గుర్తించి అభివృద్ధి చేసి ప్రజలు సందర్శించేలా చేయాలన్నారు. ఉద్దరాజు రామం ట్రస్ట్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ.. ఇంకో వంద సంవత్సరాలైనా సీతారామరాజు ప్రజల హృదయాల్లో బతికే ఉంటారని అన్నారు. రచయిత, సాహితీవేత్త కూనపరాజు కుమార్ మాట్లాడారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి.మంగరాజు రచించిన 'మన్య విప్లవం' అనే పుస్తకాన్ని, కూనపరాజు కుమార్ రచించిన 'ఆ అగ్ని పేరే అల్లూరి సీతారామరాజు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, రిటైర్డ్ జడ్జి మైలా రామ్మూర్తివర్మ, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.



విశాఖలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



ప్రకాశం జిల్లా దర్శిలో బంద్ నిర్వహిస్తున్న నాయకులు


అనంతపురంలో బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు

# విద్యా సంస్థల బంద్ సంపూర్ణం

- రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు
- విజయవాడ, అనంతపురంలో అరెస్టులు

## నీట్‌లో లీకేజీలు, అక్రమాలపై భగ్గుమన్న విద్యార్థిలోకం

**ప్రజాశక్తి-యంత్రాంగం**

నీట్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరపాలని, పేపర్ లీకేజీకి కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ను రద్దు చేయాలని, అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ, పిడిఎస్‌యూ,. ఎఐఎస్‌ఎఫ్, పిడిఎస్‌యు, ఎఐఎస్‌ఎ, ఎన్‌ఎస్‌యుఐ, పిడిఎస్‌ఒ ఆధ్వర్యాన తలపెట్టిన విద్యా సంస్థల బంద్ జయప్రదమైంది. ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు మూతపడ్డాయి. విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. విజయవాడ, అనంతపురంలో విద్యార్థి సంఘాల నేతలను అరెస్టు చేశారు.

విజయవాడ మొగల్‌రాజపురంలోని సిద్దార్థ కళాశాల ఎదుట పెద్ద సంఖ్యలో విద్యార్థులు నిరసన తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులను విచక్షణారహితంగా ఈడ్చుకెళ్లి వ్యానులో ఎక్కించారు. అక్రమంగా అరెస్టు చేసి మాచవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యార్థి సంఘాల నేతలపై 170 బిఎన్‌ఎస్ అనే కొత్త చట్టం కింద కేసులు నమోదు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా నీట్, నెట్ పేపర్ లీకేజీలో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారన్నారు. ఐదేళ్లుగా 65 పేపర్ లీకేజీలు జరిగాయని, పరీక్షలు నిర్వహించే ఎన్‌టిఎ సంస్థపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎన్‌టిఎను రద్దు చేసి రాష్ట్రాల పరిధిలో నీట్, నెట్ పాత పద్ధతిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు నాయకులు ఎం.రామకృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్.వెంకటేశ్వరరావు, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయి కుమార్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భూషన్, ఐసా జిల్లా కార్యదర్శి మహేష్, శివ నాయక్, ఎస్‌ఎఫ్‌ఐ సిటీ కార్యదర్శి కుమారస్వామి పాల్గొన్నారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ర్యాలీలో, నిరసనలు తెలిపారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో ర్యాలీ చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాల్లోని అన్ని ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు మూతబడ్డాయి. విశాఖలోని కృష్ణా కాలేజీ నుంచి మద్దిలపాలెం జంక్షన్ వరకు, అలాగే జైల్ రోడ్డులోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ప్రదర్శనలు చేశారు.కార్యక్రమాలను ఉద్దేశించి ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రామ్మోహన్, పిడిఎస్‌ఒ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను మాట్లాడారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. అల్లూరి జిల్లా అరకులోయలో విద్యార్థులు ర్యాలీ చేపట్టగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మద్దతు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, పలాస, టెక్కలి, నరసన్నపేట, పొందూరులో ర్యాలీ నిర్వహించారు. నీట్ పరీక్షను రద్దు చేయాలని, విద్యార్థులకు న్యాయం చేయాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. విజయనగరం కోట జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. బొబ్బిలి, ఎస్.కోట, గజపతినగరంలో బంద్ జరిగింది. పార్వతీపురంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. కురుపాంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కర్నూలులో బైక్ ర్యాలీ చేపట్టి కలెక్టరేట్ ఎదుట, ఆదోనిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో గంటసేపు ట్రాఫిక్ స్తంభించింది. విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విడిచిపెట్టారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని పద్మావతి నగర్ సర్కిల్ నుండి శ్రీనివాస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ మాట్లాడారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిరసన తెలిపారు. మంగళగిరిలో ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా నరసరరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట, సత్తెనపల్లిలో ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో విద్యార్థి సంఘాల నేతలు ఉదయం నుంచే పాఠశాలలను మూయించారు. తిరుపతి జిల్లా గూడూరు, సత్యవేడులో ర్యాలీలు, పుత్తూరులో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసనలు తెలిపారు. తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు. అనంతరం మానవహారం చేపట్టారు.


విజయవాడ సిద్ధార్థ కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

# నిరుద్యోగ భారతం

- జూన్‌లో 9.2 శాతం
- ఎనిమిది నెలల గరిష్టానికి చేరిక
- 18.5 శాతం మహిళలకు పని దొరకడం లేదు
- దేశంలో ఆర్థిక మందగమనం..!


**న్యూఢిల్లీ :** దేశ ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని మోడీ సర్కార్ చేస్తున్న ప్రచార అర్భాటానికి.. ఉద్యోగ కల్పనకు సంబంధం లేకుండా పోయింది. లింగ భేదంతో సంబంధం లేకుండా దేశంలో నిరుద్యోగం తాండవం చేస్తోంది. ప్రస్తుత ఏడాది జూన్‌లో నిరుద్యోగ రేటు ఏకంగా 9.2 శాతానికి ఎగిసి.. ఎనిమిది నెలల గరిష్ట స్థాయి వద్ద నమోదయ్యిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) గురువారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇంతక్రితం మే నెలలో నిరుద్యోగ స్థాయి రేటు 7 శాతంగా ఉంది. ఒక్క నెలలోనే అదనంగా 2.2 శాతం ఎగిసిపడటం.. ఆర్థిక వ్యవస్థలో డొల్లతనానికి.. మందగమనానికి నిదర్శనం.

సిఎంఐఇ నిర్వహించిన కన్స్యూమర్ పిరమిడ్స్ హౌస్‌హోల్డ్ సర్వే రిపోర్ట్ ప్రకారం.. 2023 జూన్‌లో నమోదయిన 8.5 శాతం నిరుద్యోగంతో పోల్చినా గడిచిన నెలలో ఈ రేటు మరింత పెరిగింది. నిరుద్యోగుల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉన్నారు. గతేడాది జూన్‌లో మహిళల్లో నిరుద్యోగం 15.1శాతంగా ఉంటే.. ఈ ఏడాది జూన్‌లో 18.5 శాతానికి ఎగిసింది. పురుషుల్లో నిరుద్యోగం 7.7 శాతం నుంచి 7.8 శాతానికి చేరింది. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారి సంఖ్య ఆధారంగా సిఎంఐఇ ఈ రేటును రూపొందిస్తుంది.

**ఊర్లలో గడ్డు పరిస్థితులు..**

పట్టణాలతో పోల్చితే ఊర్లలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ స్థాయి అధికంగా ఉన్నట్లు సిఎంఐఇ రిపోర్ట్ వెల్లడించింది. ఉపాధి లేక ప్రజలు సతమతం అవుతున్నారు. 2024 మేలో 6.3 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్ నాటికి 9.3 శాతానికి ఎగిసింది. గడిచిన జూన్‌లో గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల నిరుద్యోగం 8.2 శాతానికి ఎగిసింది. ఈ రేటు మేలో 5.4శాతంగా ఉంది. అదే సమయంలో మహిళల నిరుద్యోగ సంఖ్య 12.0 శాతం నుంచి ఏకంగా 17.1 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో మే లో 8.6 శాతంగా ఉన్న స్థూల నిరుద్యోగ రేటు.. జూన్‌లో 8.9 శాతానికి పెరిగింది.

దేశంలో ఆర్థిక మందగమనం వల్ల ఈ పరిస్థితులు నెలకొన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. పెరుగుతున్న ధరలతో దేశీయంగా డిమాండ్ మందగించడంతో ఆర్థిక వ్యవస్థ రికవరీ నెమ్మదించడం వలన ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయన్నారు. దేశం పరిస్థితిని అంచనా వేయడానికి ఎకనామిక్స్ టైమ్స్ ఇటీవల ఒక సర్వే చేసింది. ఎన్‌డిఎ ప్రభుత్వానికి నిరుద్యోగం ప్రధాన సవాలు అని స్పష్టం చేసింది. దీనికి తోడు ద్రవ్యోల్బణం, అసమానతలు, రైతుల సమస్యలు, నిరంకుశత్వం పెరగడం, జైలులో ఉన్న ప్రతిపక్ష నాయకుల సంఖ్య పెరుగుతోండటంపై ఆందోళన వ్యక్తం అయ్యింది. దేశంలో నిరుద్యోగం ప్రమాదకరస్థాయికి చేరిందని ప్రభుత్వ మాజీ ముఖ్య ఆర్థిక సలహాదారు కౌశిక్ బసు కూడా గత నెలలో ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.



# అరాచక వ్యక్తులకు జగన్ వంత

- మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అరాచకాలకు పాల్పడిన వారికి వంతపాడుతున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి పోలింగ్ బూత్‌లోకి చొరబడి ఇవిఎంను పగలగొట్టిన వ్యక్తిని పరామర్శించడానికి రూ.లక్షలు ఖర్చు పెట్టి జగన్ వెళ్లారని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం రాంప్రసాద్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. మాచర్లలో గడిచిన ఐదేళ్లలో టిడిపి నేతలపై దాడులు చేశారని ఆరోపించారు. అక్కడకు వచ్చిన బొండా ఉమామహేశ్వరరావు, బుద్ధా వెంకన్నపైనా దాడి చేశారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటై 21 రోజులకే ఇచ్చిన హామీలను అమలు చేయలేదని జగన్ మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన జగన్ జనాల ముఖం చూడటానికి భయం వేసి జైల్లో ఉన్న ఖైదీని చూడటానికి వెళ్లారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి మరో సమావేశంలో విమర్శించారు. దాడుల గురించి జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ కార్యకర్తలపై జరిగిన దాడులు జగన్‌కు కనపడలేదా? అని ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ల్యాండ్, ఇసుక, మద్యం దేన్నీ వదలకుండా వైసిపి నేతలు దోచుకున్నారని టిడిపి నేత, మాజీ మంత్రి కెఎస్ జవహర్ విమర్శించారు. దోచుకుని దొరక్కుండా ఉండటానికి ఫైళ్లు దగ్ధం చేస్తున్నారని విలేకరుల సమావేశంలో విమర్శించారు.

# పొలం విషయంలో ఘర్షణ

- 11 మందికి గాయాలు - ఒకరి పరిస్థితి విషమం

**ప్రజాశక్తి - నందవరం**

కర్నూలు జిల్లా నందవరం మండలం నందవరం మజరా గ్రామమైన జొహరపురంలో పొలం విషయంలో ఇరు గ్రూపులు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో 11 మందికి గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల వివరాల మేరకు... గ్రామంలోని సర్వే నెంబర్ 6/బిలో 6.82 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో 60 సెంట్ల భూమి తమదే అంటూ కురువ నాగరాజు కుటుంబం, హనుమంతు రెడ్డి కుటుంబం గత రెండేళ్లుగా వాదనలు చేసుకుంటున్నారు. అందులో భాగంగా గురువారం పొలంలో విత్తనం వేయడానికి రెండు గ్రూపుల వారు వెళ్లారు. ఒకరిపై ఒకరు కర్రలు, ఇనుప రాడ్లతో దాడికి దిగారు. కురువ పెద్ద రాములమ్మ, సరస్వతి, ఆంజనేయిలు, నాగేంద్ర, పరమేష్, శివ, శంకరప్ప, నాగరాజుకు తీవ్రగాయాలయ్యాయి. రాములమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మహేశ్వర రెడ్డి కుటుంబంలోని ఇద్దరికి గాయాలు కాగా వారిని ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇరు గ్రూపుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


దాడిలో తీవ్రంగా గాయపడిన నాగేంద్ర

# రాష్ట్రంలో 31.6% మంది దినకూలీలే

- గ్రామాల్లోనే అధికం
- 25 శాతం మందికే రెగ్యులర్ జీతాలు
- ప్రణాళికా శాఖ నివేదికలో వెల్లడి

**ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి**

రాష్ట్రంలో ఉపాధి కల్పన, జీవన ప్రమాణాల పెంపునకు సంబంధించి అధికారంలో ఉన్న వారు చెప్పే మాటలకు భిన్నమైన పరిస్థితులు క్షేత్రస్థాయిలో నెలకొన్నాయి. ప్రణాళికా సంఘం రూపొందించిన నివేదిక ప్రకారమే రాష్ట్రంలో అత్యధికులు ఏ మాత్రం భద్రత లేని ఉపాధిని పొందుతూ చాలీచాలని జీతాలతో సరిపుచ్చుకుంటున్నారు. ఉపాధి తీరుతెన్నులపై ప్రణాళికా శాఖ రూపొందించిన నివేదికలో ఈ విషయం తేలింది. త్వరలో జరగనున్న బడ్జెట్ సమావేశాల కోసం ప్రణాళికాశాఖ అధికారులు ఈ నివేదికను తయారుచేశారు. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్య ఉన్న వారిలో 31.6 శాతం మంది దిన కూలీలుగానే బతుకు వెళ్లదీస్తున్నారు. మరో 43 శాతం మంది వరకు సొంతంగా ఉపాధి అవకాశాలు వెదుక్కోగా, 25.4 శాతం మంది మాత్రమే రెగ్యులర్ వేతనాలు అందుకుంటున్నారని తేలింది. పట్టణ ప్రాంతాల్లో పోలిస్తే గ్రామాల్లో దినకూలీలు ఎక్కువగా ఉన్నారు. 39 శాతం మంది గ్రామాల్లో కూలీలుగా ఉండగా, 15 శాతం మంది మాత్రమే పట్టణాల్లో ఉన్నట్లు గుర్తించారు. నెలవారీ జీతాలు, వేతనాలు తీసుకుంటున్న వారిలో 47.4 శాతం మంది పట్టణాల్లో ఉంటుండగా, 15.5 శాతం మంది మాత్రమే గ్రామాల్లో ఉంటున్నట్లు లెక్కలు చెబుతున్నాయి.



**ఉపాధిలేని పట్టణ యువత**

పురుషులు, మహిళల వారీగా, వయసు వారీగా నిరుద్యోగుల వివరాలను కూడా ప్రణాళికా శాఖ సిద్ధం చేసింది. రాష్ట్రంలో 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వారిలోనే నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ఈ విభాగంలో 17.3 శాతం మంది పురుషులు, 11.1 శాతం మంది మహిళలు నిరుద్యోగులుగా ఉన్నట్లు గుర్తించారు. ఇందులో మహిళలకు సంబంధించి పట్టణ ప్రాంతాల్లోనే (26.1 శాతం) నిరుద్యోగులు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇది కేవలం 5.6 శాతంగానే ఉన్నట్లు గుర్తించారు. పురుషుల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సుమారుగా ఒకే విధంగా ఉన్నట్లు తేలింది.

**పనిచేస్తున్న వారు 46.5 శాతం**

వివిధ రంగాల్లో ఉపాధి పొందుతున్న వారు 46.5 శాతంగా ఉన్నట్లు గుర్తించారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లో 39.4 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 49.9 శాతంగా ఉన్నట్లు తేలింది. మహిళలకు సంబంధించి 35.2 శాతం మంది, పురుషులకు సంబంధించి 57.8 శాతం మంది ఉపాధి పొందుతున్నారు.

# విద్యుదాఘాతంతో పారిశుధ్య కార్మికుడు మృతి

## నష్టపరిహారంతో పాటు ఉద్యోగం ఇవ్వాలని కుటుంబ సభ్యుల డిమాండ్

**ప్రజాశక్తి- డెంకాడ (విజయనగరం జిల్లా)**

విద్యుదాఘాతంలో పారిశుధ్య కార్మికుడు మృతి చెందిన ఘటన విజయనగరం జిల్లా డెంకాడ మండలంలోని సింగవరం పంచాయతీలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగవరం గ్రామానికి చెందిన దత్తి బంగారు బాబు (54) సచివాలయంలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నారు. విధుల్లో భాగంగా పంచాయతీ పరిధిలో జువ్వుపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద నున్న మంచినీరు బోరు బావి చుట్టూ ఉన్న గడ్డిని తొలగించేందుకు కొడవలితో ప్రయత్నించారు. గడ్డి కోస్తుండగా కరెంటు వైర్ తగిలి విద్యుత్ షాక్‌కు గురయ్యారు. స్థానికులు 108 సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు ఘటనస్థలికి చేరుకొని ఆయనను పరిశీలించారు. అప్పటికే బంగారు బాబు మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య దత్తి లక్ష్మి, కుమార్తె ఉన్నారు. మృతుని భార్య దత్తిలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కృష్ణమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.


బంగారుబాబు మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**నష్టపరిహారం, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్**

మృతుని కుమార్తెకు అవుట్ సోర్సింగ్‌లో ఉద్యోగం, పంచాయతీ నుంచి రూ.10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. పంచాయతీ నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు అక్కడే ఉంచారు. విషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి వసుంధర దేవి, ఎంపిడిఒ లవరాజు, శంకర్ జగన్నాథం, గ్రామ సర్పంచ్ అప్పారావు, గ్రామ నాయకులు అప్పలనాయుడు, కృష్ణ, కూర్మనాథం అక్కడికి చేరుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. చివరకు పంచాయతీ నుంచి కొంత సొమ్ము ఇవ్వడానికి, కుమార్తెకు సచివాలయంలో పారిశుధ్య కార్మికురాలుగా నియమించడానికి అంగీకరించారు. దీంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సుందరపేట ఆస్పత్రికి తరలించారు.

# పెద్దిరెడ్డి ఇంటి వద్ద జనసేన ఆందోళన

- ఆక్రమిత రోడ్డును వినియోగంలోకి తేవాలి

**ప్రజాశక్తి- తిరుపతి సిటీ**

తిరుపతిలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటిని జనసేన నేతలు గురువారం ముట్టడించారు. కార్పొరేషన్ రోడ్డును అక్రమించుకున్నారని, రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ పెద్దిరెడ్డి ఇంటి ముట్టడికి జనసేన నాయకులు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్దిరెడ్డి ఇంటికి వెళ్లే అన్నీ మార్గాల్లో భారీకేట్లను ఉంచారు.

ఈ సందర్భంగా పోలీసులకు, జనసేన నాయకులకు మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో, జనసేన నాయకులు అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్ రాయల్ మాట్లాడుతూ..

పెద్దిరెడ్డి తన ఇంటి కోసం కార్పొరేషన్ రోడ్డును ఆక్రమించుకున్నారని, అధికార దుర్వినియోగంతో కార్పొరేషన్ నిధులతో రోడ్డు వేసుకుని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. వెంటనే ఆ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ అధికారులు అక్కడికి చేరుకొని 24 గంటల్లో రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

# జాగిల్ ఫౌండర్ రాజ్ ఎన్‌కు అవార్డు

**హైదరాబాద్ :** జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు రాజ్ ఎన్‌కు ఫిన్‌టెక్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కింది. బిడబ్ల్యు ఫెస్టివల్ ఆఫ్ ఫిన్‌టెక్ కాన్‌క్లేవ్ అండ్ అవార్డ్స్ 2024లో ఈ ప్రతిష్టాత్మకమైన గుర్తింపు దక్కిందని ఆ సంస్థ తెలిపింది. నిరంతర ఆవిష్కరణ, అభివృద్ధి అనేవి మిగిలిన వారికంటే ముందు ఉండటంలో అత్యంత కీలక పాత్ర పోషించటంతో పాటుగా స్థిరమైన వృద్ధిని సాధించడానికి కీలకమైనవి అని రాజ్ ఎన్ పేర్కొన్నారు.



# 80వేల ఎగువన సెన్సెక్స్

**ముంబయి :** దేశీయ స్టాక్ మార్కెట్లలో పరుగు కొనసాగుతోంది. సెన్సెక్స్ తొలిసారి 80వేల ఎగువన ముగిసి నూతన రికార్డ్‌ను సృష్టించింది. గురువారం కొనుగోళ్ల మద్దతుతో బిఎస్ఇ సెన్సెక్స్ 63 పాయింట్లు పెరిగి 80,050 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 16 పాయింట్లు లాభపడి 24,302కు చేరింది. రెండు సూచీలు చరిత్రలోనే ఆల్‌టైం గరిష్టాలను నమోదు చేశాయి.

బిఎస్ఇలో దాదాపు 1,901 షేర్లు పెరగ్గా.. 1550 షేర్లు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. మరో 62 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐసిఐసిఐ బ్యాంక్, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ అధికంగా లాభపడ్డాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టెక్ మహీంద్రా, అదానీ ఎంటర్‌ప్రైజెస్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.6శాతం చొప్పున లాభపడ్డాయి.


సంపాదకీయం

# రీఛార్జి భారం

కేంద్రంలో మోడీ మూడోసారి పీఠం మీద కుదురుకున్న కొద్దిరోజులకే ప్రయివేటు టెలికం కంపెనీలు మొబైల్ రీఛార్జి ధరలను భారీగా పెంచి, ప్రజలపై రూ.20 వేల కోట్ల భారాన్ని మోపాయి. ఈ భారాల మోతకు తొలుత జియో ఉపక్రమించగా, ఎయిర్‌టెల్, వోడా దానిని అనుసరించాయి. నిర్వహణ వ్యయానికి తగ్గట్టుగా ధరలను పెంచటం అనివార్యమైందని అవి బయటికి ప్రకటించినా - జనం మొబైల్ అవసరాన్ని లాభాల మూటలుగా మార్చుకోవటమే వాటి అసలు ఉద్దేశం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ జియో రూ.20,607 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా, ఎయిర్‌టెల్ రూ.7,467 కోట్ల లాభాన్ని వెనకేసుకొంది. అయినా, ఈ కంపెనీల ధనదాహం తీరలేదు. దేశంలో మొబైల్ ఫోన్లను వాడుతున్న కోటీ 20 లక్షల మంది నుంచి తలో కొంత అదనంగా పిండుకున్నా - వేల కోట్లను సులభంగానే గడించవచ్చునని గట్టిగా నిర్ణయించుకున్నాయి. బయటికి పరస్పరం పోటీదారులమన్నట్టు పోజులిస్తూ- ఛార్జీల వడ్డనలో మాత్రం కూడబలుక్కునే వ్యవహరించాయి. ఒకే తరహాలో టారిఫులను పెంచి, వినియోగదారుల నెత్తిన భారాలు మోపాయి. రిలయన్స్ జియో తన టారిఫ్‌ను 12 - 25 శాతం మధ్య పెంచగా, ఎయిర్‌టెల్ 11 - 21 శాతం మేర హెచ్చించింది. ఎక్కువమంది అనివార్యంగా వాడే ప్లాన్ల మీద తెలివిగా భారాలను వడ్డించాయి. కేంద్ర ప్రభుత్వ కుట్రపూరిత వైఖరి, కార్పొరేట్లకు దోచిపెట్టే ధోరణీ ఈ ప్రొవైడర్ల దోపిడీకి మార్గం సుగమం చేస్తున్నాయి.

ప్రయివేటు టెలికం కంపెనీలు రంగంలోకి రాకముందే దేశంలో మూలమూలకీ విస్తరించిన ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్‌ఎన్‌ఎల్). బిజెపి ప్రభుత్వం దాని కాళ్లకు బంధనాలు వేసి, కుట్రపూరితంగా కూలదోసి, కార్పొరేటు కంపెనీలకు రకరకాల రాయితీలతో, అవకాశాలతో విస్తరించే భూమికను ఏర్పరిచింది. బిఎస్‌ఎన్‌ఎల్ తన సేవలను విస్తరించటానికి, సాంకేతిక శక్తిసామర్థ్యాలను పెంచుకోవటానికి ప్రయత్నించిన ప్రతిసారీ అడ్డంకులు కల్పించింది. బిఎస్‌ఎన్‌ఎల్ అనేది ఒక అసమర్థ సంస్థగా చిత్రీకరించే పనిని బిజెపి నాయకులే స్వయంగా చేపట్టి, ప్రచారం చేశారు. ఊరూరా నెట్‌వర్క్ ఉన్న సంస్థను, సాంకేతిక నిపుణులు ఉన్న సంస్థను అడుగడుగునా అవహేళన చేశారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా 3జి, 4జి, 5జి సేవల్లోకి వెళతామన్న ప్రతిసారీ అనుమతి నిరాకరించారు. 2016లో మోడీ నోట్ల రద్దు ప్రకటించి, డిజిటల్ చెల్లింపుల ప్రస్తావనను చర్చలోకి తెచ్చిన కొద్దిరోజులకే అంబానీ గారి జియో వ్యూహాత్మకంగా రంగప్రవేశం చేసింది. ఆకర్షణీయమైన తక్కువ టారిఫ్ ప్రకటించి, కొద్దిరోజుల్లోనే లక్షలాది మంది వినియోగదారులను గుప్పిటపట్టింది. జియో విస్తరణకు ఇంతగా సేవలందిస్తున్న మోడీ ప్రభుత్వం... బిఎస్‌ఎన్‌ఎల్ సొంతంగా తన కాళ్ల మీద తాను నిలబడుతుంటే - కర్కశంగా కత్తి ఝళిపిస్తోంది. బిఎస్‌ఎన్‌ఎల్ హైస్పీడు డేటాను తన వినియోగదారులకు అందివ్వాలని ప్రణాళికలు వేసుకుంటే- అందుకు అనేక విధాలుగా మోకాలడ్డింది. ప్రయివేటు ప్రొవైడర్లు రెండు, మూడు దశలు ముందుకెళ్లిన తరువాతనే ఈ సంస్థకు మొదటి దశ సేవలకు అంగీకారం తెలిపే వైఖరిని అవలంబిస్తోంది. నాణ్యమైన సంస్థల నుంచి 4జి, 5జి నిర్వహణా పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం కొనుగోలు చేస్తామని బిఎస్‌ఎన్‌ఎల్ అభ్యర్థిస్తే - ఏళ్ల తరబడి కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి అతీగతీ లేదు. ఈ ద్రోహపూరిత నిర్లక్ష్యం కారణంగా 2023-24లోనే, బిఎస్‌ఎన్‌ఎల్ 1.8 కోట్ల మంది వినియోగదారులను కోల్పోయింది. ఒక్క గత మార్చిలోనే 23.54 లక్షల మంది వైదొలిగారు. అదే నెలలో జియో 21.43 లక్షల మందిని, ఎయిర్‌టెల్ 17.5 లక్షల మందిని కొత్త కస్టమర్లుగా పొందాయి. బిఎస్‌ఎన్‌ఎల్ బలంగా ఉన్నప్పుడు నిజమైన రెగ్యులేటర్‌గా వ్యవహరించి, ప్రయివేటు ప్రొవైడర్ల ధరలు అదుపులో ఉండటానికి కారణమైంది. క్రమేణా విస్తరణ కుంటుపడి, ప్రయివేటు కంపెనీల విజృంభణకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ప్రజలకు ఈ భారాల మోత లేకుండా ఉండాలీ అంటే బిఎస్‌ఎన్‌ఎల్ 5జి సేవలతో బలంగా విస్తరించాలి. అందుకు కేంద్ర ప్రభుత్వం తగిన అనుమతులూ, సహాయ సహకారాలూ అందించాలి. ప్రయివేటు టెలికం కంపెనీల ధరల దూకుడుకు కళ్లెం వేయటం బిఎస్‌ఎన్‌ఎల్ బలోపేతం కావటం ద్వారానే సాధ్యం!

మంచి మాట



స్వాతంత్ర్యం మానవులందరి శాశ్వతమైన జన్మ హక్కు. శ్రమ సమాజాన్ని పోషించే నిజమైన సాధనం.

- హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ,
బెంగాలీ ఆంగ్ల కవి.

వ్యాఖ్య



## ఫ్రెంచి ఫాసిస్టులకు ఐక్య ప్రతిఘటన

చరిత్ర పునరావృతం అవుతోంది. అది ఒకే మూసలో ఉండనవసరం లేదు. ఫ్రాన్సులో సరికొత్త రాజకీయాలకు తాజా పార్లమెంటు ఎన్నికలు తెర లేపాయి. గతంలో అనేక దేశాలకు సామ్రాజ్యవాదుల ఆక్రమణ, నియంతల ముప్పు వచ్చినపుడు సిద్ధాంతాలతో నిమిత్తం లేకుండా వాటికి వ్యతిరేకంగా ఉన్న శక్తులన్నీ ఏకం కావటం తెలిసిందే. జపాన్ ఆక్రమణకు వ్యతిరేకంగా చైనా కమ్యూనిస్టులు తమను అణచివేసిన నాటి చాంగ్‌కై షేక్‌తో కలసి పోరాడిన చరిత్ర మన కళ్ల ముందే ఉంది. ఫ్రాన్సులో పచ్చి మితవాద శక్తులకు వ్యతిరేకంగా వామపక్షాలు మితవాద అధికార పక్షంతో ఒక ఒడంబడికకు రావటం శుభపరిణామం. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఫ్రాన్సులో ఏర్పడిన నిరంకుశ ప్రభుత్వం అన్ని పౌరహక్కులను హరించింది, కార్మికవర్గం మీద దాడి చేసింది. ఇప్పుడు మరోసారి అదే ముప్పు కనిపిస్తోంది. గత ఆదివారం నాడు జరిగిన ఫ్రెంచి పార్లమెంటు ఎన్నికలలో పచ్చి మితవాద నేషనల్ ర్యాలీ-ఆర్‌ఎన్ (గతంలో నేషనల్ ఫ్రంట్) పెద్ద పార్టీగా అవతరించింది. ఇటీవల జరిగిన ఐరోపా పార్లమెంటు ఎన్నికల్లో 31 శాతం ఓట్లతో ఆ పార్టీ విసిరిన సవాలుతో అధ్యక్షుడు మాక్రాన్ పార్లమెంటును రద్దు చేసి మధ్యంతర ఎన్నికలకు తెర తీశాడు. ఈ ఎన్నికల తొలి రౌండులో కూడా నేషనల్ పార్టీ అదే బలాన్ని నిలుపుకుంది. వామపక్షాలతో కూడిన న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్) 28 శాతం, అధికార పక్షమైన టుగెదర్ పార్టీ 21 శాతం తెచ్చుకుంది. అక్కడి ఎన్నికల విధానం ప్రకారం తొలి రౌండ్‌లో నియోజకవర్గంలో 50 శాతం పైగా ఓట్లు తెచ్చుకున్న పార్టీ అభ్యర్థి విజేత. అలా స్పష్టమైన మెజారిటీ లేని చోట్ల వారం తరువాత రెండవ దఫా ఎన్నిక జరిపి అంతిమంగా విజేతను ప్రకటిస్తారు. తొలి రౌండులో 12.5 శాతం పైగా ఓట్లు తెచ్చుకున్న అభ్యర్థులందరూ మలి దఫా పోటీకి అర్హులే. ఇద్దరు ఉంటే సరే అంతకంటే ఎక్కువ మంది పోటీలో ఉన్నపుడు 50 శాతం నిబంధనను పక్కన పెట్టి అధిక ఓట్లు తెచ్చుకున్న వారిని విజేతగా ప్రకటిస్తారు.

పార్లమెంటులోని 577 స్థానాలకు గాను జూన్ 30న జరిగిన ఎన్నికల్లో 76 నియోజకవర్గాలలో ఫలితాలు తేలాయి. ఎక్కువ మంది ఆర్.ఎన్ పార్టీ సభ్యులున్నారు. మిగిలిన స్థానాలకు ఏడవ తేదీన పోలింగ్ జరగనుంది. ప్రభుత్వ ఏర్పాటుకు 289 సీట్లు కావాలి. తొలి దశలో గెలిచిన వాటితో సహా 297 చోట్ల నేషనల్ ర్యాలీ అభ్యర్థులు మొదటి స్థానంలో ఉన్నారు. మలి దశలో త్రిముఖ పోటీ జరిగితే దేశ చరిత్రలో తొలిసారిగా పచ్చి మితవాదులు అధికారాన్ని కైవశం చేసుకుంటారన్నది స్పష్టం. పోలింగ్ పెరిగినపుడల్లా పచ్చి మితవాద శక్తుల బలం కూడా పెరుగుతోంది. ఈ ఎన్నికల్లో కూడా అదే జరిగే తీరు కనిపించింది. ఇది మొత్తం ఐరోపా మీదనే ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఇప్పటికే అనేక దేశాల్లో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తొలిసారిగా ఫాసిస్టు, నయా నాజీ, పచ్చి మితవాదులు మోరలెత్తి ముందుకు వస్తున్నారు.

అలాంటి ముప్పును తప్పించేందుకు విధానపరంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ వామపక్ష కూటమి, అధికార పార్టీ ఒక అవగాహనకు వచ్చాయి. అదేమంటే ఆర్‌ఎన్ పార్టీ ఆధిక్యత ఉన్న చోట రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థికి అనుకూలంగా మూడవ అభ్యర్థి ఉపసంహరించుకొని మద్దతు ఇవ్వాలి. ఆ మేరకు ఉపసంహరణలు కూడా జరిగాయి. దీంతో అంతిమ ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. దాదాపు అన్ని ఐరోపా దేశాల్లో ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నది. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి పరిణామాలతో జన జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి. వీటన్నింటికీ కారణం విదేశాల నుంచి వచ్చే వలస జీవులు, ప్రత్యేకించి అరబ్బు, ముస్లింలే కారణమంటూ పచ్చి మితవాద శక్తులు జనాన్ని రెచ్చగొడుతున్నాయి. ఆదరణ పొందుతున్నాయి. పర్యావరణ రక్షణ పేరుతో తీసుకుంటున్న చర్యలు వ్యవసాయ రంగం మీద కూడా ప్రతికూల ప్రభావం చూపటంతో పెద్ద ఎత్తున రైతాంగం ఆందోళనలు జరుపుతున్నది. కార్పొరేట్ శక్తులు భారాన్ని కార్మికవర్గం మీద మోపేందుకు ఒత్తిడి తెస్తున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు మాక్రాన్ అనుసరిస్తున్న విధానాలతో వామపక్షాలకు ఏకీభావం లేదన్నది వాస్తవం. అయినప్పటికీ పరిస్థితి మరింత దిగజారకుండా, ఫాసిస్టు, నిరంకుశత్వ ముప్పు నివారణకు అవి మాక్రాన్‌తో తాత్కాలిక రాజీకి వచ్చాయి. ఇది అనివార్యం. దీని అర్థం కార్మికవర్గ పోరాటాలను పక్కన పెట్టినట్లు కాదు.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

# పోరాటం కొనసాగుతూనే ఉంటుంది

విశ్లేషణ



ఎం.వి. గోవిందన్



లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఘోర పరాజయాన్ని చవిచూసిందనడంలో సందేహం లేదు. బిజెపి సొంతంగా మెజారిటీ సాధించలేకపోయింది. మోడీ అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చిన టిడిపి (16), యునైటెడ్ జనతాదళ్ (12)లకు 28 సీట్లు ఉన్నాయి. అంటే ఈ రెండింటిలో ఒక్కటి పోయినా ప్రభుత్వ భవిష్యత్తు తారుమారైనట్టే. బిజెపి 92 సిట్టింగ్ స్థానాలను కోల్పోయింది. కొత్తగా 29 స్థానాలలో గెలుపొందడంతో ఓటమి 63 స్థానాలకే పరిమితమైంది. ఎన్డీయేకు 42.5 శాతం ఓట్లు రాగా, 'ఇండియా' వేదికకు 40.6 శాతం ఓట్లు వచ్చాయి. ఎన్డీయే, 'ఇండియా' బ్లాక్ మధ్య ఓట్ల తేడా 1.9 శాతం మాత్రమే. మోడీ, బిజెపి పట్ల ప్రజలలో నమ్మకం తగ్గిందనేది వాస్తవం. 2014, 2019లో పూర్తి మెజారిటీ సాధించిన బిజెపి ఇప్పుడు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి రావడం వారి వైఫల్యానికినిదర్శనం. పార్లమెంటును ఏకపక్షంగా నడపలేనంతగా విపక్షాల బలం పెరిగింది. రాజ్యాంగాన్ని సవరించాలన్న తమ లక్ష్యాన్ని చేరుకునేంత మెజారిటీ బిజెపికి రాలేదు.

అటువంటి పరిస్థితిలో, బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్‌ల నిరంకుశ, మతతత్వ, కార్పొరేట్ ఎజెండాను మునుపటిలా ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదన్న అభిప్రాయం సాధారణంగా ఏర్పడుతుంటుంది. కానీ నెల రోజుల మోడీ పాలనను పరిశీలించినట్లయితే అలా లేదు. అందుకు భిన్నంగా వుంది. ప్రతిపక్షాల పట్ల ఘర్షణాత్మక విధానం, రాజ్యాంగ సంస్థలపై దాడులు, నయా ఉదారవాద సంస్కరణల కొనసాగింపు ప్రకటన, మైనారిటీలపై వేట పెరగడం వంటివి మోడీ ప్రభుత్వ తీరులో ఎలాంటి మార్పు రాలేదనడానికి స్పష్టమైన సూచనలు.

మొన్నటి వరకు 'ప్రతిపక్ష ముక్త్ భారత్' ప్రచారం చేసిన మోడీ...నేడు సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నప్పటికీ అదే ఘర్షణ విధానాన్ని కొనసాగిస్తున్నారు. స్పీకర్ ఎన్నికలే అందుకు ఉదాహరణ. సాధారణంగా, అధికార పార్టీకి చెందిన వ్యక్తిని స్పీకర్‌గా, ప్రతిపక్ష పార్టీ సభ్యుడిని డిప్యూటీ స్పీకర్‌గా ఏకాభిప్రాయం ద్వారా ఎన్నుకుంటారు. అయితే మోడీ 3.0 ప్రభుత్వం ప్రతిపక్షాలకు డిప్యూటీ స్పీకర్ పదవిని ఇవ్వడానికి ఇష్టపడలేదు. దీంతో స్వతంత్ర భారత చరిత్రలో స్పీకర్ పదవికి పోటీ జరగడం ఇది మూడవసారి. అదేవిధంగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు దిగువ కోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ, దానిని అడ్డుకునేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లడమే కాకుండా, జైలు నుంచి విడుదల కాకుండా అడ్డుకునేందుకు సిబిఐ అదే కేసులో అరెస్ట్ చేసింది. 14 ఏళ్ల క్రితం చేసిన వ్యాఖ్యలను ముందుకు తెచ్చి ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్‌పై ఉపా కింద విచారణకు అనుమతించడం మితిమీరిన అధికార, రాజ్యాంగ సంస్థల దుర్వినియోగ ధోరణుల్లో ఎలాంటి మార్పు రాలేదన్న వాస్తవాన్ని సూచిస్తోంది.

పార్లమెంటులో చర్చ లేకుండా ఆమోదించిన క్రిమినల్ చట్టాల అమలును జులై 1 నుంచి వాయిదా వేయాలన్న సిపిఐ(ఎం), న్యాయవాదులు, ప్రజా సంఘాల డిమాండ్‌ను పట్టించుకోకుండా జులై 1 నుంచి ప్రారంభించిన తీరు మోడీ ప్రభుత్వంలో మార్పు రాలేదనడానికి నిదర్శనం. ఈ చట్టాలలోని అనేక సెక్షన్లు ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించి, పోలీస్ రాజ్‌కు అవకాశాలను కల్పిస్తున్నాయి. పాత చట్టం ప్రకారం 15 రోజులు మాత్రమే రిమాండ్‌లో ఉండేందుకు వీలు కల్పిస్తుండగా, కొత్త చట్టం ప్రకారం 90 రోజుల వరకు రిమాండ్‌కు అనుమతి ఉంది. అదేవిధంగా పోలీసుల ప్రాథమిక విచారణ తర్వాతే ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలనే నిబంధన కొత్త చట్టంలో ఉంది. ఉపా చట్టంలోని నిబంధనలు కూడా ఆందోళనకరంగా ఉన్నాయి.

సుప్రీంకోర్టు స్తంభింపజేసిన దేశద్రోహ నేరం కూడా కొత్త చట్టం ద్వారా పునరుద్ధరించబడింది. కొత్త చట్టం పేరు దగ్గర నుంచి నిబంధనలు, అమలు తీరు వరకు మోడీ ప్రభుత్వ నిరంకుశ స్వభావం వెల్లడవుతోంది. తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా...చట్టాన్ని అమలు చేయడంలో జాప్యం జరగదంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరుసటి రోజు సందేశం ఇచ్చారు. నయా ఉదారవాద సంస్కరణల్లో భాగంగా త్వరలో పలు సంస్కరణలు అమలులోకి వస్తాయని...ఆర్థిక మంత్రిగా మరలా బాధ్యతలు చేపట్టిన నిర్మలా సీతారామన్ చేసిన తొలి ప్రకటన తెలుపుతోంది.

> 2014, 2019లో పూర్తి మెజారిటీ సాధించిన బిజెపి ఇప్పుడు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి రావడం వారి వైఫల్యానికి నిదర్శనం. పార్లమెంటును ఏకపక్షంగా నడపలేనంతగా విపక్షాల బలం పెరిగింది. రాజ్యాంగాన్ని సవరించాలన్న తమ లక్ష్యాన్ని చేరుకునేంత మెజారిటీ బిజెపికి రాలేదు. అటువంటి పరిస్థితిలో, బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్‌ల నిరంకుశ, మతతత్వ, కార్పొరేట్ ఎజెండాను మునుపటిలా ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదన్న అభిప్రాయం సాధారణంగా ఏర్పడుతుంటుంది. కానీ నెల రోజుల మోడీ పాలనను పరిశీలించినట్లయితే అలా లేదు. అందుకు భిన్నంగా వుంది. ప్రతిపక్షాల పట్ల ఘర్షణాత్మక విధానం, రాజ్యాంగ సంస్థలపై దాడులు, నయా ఉదారవాద సంస్కరణల కొనసాగింపు ప్రకటన, మైనారిటీలపై వేట పెరగడం వంటివి మోడీ ప్రభుత్వ తీరులో ఎలాంటి మార్పు రాలేదనడానికి స్పష్టమైన సూచనలు.

కార్పొరేట్లు, బడా వ్యాపారవేత్తల కోసం మోడీ 3.0 ప్రభుత్వం పాలన సాగిస్తుందన్న స్పష్టమైన సూచన ఇది. సంకీర్ణ ప్రభుత్వానికి తాను నాయకత్వం వహిస్తున్నప్పటికీ...హిందూత్వ రాజకీయాలను బలంగా ముందుకు తీసుకెళ్లడంలో రాజీ పడేందుకు ఏమాత్రం సిద్ధంగా లేమన్న సందేశాన్ని రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ ఇచ్చారు. విపక్షాలు హిందువులను దురాక్రమణదారులుగా చిత్రీకరిస్తున్నాయని, ఎన్ని శతాబ్దాలు గడిచినా దేశం దీనిని మరిచిపోదని మోడీ అన్నారు. దీనికి తోడు మరోవైపు మైనార్టీల వేటను, ముఖ్యంగా ముస్లింలపై దాడులను సంఘ్ పరివార్ ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆరుగురు ముస్లింలు హత్యకు గురయ్యారు. ఎన్నికలలో తగిలిన ఎదురుదెబ్బ హిందూత్వవాదులకు ఆగ్రహం తెప్పిస్తోంది. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఎద్దులను రవాణా చేస్తున్న ముగ్గురు ముస్లింలను...గోవుల స్మగ్లర్లుగా పేర్కొంటూ 'గో సంరక్షకులు' చంపివేశారు. అలీగఢ్‌లో దొంగతనం చేశాడనే అనుమానంతో ఓ ముస్లిం యువకుడిని కొట్టి చంపారు. పైగా, హత్యకు గురైన యువకుడిపైనే పోలీసులు కేసు నమోదు చేశారు. గుజరాత్‌లో స్థానిక క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ముస్లిం యువకుడు సల్మాన్ వోరాను ఓ ముఠా హత్య చేసింది. ఈ ఘటన ఆనంద్ జిల్లాలోని చికోద్రాలో చోటుచేసుకుంది. జార్ఖండ్‌లో ఇమామ్ మౌలానా సహబుద్దీన్‌పై ఒక గుంపు దాడిచేసి కొట్టి చంపింది. మధ్యప్రదేశ్ లోని మండల్‌లో ఫ్రిజ్‌లలో 'గొడ్డు మాంసం' వుందనే ఆరోపణలతో 11 ముస్లిం కుటుంబాల ఇళ్లను కూల్చివేశారు. వారిని అరెస్టు చేశారు. జబల్‌పూర్‌లో, ముస్లింలు నగరాన్ని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ సంఘ్ పరివార్ సభ్యులు హింసాత్మక ప్రదర్శన నిర్వహించారు.

లక్నోలోని ముస్లిం మెజారిటీ ప్రాంతమైన అక్బర్ నగర్‌లో కరకట్ట నిర్మాణం కోసం వెయ్యికి పైగా ముస్లిం కుటుంబాల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేశారు. గుజరాత్‌లోని వడోదరలో ముఖ్యమంత్రి గృహ నిర్మాణ పథకం కింద అల్పాదాయ గృహ సముదాయంలో ముస్లిం మహిళకు ఫ్లాట్ కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ హిందూ సమాజానికి చెందిన ప్రజలు బహిరంగ నిరసనకు దిగారు. ముస్లిం మహిళలు అక్కడ నివసించకుండా నిషేధించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని నహాన్‌లో ఈద్-ఉల్-అదా సందర్భంగా ఆవును బలి ఇచ్చాడనే ఆరోపణతో ఒక ముస్లిం వ్యాపారి దుకాణాన్ని లూటీ చేసి ధ్వంసం చేశారు. ఢిల్లీలోని సంగమ్ విహార్ లోని ఒక పుణ్యక్షేత్రం సమీపంలో ఆవు కళేబరం కనిపించడంతో హిందుత్వ సంస్థల వారు చేసిన ఉద్రేకపూరిత ప్రసంగాల కారణంగా స్థానికులు పారిపోవాల్సి వచ్చింది. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో మత కలహాలు చెలరేగాయి. ఒడిశా లోని బాలాసోర్ లోనూ ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జమ్మూలోని కత్వాలో, ప్రభుత్వ స్థలంలో మసీదు ఉందని ఆరోపిస్తూ స్థానిక యంత్రాంగం దానిని కూల్చివేసేందుకు ప్రయత్నించింది. ఇది ఘర్షణకు దారితీసింది. ఎన్నికల్లో గెలవడానికి మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తేవడం ఒక్కటే సులువైన మార్గంగా భావించిన సంఘ్ పరివార్ ఓట్లు, సీట్లు తక్కువగా ఉన్న హిందీ ప్రాంతంలో తన దాడిని మరింత ఉధృతం చేసింది.

రాజ్యాంగ రక్షణ కోసం, లౌకిక ప్రజాస్వామ్యం, సమాఖ్య, పౌర హక్కుల పరిరక్షణ కోసం...పార్లమెంట్ లోపల, వెలుపల...పోరాటాన్ని బలోపేతం చేయాల్సి వుంది.

(వ్యాసకర్త కేరళ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి)
/ 'దేశాభిమాని' సౌజన్యంతో /

# రక్షణ రంగంలో అదానీ



> పాలకులే మనవారైతే ప్రభుత్వమే పెద్ద కొనుగోలుదారు కాదా! సర్వసైన్యాధిపతులు, రాష్ట్రపతులే ప్రభుత్వాధిపతుల పక్షం వహించినపుడు పాలకులు ప్రైవేటు ఆయుధ పరిశ్రమల అధిపతులకు లాభాలిచ్చే 'దేశభక్తి'ని అమలుచేస్తారు. ప్రభుత్వాధికారుల స్వీయ లాభాల దృష్టి, పాలకులను ధిక్కరించలేని బలహీనత ప్రజలకు తీరని నష్టం చేస్తాయి. భారత పౌరుల ప్రయోజనాలు కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టబడతాయి.



సంగిరెడ్డి హనుమంత రెడ్డి

గౌతమ్ అదానీ 1962 జూన్ 24న గుజరాత్, అహ్మదాబాద్‌లో మధ్యతరగతి జైన కుటుంబంలో జన్మించాడు. తండ్రి శాంతిలాల్ చిన్నపాటి వస్త్ర వ్యాపారి. గౌతమ్ డిగ్రీ డ్రాప్ ఔట్. మొదట వజ్రాల వ్యాపారం చేశాడు. ప్రధాని మోడీకి ప్రాణ మిత్రుడు. గౌతమ్ నేడు ప్రఖ్యాత వాణిజ్యవేత్త. అదానీ సంస్థల ఛైర్మన్. అత్యంత సంపన్నుల్లో ఇండియాలో రెండవ వాడు. ప్రపంచంలో 15వ వాడు. అదానీ బొగ్గు, సిమెంట్ పరిశ్రమల, నౌకాశ్రయాల, విమానాశ్రయాల, విమానాల, మాధ్యమాల, చిల్లర వ్యాపారాల అధిపతి. దాదాపు అన్ని రంగాల్లో, అన్ని రాష్ట్రాల్లో, విదేశాల్లో తన వ్యాపారాలను విస్తరించాడు. అదానీ, మోడీల క్విడ్ ప్రోకో (నీకిది నాకది) ఒప్పంద బంధం బాహాటం. మోడీ ఆర్థిక, ఆర్థికేతర సౌకర్యాలను అదానీ చూస్తారు. ఆయ నకు విద్యుత్తు ఉత్పాదన కేంద్రాలు, నౌక, విమానాశ్ర యాలు, ఇతర పరిశ్రమల అప్పగింతలను ప్రధాని పట్టించుకుంటారు. అదానీ మీద విమర్శల ఈగను కూడా వాలనీయరు.

అదానీ సంస్థ రెండు మూడేళ్లలో రక్షణ రంగంలో కొనుగోళ్ల కోసం రూ.20,900 కోట్ల యుద్ధ భోషాణాన్ని (సైనిక స్థావరాల్లో అపాయాలను, సవాళ్ళను ఎదుర్కోడానికి సాధనాల, డబ్బుల తక్షణనిధి) సిద్ధం చేసింది. డ్రోన్ సాంకేతిక సంస్థలతో సంప్రదిస్తోంది. త్వరలో ఒప్పందం కుదురనుంది. హైదరాబాద్, బెంగళూరులలో రెండేసి డ్రోన్ సాంకేతిక కంపెనీల కొనుగోలు లక్ష్యంగా శక్తియుక్తులను కేంద్రీకరించింది. పలు పనులకు ప్రత్యేకించి రక్షణ రంగంలో మానవ రహిత యంత్రంగా ఆకాశంలో వాడే పరికరాన్ని డ్రోన్ అంటారు. వీటిని శత్రు క్షేత్రాలకు రహస్యంగా పంపి వారి భద్రత తదితర ఏర్పాట్ల వివరాలను చిత్రాల ద్వారా సేకరిస్తారు. జూన్ మొదట్లో అదానీ డిఫెన్స్ అండ్ ఏరో స్పేస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) కు చెందిన 'ఎడ్జ్' సంస్థల మధ్య రక్షణ, భద్రతల అంశాలపై సహకార ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ఇండియా, యుఎఇల మధ్య సైనిక సహకారాన్ని పెంచుతుందని, భారత సైనిక, పారామిలిటరీ దళాల, పోలీసుల ఆయుధాల అవసరాలను పూర్తిగా తీరుస్తామని, 4,000 ఉద్యోగాలు ఇస్తామని అదానీ డిఫెన్స్ అంది. ఇది ఇరు దేశాల సైనిక సంబంధాలను మెరుగుపరుస్తుందని 'ఎడ్జ్' నిర్వాహక నిర్దేశకుడు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి హమత్ అల్ మరన్ అన్నారు. భారత ప్రభుత్వానికి, ఈ కంపెనీలకు మధ్య ఎలాంటి ఆయుధ సరఫరా ఒప్పందం లేనప్పుడు వీరి వాగాడంబరాలు ఎలా సాధ్యం? భారత ప్రభుత్వ అంతరిక్ష, రక్షణ రంగ సంస్థ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌ను నష్టపర్చి ఫ్రెంచ్ రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందం ద్వారా అనిల్ అంబానీకి చేసిన సాయం మోడీ నాకు చేయరా అన్నది అదానీ అతి విశ్వాసమా? ఈ సహకార ఒప్పందంలో క్షిపణులు, ఆకాశ, భూతల, పదాతిదళ ఆయుధాలు, వాయు రక్షణ ఉత్పత్తులు, వేదికలు, వ్యవస్థలు, మానవ రహిత వైమానిక వ్యవస్థలు, వేగ నియంత్రిత తుపాకి యుద్ధ సామాగ్రి, ఎదురుదాడి డ్రోన్ వ్యవస్థలు, మానవ రహిత భూతల వాహనాలు, ఎలక్ట్రానిక్ యుద్ధ సాధనాలు, అంతర్జాల సమాచార సాంకేతికతలు ఉన్నాయి. యుద్ధ సామాగ్రి, ఆయుధాలకు సంబంధించిన ప్రతి అంశం ఉంది. 'ఎడ్జ్' ఆధునిక సాంకేతికతల 25 కంపెనీల రక్షణరంగ పరికరాల సమ్మిళిత పరిశ్రమ. అతి వేగంగా, అత్యంత సామర్థ్యంతో పని చేసే వినాశకర యుద్ధ పరికరాలను తయారు చేస్తుంది. 'యుద్ధం వద్దు, శాంతి ముద్దు' అన్న ఉద్యమాల భారతంలో, భారత్ ఎప్పుడూ ఎవరిపైనా యుద్ధానికి దిగలేదు అన్న పాలకులకు ఈ అతి శీఘ్ర ప్రావీణ్యతల ఆయుధాలు ఎందుకు? పాకిస్తాన్, చైనాలను బెదిరించడానికా? అదానీని అత్యంత సంపన్నుడిని చేయడానికా?

రక్షణరంగంలో పదేళ్ళకు సరిపడా భారీ పెట్టుబడుల ప్రణాళికలు మా దగ్గర సిద్ధంగా ఉన్నాయని ఈ ఏడాది మొదట్లో ఒక రక్షణ రంగ శిఖరాగ్ర సమావేశంలో అదానీ డిఫెన్స్ ముఖ్య కార్యనిర్వాహకాధికారి ఆశిష్ రాజవంశి చెప్పారు. ఫిబ్రవరిలో కాన్పూర్‌లో 500 ఎకరాల స్థలంలో రూ.3,000 కోట్ల ఆయుధ కర్మాగారాన్ని అదానీ డిఫెన్స్ స్థాపించింది. రక్షణ దళాల కోసం ఇది చిన్న, మధ్య, భారీ ఆయుధాలను తయారు చేస్తుంది. ఇది దక్షిణాసియా లోనే అతి పెద్ద క్షిపణి, ఆయుధ పరిశ్రమ. క్లిష్టమైన, శత్రు దుర్భేద్యమైన ప్రాంతాలలో ప్రాణ నష్టం కలిగించని విధంగా సుదూర ప్రాంతం నుండి పని చేసే ఎదురు దాడి డ్రోన్ లను, ఆయుధాలను ఇక్కడ తయారు చేస్తారు. రక్షణ దళాలు వీటిని దూర ప్రాంత నిఘా పర్యవేక్షణలకు వాడవచ్చు.

అదానీ అత్యంత ఆధునిక సాంకేతికతల కోసం చూస్తున్నారు. అందుకవసరమైన యంత్రాలను కొనాలని ఆలోచిస్తున్నారు. ఈ మేరకు తెలంగాణలో రూ.1,000 కోట్ల ఎదురు దాడి డ్రోన్‌ల, క్షిపణుల పరిశ్రమను స్థాపిస్తామని ప్రకటించారు. నావికా క్షిపణి నిరోధ ఆయుధ పరికారాలతో పాటు అనేక పథకాల్లో భారత 'రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ' (డిఆర్‌డిఒ)తో అదానీ డిఫెన్స్ సహకార ఒప్పందాలను కుదుర్చుకుంది. మానవ రహిత ఆయుధ వ్యవస్థలు, క్షిపణుల తయారీలో పెట్టుబడులు పెట్టాలని, స్వదేశీ శతాగ్నిదళ తుపాకుల తయారీలో ప్రవేశించాలన్నది దీని ఎత్తుగడ. కొనేవాళ్ళు లేకుండానే కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఎంత ధైర్యం వుండాలి? పాలకులే మనవారైతే ప్రభుత్వమే పెద్ద కొనుగోలుదారు కాదా! సర్వసైన్యాధిపతులు, రాష్ట్రపతులే ప్రభుత్వాధిపతుల పక్షం వహించినపుడు పాలకులు ప్రైవేటు ఆయుధ పరిశ్రమల అధిపతులకు లాభాలిచ్చే "దేశభక్తిని" అమలుచేస్తారు. ప్రభుత్వాధికారుల స్వీయ లాభాల దృష్టి, పాలకులను ధిక్కరించలేని బలహీనత ప్రజలకు తీరని నష్టం చేస్తాయి. భారత పౌరుల ప్రయోజనాలు కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టబడతాయి.

/ వ్యాసకర్త 'ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం' జాతీయ కార్యదర్శి, సెల్: 9490204545 /

జనవాక్యం

## అజ్ఞానం, అలసత్వంతో పెను విషాదం

ఉత్తర ప్రదేశ్ హత్రాస్ జిల్లాలో ఒక స్థానిక మత గురువు, బోలే బాబా నిర్వహించిన ఒక సభలో తొక్కిసలాట జరిగి 121 మంది మతి చెందారని, 300 మంది గాయ పడ్డారని వచ్చిన వార్త తీవ్రంగా కలిచివేసింది. అలాంటి ప్రమాదాల్ని జరగకుండా నివారించడానికి పలు మార్గదర్శకాలున్నాయి. వాటిని పాటించాల్సిన నిర్వాహకుల్లో 'ఏం కాదులే' అన్న అహంకారం, పాటించేటట్లు చూడాల్సిన అధికారుల్లో అలసత్వం, 'ఏది ఎటొచ్చినా నష్టపోయేది మేమే కదా' అని తెలియాల్సిన ప్రజల్లో అజ్ఞానం, ఇవన్నీ కలిసి అమాయక ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. సహజంగానే వాళ్ళంతా పేదలు, అందులో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులు. రెండున్నర లక్షల మంది హాజరయ్యారట. పైగా ఆ బాబా పాద ధూళి కోసం ఎగబడ్డారట. తొక్కిసలాట. ఆ రద్దీలో, ప్రాణ భయంలో ఎవరు తమ కాళ్లకింద పడి నలుగుతున్నారో చూడ లేని ఉరుకులు పరుగులు. ఒక బాబా పాదధూళితో తమ సమస్యలు పరిష్కార మవుతాయని, బతుకులు మారిపోతాయని నమ్మడం ఆ భక్తుల అజ్ఞానం. తమని మూఢంగా నమ్మి వచ్చిన వారిని మభ్య పెట్టడమే గానీ వారి ప్రాణాలకు పూచీ పడక పోవడం, ప్రమాదంలో నెట్టడం, నివారణా మార్గాలు ఆలోచించక పోవడం, ఉన్న నిబంధనల్ని విస్మరించడం, అలాంటి పరిస్థితి ఎదురైనపుడు పలాయనం చిత్తగించడం నిర్వాహకుల అహంకారం. ఇచ్చిన అనుమతి ప్రకారం కార్యక్రమం జరుగుతుందా లేదా రద్దీ నియంత్రణ నియమాలు పాటించబడు తున్నాయా లేదా అసలు ఆ కార్యక్రమానికి తగ్గ స్థలమేనా కాదా ప్రమాద రహితంగా చూడడానికి తీసుకోవాల్సిన చర్యలు పట్ల సంబంధిత అధికారులది అలసత్వం. వెరసి ఈ మహా విషాదం. ఈ ఘోరానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. నిర్వాహకుల్ని శిక్షించాలి. ప్రజల్లో చైతన్యం పెంచాలి. ఇలాంటి తప్పిదాలు మళ్లీ జరగకుండా చర్యలు చేపట్టాలి. ఆ రాష్ట్రమే కాకుండా దేశమంతా, తల దించుకొని పాఠం నేర్చుకోవాల్సిన దుర్ఘటన ఇది.

- డా.డివి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం, విజయనగరం.

# మౌలిక సదుపాయాలకు చర్యలు

## పురపాలకశాఖ మంత్రి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం రాష్ట్ర సెక్రటేరియట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 20 పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో ఈ దిశలో చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయని, వాటిలో మండపేట మున్సిపాలిటీ తప్ప మిగిలిన అన్ని పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని తెలిపారు. రాష్ట్ర విస్తీర్ణంలో ఇవే 85 శాతం ఉన్నాయన్నారు. సిఆర్‌డిఏతోపాటు 20 పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో లేఅవుట్లు, విద్యుత్, రోడ్లు, తాగునీరు, పార్కులు, మురుగునీటి పారుదల వ్యవస్థలు మెరుగుపర్చడమే ప్రధాన లక్ష్యంగా గతంలో పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం వాటి నిధులను కూడా ఇతర అవసరాలకు మళ్లించిందని చెప్పారు. దీనివల్ల లేఅవుట్లలో వసతులు మెరుగపడకపోగా, ఆ సంస్థలు నిర్వీర్యం అయ్యేదశకు చేరుకున్నాయని అన్నారు. నెల్లూరు, కడప లేఅవుట్లలో అవకతవకలు జరిగినట్లు మంత్రి తెలిపారు. దీనిపై విచారణకు కమిటీ వేశామని, నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**ఎఐఐబి నిధులను వినియోగించుకోలేదు**

ఎఐఐబి నుండి సదుపాయాల కల్పన కోసం తీసుకున్న రూ.5,300 కోట్లలో రూ.240 కోట్లను మాత్రమే ప్రభుత్వం వినియోగించిందని మిగిలిన నిధులను నిరుపయోగంగా వదిలేసిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయి ఉంటే 50 శాతం మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య పరిష్కారం అయ్యేదని వివరించారు. ఈ ప్రాజెక్టు కింద మిగిలిన నిధులను వినియోగించుకునేందుకు ప్రాజెక్టు కాలపరిమితిని పెంచాలని ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకుకు లేఖ రాశామని చెప్పారు. అమృత్ పథకం నిధులనూ గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 1100 కోట్లు వస్తే వాటిని కూడా మళ్లించి బిల్లులు కూడా సమర్పించకుండా వదిలేశారని పేర్కొన్నారు. తొమ్మిది లక్షల టిడ్కో ఇళ్లనూ అసంపూర్తిగా వదిలేశారని వివరించారు. వాటి పథకాలన్నిటినీ పున:ప్రారంభించేందుకు త్వరలో తగు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు

**టిడిఆర్ బాండ్ల జారీపై విచారణ**

తణుకులో టిడిఆర్ బాండ్ల జారీలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని, నిజానికి రూ.36 కోట్ల బాండ్లను జారీచేయాల్సి ఉండగా రూ.700 కోట్లకు పైబడి జారీచేశారని తెలిపారు. దీనివల్ల బాండ్లు కొన్నవారు ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. దీనిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పురపాలక పట్టణాభివృద్ధి సంస్థ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిడిసిఎల్ ఇన్‌ఛార్జి సిఎమ్‌డిగా చక్రధరబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిసిపిడిసిఎల్) ఇన్‌ఛార్జి సిఎమ్‌డిగా జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధరబాబును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ గురువారం జిఓ 80ను విడుదల చేశారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జి సిఎమ్‌డిగా కొనసాగుతున్న కె సంతోషరావును ఆ బాధ్యతలు నుంచి ప్రభుత్వం తొలగించి ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిఎస్‌పిడిసిఎల్) సిఎమ్‌డిగా మాత్రమే పరిమితం చేసింది.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలి: డిజిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం మన కర్తవ్యంగా భావించాలని డిజిపి ద్వారకా తిరుమలరావు అన్నారు. మంగళగిరిలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి చిత్ర పటానికి డిజిపి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రధాన కార్యాలయంలో..**

ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రధాన కార్యాలయంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. ఆర్‌టిసి డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ సామ్రాజ్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెఎస్ బ్రహ్మానందరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

---

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ అక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (సి-పేస్)
ఐఐసిఎ బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ నం.పి-6,7,8, సెక్టార్-5, ఐఎంటి మానెసర్, గుర్గాం, హర్యానా-122050,
ఇ-మెయిల్:roc.cpace@mca.gov.in.

**ఫారం నం. ఎస్‌టికె-6**
**బహిరంగ ప్రకటన**

(కంపెనీస్ యాక్ట్, 2023 యొక్క సెక్షన్ 248 యొక్క సబ్-సెక్షన్ (2) మరియు సబ్-సెక్షన్ (4)కు మరియు కంపెనీస్ (రిమోవల్ ఆఫ్ నేమ్స్ ఆఫ్ కంపెనీస్ ఫ్రం ది రిజిస్టర్ ఆఫ్ కంపెనీస్) రూల్స్, 2016 యొక్క రూల్ 7 అనుసరించి)

**బహిరంగ ప్రకటన:ROC/C-PACE/STK-2/248(2)/2024-25/346** **తేది: 19.06.2024**

**రెఫరెన్స్:**

(1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద **ఆంధ్ర ప్రదేశ్** రాష్ట్రంలో దిగువ (2) కంపెనీల పేర్లను కొట్టివేత లేదా తొలగింపు విషయంలో

| క్ర.సం | పని ఐటెం | సిఐఎన్ | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA7814232 | U52590AP2020PTC116211 | నూనిఫీల్డ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA7278359 | U74999AP2018PTC108544 | ఎంఎన్‌కె వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |

(2) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, గత ఐదు వరుస సంవత్సరాలలో వెంటనే వచ్చు రెండు సం॥ల కాలవ్యవధిలో వ్యాపారంచేయకపోవుట లేదా నిర్వహించుక పోవుట లేదా ఒక సం॥లో వారి ఇన్‌కార్పొరేషన్ లేదా కంపెనీల స్థలాలను వాడుకోకపోవుటతో వ్యాపారంను నిర్వహించుటలో విఫలంచెందినందున,కాని కంపెనీల రిజిస్టర్ నుండి దాని/వారి పేర్లను తొలగించుట కొరకు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248(2) క్రింద పై పేర్కొన్న కంపెనీల నుండి దరఖాస్తులును రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వారు స్వీకరించారు. కంపెనీల రిజిస్టర్ నుండి దాని / వారి పేర్లను తొలగించు/కొట్టివేయుల కొరకు కోరినారు, ఏదైతే, ఏదేని వ్యాపారం నిర్వహణ చేపట్టకోవుట ఈ విషయాన్ని నివృత్తిచేసుకొనుటకు కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 455 క్రింద లేదా కంపెనీస్ ఏదైతే డార్మెంట్ కంపెనీ స్థితిని పొందుటకు, అందుకు వారు వారి కంపెనీలను రిజిస్ట్రేషన్ కొనసాగరాదని, సెక్షన్ 12 యొక్క సబ్-సెక్షన్ (9) క్రింద భౌతిక నిర్వృత్తికి సంబంధించి రూఢిచేసుకొందురు.

(3) దాని అనుసరించి, పై పేర్కొన్న కంపెనీల పేర్లును కంపెనీల రిజిస్టర్ నుండి తొలగింపు/ కొట్టివేయుటకు ప్రతిపాదిస్తుంది.

(4) కంపెనీల రిజిస్టర్ నుండి ప్రతిపాదిత సదరు కంపెనీల పేర్లను కొట్టివేత లేదా తొలగింపుకు సంబంధించి ఎరైనా వ్యక్తి ఎవేని అభ్యంతరం కలిగియున్నచో, అతను లేదా ఆమె వారి అభ్యంతరంను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ముప్పై రోజుల్లోగా ఇందు పై పేర్కొన్న ఆఫీసు చిరునామాకు పంపవలెను.

**హరిహర సాహూ**
**రిజిస్ట్రార్**
**సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ అక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్**

CBC 07123/11/0180/2425

---

TATA

**టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణ్‌పత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

**స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

**(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోనిరూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)**

**ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 23-07-2024న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని **ఇ-వేలం** ద్వారా **సదరు 23-07-2024న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. **ఇ-వేలం**లో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డోర్ నెం.54- 15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **22-07-2024న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా** టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.థ

| క్ర సం. | రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్ | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధప్రతినిధి/ హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం | రిజర్వు ధర | ధరావత్తు | స్వాధీనతా రకం |
|---|---|---|---|---|---|---|
| 4. | 9733449 | శ్రీ.చిరంజీవి ఆత్యం<br>శ్రీమతి ఆత్యం మాధవి | రూ.40,65,711/- (రూపాయలు నలభై లక్షల అరవైఐదువేల ఏడువందల పదకొండు మాత్రమే) | రూ. 56,00,000/- (రూపాయలు యాభైఆరు లక్షలు మాత్రమే) | రూ.5,56,000/- (రూపాయలు ఐదులక్షల యాభైఆరు వేలు మాత్రమే) | భౌతికంగా |

రెవెన్యూ వార్డ్ నెం.14, నందిగామగ్రామం, నందిగామ మండలం, నందిగామ ఎస్‌ఆర్‌ఓ, కృష్ణా జిల్లాలోని అసెస్‌మెంట్ నెం.1145007598, డోర్ నెం.14-12 కలిగిన ఆర్.ఎస్.నెం.522/3 లోల గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు కలిగియున్న ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటుగా సైటు యొక్క 97.50చ.గ.లు లేదా 81.522 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** షేక్ ఖాదర్ మస్తాన్ ఆస్తి (ఆంధ్రా జ్యువెలరీ) **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** కె.కోటేశ్వరరావు ఆస్తి, **దక్షిణం:** షేక్ ఖాదర్ మస్తాన్ ఆస్తి (ఆంధ్రా జ్యువెలరీ).

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదికి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసిక్తి ఉన్న హాజరవచ్చును. ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:

**గమనిక: ఇ-వేలం అనునది 23-07-2024న మ.2.00గం.లునుండి మ.3.00గం.ల మధ్య 10నిమిషాల చొప్పున పరిమిత పొడిగింపుతో https://www.bankeauctions.com ద్వారా చేపట్టబడును.**

**నియమ& నిబంధనలు:**

**1)** ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు గాంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2)** స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. **3)** బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేలు మాత్రమే). **4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్‌అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున **బ్రాంచ్ చిరునామా** వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్‌ఇఎఫ్టీ/ఆర్టీజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5)** అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయిం మేరకు ఆఫర్ ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. **6)** కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి వారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపి వేయబడవచ్చు/ వాయిదా వేయబడవచ్చును. **7) ముందస్తు అనుమతితో స్థిరాస్తి 16-07-2024న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల** మధ్య తనిఖీ చేసుకోవచ్చును. **8)** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము/ బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తు చేబయడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమైనచో, 15వ రోజన తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**చే జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. క్లెయిమ్‌లు, ఏదైనా ఉంటే, ఆస్తికి మరియు దాని స్వభావం మరియు విలువకు సంబంధించిన ఏవైనా ఇతర తెలిసిన వివరాలు: పై పట్టిక ప్రకారం. ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటి బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారు స్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. **12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానంకొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా: సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 3వ అంతస్తు, ప్లాట్ నెం.68, సెక్టార్-44, గుర్గామ్, హర్యానా-122003, మొబైల్ నెం.8866682937& ఫోన్: 7291981124 /1125 /1126, ఇమెయిల్:**gujarat@c1india.com /support@bankeauctions.com **లేదా మనిష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి:** Manish.Bansal@tatacapital.com, **అధీకృతఅధికారి, మొబైల్ నెం: 8588983696. వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి. 13)** అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14)** పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: http://surl.li/svpml లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. **15)** దయచేసిలింక్‌ను కూడాను దర్శించండి: https://www.tatacapital. com/property-disposal.html

**దయచేసి గమనించండి:** ఈ ఆస్తి యొక్క అమ్మకం/ వేలం కొరకు పేర్కొన్న వేలం పార్ట్‌నర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ నియమించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

**ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ**
**తేది: 05-07-2024**

**సం/- అధీకృత అధికారి,**
**టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

---

## మంత్రిని కలిసిన కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, వర్కర్ల జెఎసి కోరింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను జెఎసి నాయకులు సచివాలయంలో గురువారం కలిసి వినతిపత్రం అందించారు. ఆప్కాస్, వివిధ శాఖలు, సంస్థల్లోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని, ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. నేషనల్ హెల్త్ మిషన్, సమగ్రశిక్షా తదితర ప్రభుత్వ పథకాలు, సంస్థల్లోని అన్ని క్యాడర్ల ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని కోరింది. '2014 జూన్ ముందు నుంచి వైద్యారోగ్యశాఖ స్కీమ్‌లలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, 2వ ఏఎన్‌ఎం, ఇతర క్యాడర్ల పారా మెడికల్ సిబ్బందిని, వివిధ వైద్య విభాగాల్లో ఉద్యోగులు అందించిన సేవలను పరిగణించి వయో పరిమితిలిచ్చి రెగ్యులర్ చేయాలి. 2014 జూన్ తర్వాత ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, సమగ్రశిక్ష ఎన్‌హెచ్‌ఎం తదితర ప్రభుత్వ పథకాలు, మున్సిపల్, పంచాయతీ, యూనివర్సిటీలు, కెజిబివి, టిటిడి తదితర దేవస్థానాల్లో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేసేందుకు నిర్దిష్ట విధానాన్ని ప్రకటించాలి. రెగ్యులరైజేషన్‌లోగా అందరికీ చట్ట ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా గ్రాస్ శాలరీని చెల్లించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఆరోగ్యబీమా అమలు చేయాలి. కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి' అని పేర్కొంది. మంత్రులను కలిసిన వారిలో జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, కోశాధికారి డి దయామణి, కార్యదర్శి జె సింహాచలం, బి విజయ్, బాంధానిమతాన్, అనురాధ, బేబిరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పించడం గొప్ప విషయం

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యువతకు ఉపాధి కల్పించడానికి ఒక ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేసి శిక్షణ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం గొప్ప విషయం అని ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఎన్‌ఆర్‌ఐ టిడిపి ఆధ్వర్యాన శిక్షణ తీసుకుని విదేశాలకు వెళ్తున్న పలువురు టీచర్లకు టిడిపి కార్యాలయంలో గురువారం మంత్రి సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశాలకు వెళ్లిన ఉద్యోగులు ఇక్కడ యువతను ప్రోత్సహించాలని కోరారు. భువనేశ్వర్‌లో లాగే వరల్డ్ స్కిల్ సెంటర్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టి, రాష్ట్రంలో యువతకు స్కిల్‌ను అందించి ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఎన్‌ఆర్‌ఐ టిడిపి అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, వారిలో స్కిల్‌ను పెంచేందుకు ప్రభుత్వం ఇక నుంచి సహకరిస్తోందని తెలిపారు. తమ ఆధ్వర్యాన శిక్షణ పొంది విదేశాలకు వెళ్లిన ఉద్యోగులు విజయవంతంగా కొనసాగుతున్నారని చెప్పారు.

**టిడిపి కార్యాలయంలో అల్లూరి జయంతి**

స్వాతంత్ర్య పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ టిడిపి కో-ఆర్డినేటర్స్ బుచ్చి రాంప్రసాద్, రాజశేఖర్, మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎవి రమణ పాల్గొన్నారు.

---

Arcil
Premier ARC

**అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్. (ఆర్సిల్)**

దీని సామర్థ్యంలో వివిధ ఆర్సిల్ ట్రస్టుల ట్రస్టీగా వ్యవహరిస్తుంది
ఆర్సిల్ ఆఫీసు: ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్) ముంబయి-400028.
బ్రాంచి: 207, 4వ అంతస్తు, భువన టవర్స్, ఎస్.డి.రోడ్, ప్యాట్నీ, సికింద్రాబాద్-03
వెబ్‌సైట్:: **https://auction.arcil.co.in,** సిఐఎన్: **U65999MH2002PLC134884**

**ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6,8&9తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలతో ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన.**

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, వివిధ ట్రస్టులు ("ఆర్సిల్") యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు వ్యహరిస్తూ** కు (రిజిస్టరైన అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ఆధారంగా ఫైనాన్షియల్ అసెట్ యొక్క అసైన్‌మెంట్ అనుసరించి), తాకట్టు/చార్జ్‌చేయబడినవి, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్స్ 6,8&9తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") యొక్క నియమాలలో దిగువ వివరించినట్లుగా తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు మొ॥వాటితోపాటు బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు, ఆన్‌లైన్ ఇ-వేలం విధానం ద్వారా **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతాయి.

| రుణగ్రహీత/ సహారుణగ్రహీత/ హామీదారులు/ తాకట్టుదారుల పేరు | ఎల్ఎఎన్ నం. & విక్రయించు బ్యాంకు | ట్రస్ట్ పేరు | సార్ఫసీ నోటీసు తేది 19.11.2021 ప్రకారం బకాయి మొత్తాలు | స్వాధీనతా విధానం& తేది | పరిశీలన తేది | ఆస్తి రకం& విస్తరణ | ధరావత్తు (ఇఎండి) & బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది | రిజర్వు ధర | ఇ-వేలం తేది& సమయం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| మెసర్స్ ఓం దుర్గ, శ్రీ కె.వి. సుబ్బయ్య శ్రేష్టి, శ్రీమతి కెఎల్‌వివిఎస్ సుధారాణి | 409ZLH86341223 & 409ZLH86392539 | ఆర్సిల్ రిటైల్ లోన్ పోర్టుఫోలియో-042-ఇ- ట్రస్ట్ ("ఆర్సిల్") | నవంబర్ 19, 2021 నాటికి రూ.57,15,614.40 పై.లు (రూపాయలు యాభై ఏడు లక్షల పదిహేను వేల ఆరు వందల పద్నాలుగు మరియు నలభై పైసలు మాత్రమే) + 20.11.2021 నుండి దానిపై లెక్కించిన తదుపరి వడ్డీ + లీగల్ వ్యయాలు. | 18.05.2022న లాంఛనప్రాయ స్వాధీనం | అభ్యర్థన పై అందుబాటులో ఉంటుంది | ఫ్రీ హోల్డ్ సుమారు 1200చ.అ.లు | 24.07.2024న ఉ॥ 11:00గంలకు వేలంకు 2గం.ల ముందు అదేరోజున రూ. 2,55,678/- (రూపాయలు రెండు లక్షల యాభై ఐదు వేల ఆరు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే), బిడ్ పెంపుదల: బిడ్ పత్రంలో పేర్కొన్నట్లు | రూ.25,56,780/- (రూపాయలు ఇరువై ఐదు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల ఎనభై మాత్రమే) | 24.07.2024న సమయం: మ॥ 1.00గం.లు. |

**వేలం వేయబడుచున్న సెక్యూర్డ్ అసెట్ వివరణ:** కృష్ణా జిల్లా, ఎస్‌ఆర్‌ఓ ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం మండలం, గొల్లపూడి గ్రామం& గ్రామపంచాయతి వద్దగల ఎల్.పి.నం.64/1982, డోర్ నం.4-134/5, ప్లాట్ నం.68తో 1200చ.అ.ల విస్తీర్ణ నిర్మాణం కలిగిన, కావ్యా విహార్, గ్రౌండ్ ఫ్లోర్, నివాస ఫ్లాట్ నం.జి101 మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** బి. లక్ష్మీనారాయణకు చెందిన ప్లాట్ నం.69 ఆస్తి, **దక్షిణం:** జి. కమలకు చెందిన ప్లాట్ నం.67 ఆస్తి, **తూర్పు:** ఉమ్మడి కారిడార్ & మెట్లు, **పడమర:** బి. కస్తూరమ్మ ఆస్తి.

| | |
|---|---|
| ఆర్సిల్‌కు తెలిసిన పెండింగ్ లిటిగేషన్స్: నిల్ | ఆర్‌టిజిఎస్ వివరాలు: "ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో042-ఇ-ట్రస్ట్", ట్రస్ట్ అకౌంట్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: కమల మిల్స్ కాంపౌండు, సేనాపతి బాపట్ మార్గ్, ముంబయి, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0000542, కరెంట్ అకౌంట్ నం. 5750000072860. |
| ఆర్సిల్‌కు తెలిసిన రుణభారాలు/బకాయిలు: నిల్ | |
| బిడ్ దాఖలుచేయు చివరి తేది: వేలంకు ముందు అదే రోజు 2 గం.లు | |
| బిడ్ పెంపుదల మొత్తాలు: బిడ్ పత్రంలో పేర్కొన్నట్లుగా | సంప్రదించాల్సిన వ్యక్తి పేరు& నంబరు: బి. ఉపేందర్-9642495111, నాయుడు ప్రభాకర్- 9989911388, శైలేష్ గైక్వాడ్-9867929121, మహేశ్ బంగేరియా-9004173256. |
| డిమాండ్ డ్రాఫ్ట్: ఆర్సిల్‌రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-042-ఇ-ట్రస్ట్ ("ఆర్సిల్"), హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లు | |

**నియమాలు& నిబంధనలు:**

1) వేలం అమ్మకం అనునది వెబ్‌సైట్ **https://auction.arcil.co.in** ద్వారా మరియు బిడ్ పత్రం యొక్క నియమాలు& నిబంధనల ప్రకారం మరియు దానిలో ఇవ్వబడిన విధానం ప్రకారం ఇ-వేలం ద్వారా నిర్వహించబడుతుంది.
2) అధీకృత అధికారి ("ఎఓ")/ ఆర్సిల్ అనునది ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫేయిల్యూర్‌ల కొరకు బాధ్యులు కారు
3) వేలం యొక్క ఏదేని స్థితిలో ఏ కారణంచూపకుండానే లేదా ఏదేని ముందస్తు ప్రకటన లేకుండా బిడ్ ఆఫర్‌ను ఆమోదించు/తిరస్కరించు/ఆధునీకరించు/రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు.
4) గెలుపొందిన కొనుగోలుదారు/బిడ్డరు ఏదేని చట్టబద్ధ బకాయిలు, పన్నులు, చెల్లించాల్సిన ఫీజులు, కొనుగోలు పరిగణ పై జిఎస్‌టి చెల్లింపులు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొ॥వాటిని వర్తించబడు చట్టం ప్రకారం అతని/ఆమె పేరున చెల్లింపు పై ఆర్డర్ జారీచేయబడును.
5) ఆసక్తిగల బిడ్డరుదారులు వారి బిడ్ దాఖలుకు ముందు సందేహాలు/ రుణభారాలకు సంబంధించిన సమస్యలు, సెక్యూర్డ్ అసెట్ యొక్క టైటిల్ మరియు సెక్యూర్డ్ అసెట్స్‌కు సంబంధించిన ఏవేని క్లెయింలు/ హక్కులు/బకాయిలను చట్టబద్ధ బాకాయిలతోసహామొ॥వాటిని వారి బిడ్ దాఖలుచేయుటకు ముందే వాకబుచేసుకోవలెను. వేలం ప్రకటన ఏదేని వాగ్దానం కాని ఏదేని హామీగాని లేదా ఏదేని ప్రాధాన్యతను ఇవ్వదు. ఆర్సిల్ యొక్క అధీకృత అధికారి, ఏదేని థర్డ్-పార్టీ క్లెయింలు/హక్కులు/బకాయిలకు బాధ్యులుకారు.
6) దిన పత్రికలో ప్రచురించబడిన వేలం ప్రకటనలో సూచించిన వివరాలు క్రింది సంతకందారుకి తెలిసినంత వరకు చూపబడినవి, అయితే ఏవేని తప్పులు, లోపాలుకు క్రింది సంతకందారు బాధ్యులుకారు.
7) రుణగ్రహీత/ హామీదారులు/ తాకట్టుదారులు ఎవరైతే బకాయిలు చెల్లించాల్సి ఉందో, వారు దీనిని పై పేర్కొన్న వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్స్ 8&9 క్రింద ప్రకటనగా దీనిని అమ్మకం ప్రకటనగా భావించగలరు.
8) ఈ సందర్భంగా, ఇందు పై వేలం షెడ్యూలు ఏదేని కారణంచూపకుండా విఫలం చెందినచో, చట్టం మరియు రూల్స్ యొక్క రూల్ 8(5) యొక్క నియమాల క్రింద ఏదేని ఇంతర విధానాల ద్వారా సెక్యూర్డ్ అసెట్ అమ్మకంకు ఆర్సిల్ అధికారాలు కలిగియుంటుంది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 05.07.2024

సం/- అధీకృత అధికారి,
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

---

**బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

ది ఒబెరాయి కార్పొరేట్ టవర్, బిల్డింగ్ నం.11, 1వ అంతస్తు, డిఎల్‌ఎఫ్ సైబర్ సిటీ, ఫేజ్-2, గురుగ్రామ్ 122002, హర్యాణ, ఇండియా,
టెలి:+91 124 4958600; ఇ-మెయిల్: sarfaesi.bmwfs@bmw.in

**అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి)**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు**

**సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.**

ఏదైతే, బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై **"బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్"** గా పేర్కొనబడుతుంది) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ఇకపై **"సర్ఫేసీ యాక్ట్"**గా పేర్కొనబడుతుంది) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకపై **"రూల్స్"**గా పేర్కొనబడుతుంది) యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **13.09.2021** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత/హామీదారు/ తాకట్టుదారులను నోటీసులో పేర్కొనబడిన మొత్తాలతో పాటు వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

అయితే, రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇక్కడ దిగువ రూల్స్‌తో చదువబడే సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద **07.12.2021**న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తాకట్టుదారు(లు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, దానిని ఇక్కడ దిగువ పేర్కొన్నట్లు **"ఏది ఎక్కడ ఉందో", "అది అక్కడే" మరియు "ఏదైనా ఉంది"** ప్రాతిపదికన బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క అధీకృత అధికారి ద్వారా ఇ-వేలం పద్ధతిన విక్రయించబడుతుంది.

**రుణగ్రహీత, హామీదారు, తనఖాదారుల మరియు రికవర్‌చేయవలసిన మొత్తం వివరాలు :**

| క్ర సం. | రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులు | బకాయి మొత్తం (ఐఎన్‌ఆర్) |
|---|---|---|
| 1) | **తల్వార్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, (రుణగ్రహీత) గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం.160 (44/45) సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003.**<br>**అరుణ తల్వార్ (సహ రుణగ్రహీత)** 8-2-293/82/హెచ్‌హెచ్/26, హుడా హైట్స్ రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.<br>**శ్రీ సరళ్ తల్వార్ (హామీదారు)** 7-2-31/ఎ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్ నగర్, హైదరాబాద్-500018.<br>**శ్రీ సునిల్ తల్వార్ (హామీదారులు)** 8-2-293/82/హెచ్‌హెచ్/26, హుడా హైట్స్ రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.<br>**భర్తేపుడి శ్రీనివాస్, (హామీదారులు) గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం.160 (44/45) సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003.**<br>**శ్రీ సాకేత్ తల్వార్, (హామీదారులు)** 7-2-31/ఎ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్ నగర్, హైదరాబాద్-500018.<br>**శ్రీ తల్వార్ ఆటో గ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్, (హామీదారులు)** 7-2-31/ఎ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్ నగర్, హైదరాబాద్-500018. | 31.08.2021 నాటికి **రూ. 30,67,29,390/-** (ముప్పై కోట్ల అరవై ఏడు లక్షల ఇరువై తొమ్మిది వేల మూడు వందల తొంభై రూపాయలు మాత్రమే), ఏవేని క్రెడిట్స్ ఉన్నా తీసివేసి, రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిగా దానిపై వడ్డీ మరియు వ్యయాలు మరియు చార్జ్‌చేయబడని అన్నీ ఇతర చార్జీలతో సహా. |

స్థిరాస్తి, రిజర్వు ధర, బయానా మొత్తం (ఇఎండి), ఏవేని, తెలిసిన రుణభారాలు పూర్తి వివరాలు, అమ్మకం యొక్క ఇతర వివరాలు క్రింది విధంగా:

| క్ర సం. | స్థిరాస్తి వివరణ | రిజర్వు ధర (ఐఎన్‌ఆర్) | ఇఎమ్‌డి (ఐఎన్‌ఆర్) | ఇఎమ్‌డి సమర్పించుటకు చివరి తేది మరియు సమయం | వేలం అమ్మకం తేది మరియు సమయం | తనిఖీ తేది మరియు సమయం | రుణభారాలు |
|---|---|---|---|---|---|---|---|
| 1. | తల్వార్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా యజమాని, ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, విజయవాడ, నూజివీడు రోడ్డు, విజయవాడ, కుంద్రావారి కండ్రిక, డో.నం.78-1-15 వద్ద ఉన్న బేరింగ్ ఆర్.ఎస్.నం.73/4, ఖాళీ సైట్ యొక్క స్థలం కొలత 2516.8 చ.గ.లు. లేదా 2104.3 చ.మీ.లు. | Rs. 4,70,70,000/- | Rs. 47,07,000/- | 22.07.2024 (Till 05:00 PM) | 23.07.2024 (01:00-2:00 PM) | 15.07.2024 (10:00 - 04:00 PM) | తెలియవు |

స్థిరాస్తి రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.

**సర్ఫేసీ యాక్ట్, 2002 క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 8 మరియు రూల్ 9 క్రింది నియమాల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజుల్లోగా పై పేర్కొన బడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులుకు 15 రోజుల నోటీసు ఇవ్వడమైనది. విఫలమైతే, సర్ఫేసీ యాక్ట్, 2002 మరియు దాని క్రింద నియమాలలో నిర్దేశించబడిన నిబంధన ప్రకారం బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా విక్రయించబడుతుంది.

**తేది : 05.07.2024**
**ప్రదేశం : విజయవాడ**

సం/-
**అధీకృత అధికారి**

**చట్టబద్ధమైన ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద 15 రోజుల చట్టబద్ధ విక్రయ నోటీసు.**

పై పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు, తాకట్టుదారులు మరియు హామీదారులుకు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువుతూ రూల్ 8(5) మరియు 8(6) క్రింద నోటీసుగా కూడా దీనిని భావించగలరు.

**నియమాలు మరియు షరతులు:**

బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క అధీకృత అధికారి యొక్క పర్యవేక్షణలో, వేలం/ బిడ్డింగ్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ అనగా., వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా ఇ-వేలం మాత్రమే వేలం వేయబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు వివరణాత్మక నియమాల కొరకు వెబ్‌సైట్ ను దర్శించవచ్చును లేదా **శ్రీ మౌలిక్ శ్రీమలి ఫోన్: 9173528727/ బల్‌ప్రీత్ సింఘ్ బత్ర ఫోన్: 9654456771** లను సంప్రదించగలరు.

1. ఇ-వేలం **"ఏది ఎక్కడ ఉందో", "అది అక్కడే" మరియు "ఏదైనా ఉంది"** ప్రాతిపదికన జరుగుతుంది. అధీకృత అధికారి యొక్క తెలిసినంత వరకు మరియు వారికి సమాచారం ఉన్నంత వరకు ఆస్తిపై రుణభారాలు లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు వారి బిడ్‌ను దాఖలుచేయుటకు ముందు, వేలానికి పెట్టే ఆస్తికి సంబంధించిన రుణభారాలు, ఆస్తుల టైటిల్ మరియు ఆస్తికి సంబంధించిన క్లెయిములు/ హక్కులు/బకాయిలు పట్ల స్వంతంగా విచారణ జరుపుకోవలెను. ఏదేని థర్డ్ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిల పట్ల అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ బాధ్యత తీసుకోరు.
2. పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ స్వభావం మరియు స్థితిని బిడ్డరుదారు సరిచూసి సంతృప్తి చెందుట వారిదే బాధ్యత. ఆస్తిని పై పేర్కొన్న తేదీ మరియు సమయమున అధీకృత అధికారితో 48 గం.లకు ముందు అపాయింట్‌మెంట్‌తో పరిశీలించవచ్చును. ఆస్తి పై ఏవేని ఆస్తిపై పన్నులు, అమ్మకపు పన్ను, ఎక్సైజ్ డ్యూటీ మరియు ఇతర బకాయిలు అనగా., విద్యుత్ బకాయిలు, మెయింటేనన్స్ చార్జీలు మొ॥ వంటి చట్టబద్ధ/ ప్రభుత్వమునకు చెల్లించేవి బిడ్డరుదారుని ద్వారా చెల్లించవలసి ఉంటుంది.
3. రిజర్వుధరకు తక్కువకు ఆస్తులు విక్రయించబడవు మరియు పాల్గొంటున్న బిడ్డరుదారులు ఇ-వేలం సమయంలో వారి ఆఫర్లను మెరుగు పరుచుకోవచ్చును. రిజర్వు ధరకు తక్కువకు కోట్‌చేసిన బిడ్ తిరస్కరించబడుతుంది.
4. ఆసక్తిగల బిడ్డరుదారుల చేత ధరావత్తు ఏదైతే రిజర్వు ధరలో 10%ను ఆర్‌టిజిఎస్/ఎన్‌ఇఎఫ్‌టి/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **'బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (అకౌంట్ నం. 0017716069, ఐఎఫ్‌ఎస్‌సి: సిఐటిఐ0000002, సిటీ బ్యాంక్)** ఖాతాలో **22.07.2024**న లేదా ముందుగా డిపాజిట్‌చేయవలెను. **బయానాకు ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు.**
5. బయానా చెల్లించిన తరువాత, ఆసక్తిగల బిడ్డరుదారు దిగువ పత్రాలు/వివరాల కాపీలను ఇ-మెయిల్ ఐడి: sarfaesi.bmwfs@bmw.in & maulik.shrimali@auctiontiger.net కు దాఖలుచేయవలెను.
ఎ. ఆర్‌టిజిఎస్/ఎన్‌ఇఎఫ్‌టి మరియు క్యాన్సల్డ్ చెక్ కాపీల యొక్క యుటిఆర్/రిఫరెన్స్ నం.తో బయానాను చెల్లించు రసీదు స్వీకరణ.
బి. పాన్ కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ యొక్క స్వంత ధృవీకరణ ఫోటో కాపీలు.
సి. బిడ్డరుదారుల పేరు, చిరునామా, సంప్రదించాల్సిన నం., ఇమెయిల్ ఐడి.
డి. బయానా యొక్క ఆన్‌లైన్ రీఫండ్ కొరకు బ్యాంకు యొక్క ఖాతా వివరాలు
ఇ. ఒకవేళ బిడ్డరుదారు కార్పొరేట్ వ్యక్తి అయిన విషయంలో సరైన బోర్డ్ తీర్మానం.
6. దయచేసి గమనించండి: ఆసక్తిగల బిడ్డరుదారు పాల్గొనుటకు మరియు ఇ-వేలం బిడ్ వేయుటకు మాత్రమే అనుమతించబడుదురు ఒక వేల బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ ద్వారా పత్రాలతో పాటు ధరావత్తు మొత్తాలు స్వీకరించబబడును, ధరావత్తు లేకుండా బిడ్ వేసిన తిరస్కరించబడును.
7. ఆసక్తిగల బిడ్డరుదారులు https://sarfaesi.auctiontiger.net వద్ద వారి పేరు నమోదు చేసుకొని మరియు ఇ-వేలంలో పాల్గొనుట కొరకు వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవలెను.
8. గెలుపొందని బిడ్డరుదారుల ధరావత్తు ఇ-వేలం తేది నుండి 7 పనిదినముల్లోగా వడ్డీ లేకుండా తిరిగి ఇచ్చివేయబడుతుంది.
9. పై పేర్కొన్నట్లుగా ఇ-వేలం రిజర్వుధరతో మొదలగుతుంది. బిడ్డరుదారులు వారి ఆఫర్లను రూ.5,00,000/-ల ద్వారా పెంచుకోవచ్చును, చివరి నిమిషంలో బిడ్ వేయబడినచో, మరో 5 నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. గరిష్ట ధర (రిజర్వు ధరకు తక్కవ కాకుండా) పలికిన బిడ్డరుదారున్ని గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది. సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే ఆమోదం ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది. సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే ఆమోదం ప్రాతిపదికన గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది.
10. గెలుపొందిన బిడ్డరు పేరున అమ్మకం ఆమోదించబడిన 24 గం.లల్లోగా వెంటనే అనగా., అదే రోజున **కొనుగోలు మొత్తాలులో 25% (ఇఎమ్‌డితో సహా)** సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే, ఏదేని ముందస్తు నోటీసు ఇవ్వకుండానే ధరావత్తు మొత్తాలు జప్తుచేయబడుతుంది. **కొనుగోలు ధరలో మిగతా 75%ను బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే అమ్మకం ఆమోదించబడిన తేదీ నుండి 15 రోజుల్లోగా చెల్లించవలసి ఉంటుంది** లేదా అట్టి పొడిగింపు కాలవ్యవధి (గెలుపొందిన బిడ్డరు మరియు బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య రాసుకున్న ఒప్పందం ప్రకారం) పొడిగించిన కాలవ్యవధిలోగా అధీకృత అధికారి అభిప్రాయం ప్రకారం, సర్ఫేసీ యాక్ట్ 2002 యొక్క నియమాలు మరియు దాని క్రింది రూల్స్‌లో పొడిగించిన మూడు (3) నెలలు మించిపోయిన విషయంలో గెలుపొందిన బిడ్డరుదారు ద్వారా ఇప్పటికే చెల్లించిన మొత్తాలు బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ జప్తుచేస్తుంది. మరియు ఆస్తిని తిరిగి విక్రయింబడుతుంది. ఈ విషయంలో సెక్యూర్డ్ క్రెడిటర్ పై ఏవేని క్లెయిములకు అవకాశం ఉండదు.
11. కన్వీయన్స్, స్టాంపు డ్యూటీ, జిఎస్‌టి, రిజిస్ట్రేషన్ చార్జీలు మొ॥ వంటి అన్నీ చార్జీలను గెలుపొందిన బిడ్డరుదారు భరించవలసి ఉంటుంది.
12. బిడ్డరుదారులు వారి అభిప్రాయం మేరకు వారి ఆఫీసు/ప్రదేశం నుండే ఇ-వేలంలో పాల్గొనవచ్చును. ఇంటర్నెట్ కనెక్టివిటీ ప్రతి బిడ్డరుదారు స్వంతంగా ఏర్పాటు చేసుకోవలెను. అధీకృత అధికారి మరియు/లేదా సర్వీస్ ప్రొవైడర్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫెయిలూర్ మొ॥వాటి కొరకు బాధ్యులు కారు.
13. పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్ అధీకృత అధికారి స్వాధీనంలో ఉంది. ఇ-వేలం అమ్మకం ముగిసిన తర్వాత మరియు మొత్తం అమ్మకపు పరిశీలన స్వీకరించిన తర్వాత విక్రయ ధృవీకరణ పత్రం జారీచేయబడుతుంది మరియు సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనం అధీకృత అధికారి ద్వారా గెలుపొందిన బిడ్డరుదారకు సెక్యూర్డ్ అసెట్స్‌ను అప్పటించుట జరుగుతుంది.
14. బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తెలిసిన వేరే ఏవేని రుణభారాలు లేవు.
15. అధీకృత అధికారి, ఏదేని ముందస్తు నోటీసు మరియు/లేదా ఏ కారణం చూపకుండానే అమ్మకం యొక్క ఏవేని లేదా బిడ్స్ అన్నింటిని ఆమోదించు లేదా తిరస్కరించు లేదా వాయిదావేయు లేదా నిలిపివేయు అధికారాలు కలిగియుంటారు. ఈ విషయంలో అధికారి నిర్ణయమే తుది నిర్ణయము, దానికి కట్టుబడియుండవలెను.
16. ఆస్తులకు సంబంధించి ప్రభుత్వముకు లేదా ఏదేని సంస్థకు ఏవేని చెల్లించాల్సిన బకాయిలు లేదా ఆస్తి పన్ను, ఏవేని రుణభారాలు, చార్జీలు, బకాయిలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ బాధ్యులు కారు.
17. ఆస్తులకు సంబంధించి చట్టబద్ధ బకాయిలు లేవు. ఒకవేళ వేలం తరువాత ఏదేని స్థితిలో బకాయిలు ఉన్నట్లు కనుగొనబడిన దానిని చెల్లించుట గెలుపొందిన బిడ్డరుదారుదే అవుతుంది.
18. ఆస్తుల అమ్మకం సర్ఫేసీ యాక్ట్‌లో సిఫారసు చేసిన షరతులు మరియు నిబంధనల విషయం మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు పై పేర్కొన్న షరతుల ఆధారంగా ఉంటుంది, అందువల్ల బిడ్డరుదారులు జాగ్రత్తగా వారి బిడ్స్ దాఖలుచేయుటకు ముందు పేర్కొన్న షరతులు మరియు నిబంధనల ద్వారా ముందుకు సాగవలసిందిగా కోరడమైనది.

**ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క సంబంధిత అధికారులను, ఈ క్రింది ఇ మెయిల్ ఐడి:**sarfaesi.bmwfs@bmw.in & maulik.shrimali@auctiontiger.net **వద్ద సంప్రదించగలరు.**

**తేది: 05.07.2024**
**ప్రదేశం: విజయవాడ.**

సం/-
**అధీకృత అధికారి**

# కాలిఫోర్నియాలో అంతకంతకూ విస్తరిస్తున్న కార్చిచ్చు

- రక్షిత ప్రాంతాలకు 30 వేల మంది తరలింపు



**శాక్రమెంటో :** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఉత్తర ప్రాంతంలో కార్చిచ్చు అంతకంతకూ విస్తరిస్తోంది. సుమారు 30 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. మంగళవారం ఉదయం ప్రారంభమైన ఈ కార్చిచ్చు ఒక గంట వ్యవధిలోనే ఒరోవిల్లే నగర సమీపంలో ఉన్న 3,500 వేకరు పైగా ఎకరాలను దగ్ధం చేసిందని దాని తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈ కార్చిచ్చు కారణంగా జూలై ఫైర్‌వర్క్స్ వేడుకలను రద్దు చేశారు. అలాగే అత్యంవసర పరిస్థితిని ప్రకటించారు. బుట్టే కౌంటీలో మంటలను అదుపు చేయడానికి సుమారు 1,500 మంది అత్యవసర కార్మికులను మోహరించారు. ఇళ్లల్లోకి మంటలు వ్యాపించకుండా బుధవారం నుంచి హెలికాప్టర్ల ద్వారా మంటలపైకి నీటి వెదజల్లుతున్నారు.

మంటలను అదుపు చేసే క్రమంలో నలుగురు అగ్నిమాపక సిబ్బంది, అనేక మంది ప్రజలు గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఒరోవిల్లేలో అనేక నివాస భవనాలు అగ్నికి ఆహుతికావడంతో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఈశాన్య గాలులు, గాలిలో తేమ స్థాయి తక్కువగా ఉండటంతో కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందుతోందని అధికారులు భావిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు పరిస్థితిని మరింత తీవ్రంగా మారుస్తున్నాయని చెబుతున్నారు. కాలిఫోర్నియా రాష్ట్రంలో ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 40.5 నుంచి 46.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి.

ఈ వారం అంతా ఇలాంటి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఫైర్‌వర్క్స్ వేడుకల సందర్భంగా ఎవరైనా అక్రమంగా బాణసంచా వినియోగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అధికారులు హెచ్చరించారు. మంటలను అదుపు చేసే కార్యక్రమాలకు ఫెడరల్ నిధులను వినియోగించడానికి ఆమోదించినట్లు కాలిఫోర్నియా గవర్నర్ కార్యాలయం ప్రకటించింది.

## ఉచిత పంటల బీమా అమలు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రైతుల పంటల బీమాకు సంబంధించి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి గురువారం ప్రకటన విడుదల చేశారు. రైతులపై భారం లేకుండా పంటల బీమా అమలు చేయాలని కోరింది. 2019కి ముందున్న పద్ధతిలో రైతుల భాగస్వామ్యంతో పంటల బీమా అమలు చేయాలని ఐఎఎస్ అధికారులను ఆదేశించడం అభినందనీయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం వంతున బాధ్యత తీసుకుని పంటల బీమా ప్రీమియం చెల్లించాలని, దీనిలో ప్రైవేటు కార్పొరేట్ ఇన్సూరెన్స్ సంస్థలను పక్కనబెట్టి ప్రభుత్వ రంగ బీమా సంస్థలనే అనుమతించాలని కోరారు. పంట నష్టం అంచనాలో రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారుల నివేదిక ఆధారంగా రైతులకు పంటనష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ప్రైవేటు బీమా కంపెనీలు వేర్వేరు కారణాలు చూపి రైతులకు బీమా చెల్లించకుండా మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మొదటి మూడు సంవత్సరాలు బాధ్యత తీసుకున్నా.. చివరి రెండేళ్లు కేంద్రం ఒత్తిడితో ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలను అనుమతించడంతో బీమా పరిహారం అందక రైతులు నష్టపోయారని వివరించారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ మొదలై నెలరోజులు దాటిందని, ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, మిరప, పెసలు, రాగులు వంటి పంటలు సాగు చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆహార, వాణిజ్య, ఉద్యానవన పంటలన్నిటికీ పంటల బీమా అమలు చేసి కరువు, తుపాను వంటి విపత్తుల వల్ల పంట దిగుబడి తగ్గిపోయిన పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ఉచిత పంటలబీమా అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రవాణా సమస్యలపై చర్చించాలి

- తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్ లేఖ

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** విభజన చట్టంలోని అంశాలపై, ఉభయ తెలుగు రాష్ట్రాల సమస్యలపై ఈనెల 6న ఇరువురు ముఖ్యమంత్రులు చర్చిస్తున్న నేపథ్యంలో రవాణా రంగ సమస్యలను కూడా చేర్చి, వాటిపై చర్చించాలని ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు సూచించారు. ఆ మేరకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విడివిడిగా లేఖలు రాశారు. గత పదేళ్లుగా పెండింగులో ఉన్న రవాణా సమస్యలపై అధికారుల పరిధిలో జరిగిన చర్చలు ఫలప్రదం కాలేదని లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరగాలని ఆకాంక్షించారు. తెలంగాణా ఏర్పడి పదేళ్లు దాటుతున్నా సరుకు రవాణా వాహనాలకు కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు పెండింగులో ఉండడంతో లారీ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పక్క రాష్ట్రం ఇకనైనా ముందుకొచ్చి పర్మిట్లు జారీచేస్తే ఒక్కో లారీ యజమాని నుంచి రూ.5 వేల మేర ఆదాయం తెలంగాణాకు సమకూరుతుందని పేర్కొన్నారు. ప్రతి లారీకి నేషనల్ పర్మిట్ నిమిత్తం యజమాని చెల్లించే రూ.18 వేలలో రూ.16 వేలు కేంద్ర ప్రభుత్వానికి జమవుతాయని, రాష్ట్రానికి మాత్రం కేంద్రం నుంచి వెయ్యి రూపాయలలోపే సమకూరతాయని వివరించారు. ఏ రకంగా చూసినా కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు ఇవ్వడం అటు తెలంగాణాకు, ఇటు రవాణా పరిశ్రమకు లాభదాయకమని లేఖలో పేర్కొన్నారు.

# 'ఇన్నర్' కదలిక

- ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టుగా గుర్తింపు
- 96.16 కిలోమీటర్ల రోడ్డుపై చర్చలు
- ఐఆర్ఆర్‌పై ప్రభుత్వం కార్యాచరణ

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

ఐదేళ్ల క్రితం ప్రతిపాదనల దశలో నిలిచిపోయిన ఇన్నర్ రింగురోడ్డుపై కార్యాచరణ మరలా ప్రారంభమైంది. అమరావతి రాజధాని అభివృద్ధిలో ఈ రోడ్డు నిర్మాణం కీలకపాత్ర కానుందని అంచనా వేస్తున్నారు. ఇటీవల సిఎం వద్ద జరిగిన సమావేశంలోనూ దీనిపై చర్చించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ముందు దీనికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. ఇప్పటికే దీనిపై రెండుసార్లు చర్చించిన ప్రభుత్వం ఐఆర్ఆర్ నిర్మాణం అత్యవసరంగా భావిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలంటే చుట్టుపక్కల ఆర్థిక పరమైన ప్రాజెక్టులు, నిర్మాణాలు రావాల్సి ఉంది. ఇన్నర్ రింగురోడ్డు నిర్మించడం ద్వారా 20 వరకూ టౌన్‌షిప్‌లు అభివృద్ధి చేయొచ్చని, దీనిద్వారా ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూరడంతోపాటు చుట్టుపక్కల భూములకు విలువలు పెరిగి ఆ రూపంలో ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నిధులు లేకపోవడం, ఖజానా ఖాళీ అవడంతో రాజధాని నిర్మాణానికి నిధుల అవసరం ఉంది. అది జరగాలంటే ముందు రోడ్లు అభివృద్ధి చేయాల్సి ఉంది. దీనికోసం ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్రానికి రోడ్ల సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ క్రమంలో ఇన్నర్ రింగురోడ్డును ముందుగా పూర్తిచేస్తే చాలా వరకూ అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నారు. దీనికోసం 96.16 కిలోమీటర్ల దూరం ఇన్నర్ రింగురోడ్డు వేయాలని ప్రతిపాదించారు. 2018 ఫిబ్రవరి 12వ తేదీన జరిగిన సిఆర్‌డి అథారిటీ 14వ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు త్వరలో ఇన్నర్ రింగురోడ్డు వ్యవహారం కార్యరూపం దాల్చనున్నట్లు తెలిసింది. రాజధానిలో నిర్మించే రోడ్లతోపాటు ఇన్నర్ రింగురోడ్డునూ పూర్తి చేయాలని ప్రభుత్వం తొలి ప్రాధాన్యతగా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణకు దీనిపై పూర్తిస్థాయిలో ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. అయితే నిధులు కొద్దిమేర సమకూరితే పనులు చేపట్టనున్నారు. అవసరమైన ఎఐఐబి నుండి కానీ, జైకా నుండి కానీ రుణం తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. బడ్జెట్ సమావేశాల్లోపు దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇన్నర్ రింగురోడ్డు కార్యాచరణ ప్రారంభించామని సిఆర్‌డిఎ, ఎడిసి అధికారులు తెలిపారు.





# నూజివీడు మామిడి గుర్తింపునకు కృషి

- సౌకర్యాల మెరుగుకు ప్రత్యేక యార్డు : మంత్రి పార్థసారధి

**ప్రజాశక్తి - నూజివీడు టౌన్**



ముఖాముఖి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొలుసు పార్థసారధి

నూజివీడు మామిడికి ప్రపంచ స్థాయి గుర్తింపునకు మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. నూజివీడులోని మార్కెట్ యార్డు అవరణంలో మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మార్కెట్ యార్డు ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై నూజివీడు, చాట్రాయి, ముసునూరు, మండలాలతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా విస్సన్నపేట, తిరువూరు, మైలవరం, రెడ్డిగూడెం, ఎ.కొండురు పరిసర ప్రాంతాల మామిడి రైతులు, వ్యాపారులు, సంబంధిత అధికారులు, శాస్త్రవేత్తలతో ఆయన గురువారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

మామిడి రైతులు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి మాట్లాడుతూ.. రాబోయే మామిడి సీజన్‌కు నూజివీడులో మామిడి మార్కెట్ యార్డు ఏర్పాటు, అభివృద్ధికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని మామిడి రైతులు ఆధునిక పద్ధతులతో సాగుచేసి నాణ్యమైన పండ్ల ఉత్పత్తులను సాధించాలని, దిగుబడితో పాటు ఎగుమతులు చేసి అధిక లాభం సాధించాలని చెప్పారు. రైతుల పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించి తగు సూచనలు ఇవ్వాలన్నారు. త్వరలోనే సంబంధిత శాఖలతో మామిడి రైతులకు పంట మెళకువలపై యువ రైతాంగానికి శిక్షణ ఇవ్వనున్నట్లు, ఫ్రూట్ కవర్స్ పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సంబంధిత అధికారులతో విజయవాడలో సమావేశమై మామిడి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడానికి వ్యవసాయ శాఖ మంత్రితో సంప్రదించి పూర్తిస్థాయిలో మామిడి రైతులను ఆదుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఎపి ఎంఐపి ప్రాజెక్ట్ అధికారి పి.రవికుమార్, శాస్త్రవేత్త డాక్టర్ కనకమహాలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# అసత్యాలు వల్లె వేసిన మోడీపై చర్యలు తీసుకోండి

- లోక్‌సభ స్పీకర్‌కు కాంగ్రెస్ ఎంపి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ :** నిండుసభలో వాస్తవ విరుద్ధమైన ప్రకటనలు, అసత్యాలు వల్లె వేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎంపి మాణిక్యం ఠాగూర్ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురవారం ఆయన లేఖ రాశారు. సభ నిబంధనావళిలోని రూల్ నంబర్ 115(1) ప్రకారం మోడీ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చకు సమధానమిస్తూ మోడీ చేసిన ప్రసంగం అసాంతం సత్యదూరపు ప్రకటనలతో నిండిందని మాణిక్యం ఠాగూర్ విమర్శించారు. ఒంటరిగా పోటీ చేసిన 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఓట్ల శాతం తగ్గిందని ప్రధాని చెప్పారని, కానీ అందులో వాస్తవం లేదన్నారు. 'మోడీ ప్రకటన పూర్తిగా సత్యదూరమైనది. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఓట్ల శాతం పెరిగింది' అని ఠాగూర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సైన్యానికి బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్స్ ఇవ్వలేదంటూ మోడీ మరో అసత్యాన్ని వల్లె వేశారని, కాంగ్రెస్ హయాంలో ముంబయి దాడుల సమయంలో పోలీసులు కూడా బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను ధరించారని ఠాగూర్ గుర్తు చేశారు. సైన్యానికి యుద్ధవిమానాలు కూడా ఇవ్వలేదంటూ గత కాంగ్రెస్ పాలనపై మోడీ చేసిన ఆరోపణలు కూడా అసత్యాలేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే జాగ్వార్, మిగ్-29, ఎస్‌యు-30, మిరాజ్ 2000 వంటి యుద్ధవిమానాలు సైన్యానికి సమకూరాయని గుర్తు చేశారు. అలాగే ప్రధానిగా తాను ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదంటూ మోడీ చెప్పుకున్నారని, కానీ ఎన్నికల ప్రచారం కోసం ఏ కేటగిరి కింద సెలవు తీసుకున్నారో? అని ఠాగూర్ సందేహం వ్యక్తం చేశారు.

## 15న హాజరు కండి

- పోస్కో కేసులో యెడియూరప్పకు కోర్టు ఆదేశం

**బెంగళూరు :** పోస్కో చట్టం కింద నమోదైన కేసులో ఈ నెల 15న వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యెడియూరప్పను ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు-1 గురువారం ఆదేశించింది. 17 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన అభియోగాలతో సిఐడి యెడియూరప్పపై జూన్ 27న ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసు గురువారం విచారణకు వచ్చింది. సిఐడి ఛార్జిషీట్‌ను జడ్జి పరిగణనలోకి తీసుకున్నారు. యడియూరప్పతో పాటు మరో ముగ్గురు నిందితులకు సమన్లు జారీ చేశారు.



# వాయు కాలుష్యంతో ఏటా 34 వేల మంది మృతి

- ఢిల్లీలోనే 12 వేల మంది
- ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ నివేదిక


**న్యూఢిల్లీ :** వాయు కాలుష్యం కారణంగా దేశంలోని పది నగరాల్లో ప్రతి ఏటా 34 వేల మంది మరణిస్తున్నారు. ఇందులో ఢిల్లీ నగరం పరిస్థితి అత్యంత అధ్వాన్నం మారింది. ఇక్కడ ఏటా 12 వేలమంది మరణిస్తున్నారు. అంతర్జాతీయ మెడికల్ జర్నల్ 'ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్'లో ప్రచురితమైన అధ్యయన వివరాలను కాంగ్రెస్ నేత జైరాం రమేష్ గురువారం వెల్లడించారు. దేశంలో వాయు కాలుష్యం పెనుభూతంగా మారిందని, కానీ కేంద్రంలోని మోడీ సర్కార్‌కు చీమ కుట్టినట్టుగా కూడా లేదని ఆయన వాపోయారు. భారత్‌లో 7.2 శాతం మరణాలు వాయు కాలుష్యం కారణంగానే సంభవిస్తున్నాయన్నారు. వాయు కాలుష్యం తక్కువగా వున్న పూనె, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో కూడా వేలాది మరణాలు చోటు చేసుకుంటున్నాయన్నారు.

దేశ ప్రజల ఆరోగ్యం కన్నా ప్రధాని మిత్రుల లాభాలకే ప్రాధాన్యతనిచ్చే ప్రభుత్వాల వైఫల్యాల వల్లనే ప్రజారోగ్య సంక్షోభం బాగా ముదిరిపోయిందన్నారు. బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు కాలుష్య నియంత్రణ ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్‌జిడి) పరికరాలను నెలకొల్పుకునే గడువును 2017 నుండి మోడీ ప్రభుత్వం వెనక్కి నెడుతూనే వస్తోందన్నారు.

దీనివల్ల వేలాది మరణాలు చోటు చేసుకుంటున్నాయని, ప్లాంట్ యజమానులు లాభాల కోసమే ఇదంతా చేస్తున్నారని కాంగ్రెస్ నేత విమర్శించారు. ఎల్‌పిజి సిలిండర్ల ధరలు ఆకాశాన్నంటుతుండడంతో గ్యాస్ మానేసి ఇళ్ళల్లో కట్టె పొయ్యిల మీద వండుకోవడంతో కూడా కాలుష్యం పెరిగిందన్నారు. జాతీయ పరిశుద్ధ వాయు కార్యక్రమం (ఎన్‌సిఎపి) కింద 131 నగరాల్లో చాలావాటికి తమ వాయు కాలుష్యాన్ని లెక్కించే డేటా కూడా లేదు. డేటాను కలిగివున్న 46నగరాల్లో కేవలం 8నగరాలు మాత్రమే ఎన్‌సిఎపి అతి తక్కువ లక్ష్యాలను అధిగమించాయన్నారు. 22 నగరాల్లో వాయు కాలుష్యం బాగా పెరిగిపోయిందన్నారు.

# జోషీ..సంఘ్ పరివార్ మనిషి !

- ఎన్‌టిఎ ఛైర్మన్‌పై గతంలో నిఘా నివేదిక
- ఆర్ఎస్ఎస్ ప్రతిపాదనతోనే 2006 ఎంపిపిఎస్‌సి పదవి
- 2009లో ప్రొఫెసర్ల నియామకంలో భారీగా అక్రమాలు




**న్యూఢిల్లీ :** 'ప్రదీప్ కుమార్ జోషీ..సంఘ్ పరివార్ (ఆర్‌ఎస్‌ఎస్) మనిషి. ఆయనకు వారితో బలమైన సంబంధాలున్నాయి' ఇంటెలిజెన్స్ అధికారులు గతంలో ఆయనపై ఇచ్చిన ఒక నివేదికలో పేర్కొన్న అంశాలు ఇవి. ఆ ప్రదీప్ కుమార్ జోషీయే ప్రస్తుతం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. నీట్ అక్రమాలు, పేపర్ లీకేజీలు, గ్రేస్ మార్కులు అవకతవకల నేపథ్యంలో ఆయనను పదవి నుంచి తప్పించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యార్థిలోకం, విద్యారంగ నిపుణులు గొంతెత్తి నిలదీస్తున్నా..కేంద్రంలోని మోడీ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది ఆయనకు ఉన్న సంఘ్ పరివార్ నేపథ్యమేనని స్పష్టమవుతోంది. అందుకనే ఆయనపై చర్యలకు ఉపక్రమించడం లేదని విమర్శలొస్తున్నాయి.

**ఆర్‌ఎస్‌ఎస్ అండదండలతోనే పైపైకి..**

జోషీ ఎదుగుదల అంతా ఆర్‌ఎస్‌ఎస్ అండదండలతోనే సాగింది. అక్రమాలు, అవినీతి ఆరోపణలు ఎన్ని విమర్శలు వచ్చినా ఆయనకు అడ్డులేకుండా పోయింది. ఆర్‌ఎస్‌ఎస్ సిఫారసు మేరకు 2006లో మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపిపిఎస్‌సి) చైర్మన్‌గా ప్రదీప్ కుమార్ జోషీని నియమించారు. ఈ విషయాన్ని సమాచార హక్కు చట్టం కింద సేకరించిన సమాచారం ఆధారంగా హక్కుల కార్యకర్త అజయ్ దూబే స్పష్టం చేశారు. 2009లో జోషీ హయాంలో జరిగిన ప్రొఫెసర్ల నియామకంలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయని అజయ్ తెలిపారు. ఎన్‌టిఏ నిర్వాకం కారణంగా పలు ప్రవేశ పరీక్షలను రద్దు చేయడం, వాయిదా వేయడం లేదా పునఃనిర్వహించడం జరిగిన సంగతి విదితమే.

పేపర్ లీకేజీల నేపథ్యంలో ఎన్‌టిఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ సింగ్‌ను మోడీ ప్రభుత్వం గత నెల 22న పదవి నుంచి తప్పించింది. రోజువారీ కార్యకలాపాలకు డైరెక్టర్ జనరల్ బాధ్యులవుతారు. కానీ నిర్ణయాలు తీసుకునేది మాత్రం చైర్‌పర్సన్. కానీ ఆయనపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విద్యార్థుల ఆందోళనలు, నిరసనలు కొనసాగుతున్నప్పటికీ ఆయన కుర్చీని వీడడం లేదు. జోషీ గతంలో ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆ తర్వాత 2020 ఆగస్టులో యూపీఎస్‌సీ పగ్గాలు చేపట్టారు. గత సంవత్సరం ఆగస్ట్ 14న ఎన్‌టిఏ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

**సంఘ్ సిఫారసు మేరకే...**

జోషీకి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, బిజెపి సీనియర్ నేత డాక్టర్ మురళీ మనోహర్ జోషీతో ఆయనకు సంబంధాలు ఉన్నాయని ఆర్‌టిఐ ద్వారా హక్కుల కార్యకర్త దూబే పొందిన విశ్వసనీయ ఇంటెలిజెన్స్ నివేదిక చెబుతోంది.

ఈ నివేదికను 2006 జూన్ 8న మధ్యప్రదేశ్ స్పెషల్ బ్రాంచ్ రూపొందించింది. దానిని అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కార్యదర్శికి పంపారు. ఇంటెలిజెన్స్ నివేదికలో భాగంగా సంఘ్ ప్రచారక్ వినోద్‌జీ సంతకం చేసిన చేతిరాత నోట్‌ను కూడా అప్పటి ముఖ్యమంత్రికి పంపారని దూబే తెలిపారు. 'ప్రదీప్ జోషీ గతంలో ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి)కి నేతృత్వం వహించారు. ప్రస్తుతం ఆయన జబల్పూర్‌లోని రాణి దుర్గావతి యూనివర్సిటీలో ప్రొఫెసర్. ఆయన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్ కావాలని అనుకుంటున్నారు' అని ఆ నోట్‌లో ఉంది. సంఘ్ సిఫారసు మేరకే జోషీని ఎంపిపిఎస్‌సి చైర్మన్‌గా నియమించారని దూబే తెలిపారు.

**అప్పుడు నుంచే అవకతవకలు**

2009లో ఎంపిపిఎస్‌సి చైర్మన్‌గా జోషీ పనిచేస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖలో ఫస్ట్ క్లాస్ గెజిటెడ్ ప్రొఫెసర్ల నియామకాలలో అవకతవకలు జరిగాయి. ఈ వ్యవహారం హైకోర్టు వరకూ వెళ్లింది. తప్పుడు ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ల ఆధారంగా అనర్హులైన వారిని ప్రొఫెసర్లుగా నియమించారని ఆరోపణలు వచ్చాయి. తాజాగా పదవి నుండి తొలగించబడిన ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ గత సంవత్సరం జూన్‌లో అందులో చేరారు. ఆయన మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సన్నిహితుడని అంటారు.

## ఎన్ఐఏపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- ఉపా కేసు విచారణలో జాప్యంపై మొట్టికాయలు
- నిందితుడికి ముందస్తు బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ :** జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా) కేసులో విచారణను ఆలస్యం చేయటం పట్ల ఎన్ఐఎ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. నిందితుడికి త్వరిత విచారణకు హక్కు ఉన్నదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నిందితుడు జావేద్ గులాం నబీ షేక్ తీవ్రమైన నేరానికి పాల్పడినప్పటికీ.. 'త్వరితగతిన విచారణ' హక్కు ఆయనకున్నదని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ నేతృత్వంలోని ఇద్దరు న్యాయమూర్తుల వెకేషన్ బెంచ్ వివరించింది. 'న్యాయాన్ని అపహాస్యం చేయొద్దు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రాసిక్యూటింగ్ ఏజెన్సీ. ఆయన(నిందితుడు) తీవ్రమైన నేరం చేసి ఉండవచ్చు. కానీ విచారణ ప్రారంభించాల్సిన బాధ్యత మీకు ఉన్నది. గత నాలుగేళ్లుగా జైలులో ఉన్న ఆయనపై ఇప్పటి వరకు ఎలాంటి అభియోగాలు నమోదు కాలేదు" అని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో కోర్టు నిందితుడికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అలాగే, బొంబాయి వదిలి వెళ్లవద్దనీ, 15 రోజులలోగా ముంబయిలోని ఎన్ఐఎ కార్యాలయం ముందు హాజరుకావాలని నిందితుడిని ఆదేశించింది.

## లైంగిక వేధింపులు గవర్నర్ అధికారిక విధిలో భాగమా?

- ఇమ్యూనిటీతో న్యాయం దూరం
- సుప్రీంకోర్టులో బాధిత మహిళా ఉద్యోగి

**న్యూఢిల్లీ:** రాజ్యాంగ పదవి అయినందున గవర్నరుపై పదవిలో ఉండగా న్యాయస్థానాల్లో విచారణ జరపరాదనే ఇమ్యూనిటీ కల్పిస్తున్న కారణంగా తన లాంటి బాధితులకు న్యాయం దూరమైపోతోందని పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక మహిళ సుప్రీంకోర్టులో పేర్కొంది. లైంగిక వేధింపులు గవర్నరు అధికారిక విధిలో ఏమైనా భాగంగా ఉందా లేదా అనేది తేల్చాలని ఆమె కోర్టులో తీవ్రమైన మనోవేదనతో అర్థించారు. సదరు మహిళ ఇటీవల పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి ఆనంద్ బోస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. రాజ్‌భవన్‌లో మహిళా ఉద్యోగిగా ఉన్న ఆమె.. తన కేసులో చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆర్టికల్ 32 ప్రకారం ఈ కేసులో న్యాయస్థానం తన అసాధారణ అధికార పరిధిని అమలు చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. రాజ్యాంగం గవర్నర్‌కు రాజ్యాంగపరమైన మినహాయింపు ఉన్నందున ఎటువంటి పరిష్కారం లేకుండా పోవటంతో తాను తన పిటిషన్‌ను దాఖలు చేసినట్టు పేర్కొన్నారు. అటువంటి మినహాయింపు(ఇమ్యూనిటీ) సంపూర్ణంగా ఉండదని చెప్పటం, గవర్నర్ కార్యాలయం అనుభవిస్తున్న ఈ ఇమ్యూనిటీ మేరకు మార్గదర్శకాలు, అర్హతలను రూపొందించాలని కూడా సదరు మహిళ అత్యున్నత న్యాయస్థానాన్ని విన్నవించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361(2) ప్రకారం.. రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్‌పై వారి పదవీ కాలంలో ఏ కోర్టులోనైనా క్రిమినల్ ప్రొసీడింగ్స్ అమలవ్వవు. లైంగిక వేధింపులు గవర్నర్ అధికారిక విధిలో భాగమా అన్నది సుప్రీంకోర్టు నిర్ణయించాలని ఆమె కోరారు.

బాధితురాలి ఆరోపణల ప్రకారం.. కేవలం లైంగిక వేధింపులకు పాల్పడటం కోసం.. మెరుగైన ఉద్యోగం ఇప్పిస్తాననే నెపంతో ఏప్రిల్ 24, మే 2 తేదీల్లో గవర్నర్ ఆమెను రాజ్‌భవన్ ఆవరణలోకి పిలిచారు. గవర్నర్ ఓఎస్డీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, కలకత్తా హైకోర్టు మే నెలలో విచారణను నిలిపివేసింది. గవర్నర్‌పై ఆరోపించిన లైంగిక వేధింపుల ఫిర్యాదును దాఖలు చేయకుండా ఓఎస్డీ నియంత్రిస్తున్నారనీ, బాధితురాలిని ఒత్తిడి చేశారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో చంద్రబాబు, టిడిపి నేతలు

## పలువురు కేంద్ర మంత్రులతో బాబు భేటీ

ప్రజాశక్తి -న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు బుధవారం పలువురు కేంద్రమంత్రులను కలిశారు. పియూష్ గోయల్, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్‌లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పూరిలను కలిసిన చంద్రబాబు వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మత్తులకు నిధులు, అలాగే కొత్త రోడ్ల నిర్మాణానికి నిధులు, పిఎంఎవై కింద ఇళ్ల కేటాయింపు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు నిధులు వంటి అంశాలపై చర్చించారు. వాణిజ్య ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా కలిసిన ఆయన ఏపి, తెలంగాణ మధ్య పరిష్కారం కాని విభజన అంశాలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియాను కలిసిన చంద్రబాబు ఆర్థిక కేటాయింపులపై చర్చించారు. ఈ భేటీలలో సిఎం చంద్రబాబుతో టిడిపి కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మాసాని చంద్రశేఖర్, బిజెపి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రి బిసి జనర్ధన్ రెడ్డి, టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయులు, ఇతర టిడిపి ఎంపిలు ఉన్నారు.

**అల్లూరికి నివాళి ....**

ప్రధానిని కలవడానికి ముందు స్వతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజుకు సిఎం నివాళలర్పించారు. అశోక రోడ్డు నెంబర్ 50లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

**ఐఎఎస్, ఐపిఎస్‌లకు డిన్నర్**

ఢిల్లీలో ఉన్న తెలుగు ఐఎఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర సర్వీస్ అధికారులతో గురువారం రాత్రి సెం డిన్నర్ చేశారు. ఈ డిన్నర్‌లో 34 మంది ఐఎఎస్, 12 మంది రిటైర్డ్ ఐఎఎస్, 11 మంది ఐపీఎస్, 1 రిటైర్డ్ ఐపీఎస్, నలుగురు ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్), ఇద్దరు ఐఆర్ఎస్, ఇద్దరు ఐఎఎఎస్ అధికారులు పాల్గొన్నారు. అలాగే ఏపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఏపికి చెందిన ఎన్‌డిఎ ఎంపిలు కూడా ఉన్నారు.

## నీట్ పరీక్ష రద్దు చేయవద్దు

- సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు

**న్యూఢిల్లీ :** వివాదాస్పదంగా మారిన నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రాన్ని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)లను నిలువరించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ గుజరాత్‌కి చెందిన 50 మందికి పైగా నీట్ అభ్యర్థులు సుప్రీంను ఆశ్రయించారు. వీరిలో ఫస్ట్ ర్యాంక్ వచ్చిన వారు కూడా వున్నారు. ప్రశ్నా పత్రాల లీక్, ఒకరి బదులు మరొకరు పరీక్ష రాయడం వంటి అక్రమాలపై దర్యాప్తు జరిపి, వాటికి పాల్పడిన విద్యార్థులు, ఇతరులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖను ఆదేశించాల్సిందిగా వారు సుప్రీంకు విజ్ఞప్తి చేశారు. తిరిగి పరీక్ష నిర్వహించాలని, అక్రమాలపై దర్యాప్తు జరపాలని కోరుతూ దాఖలైన 26 పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ విచారణ జరపడానికి కొద్ది రోజులు ముందుగా ఈ తాజా పిటిషన్ దాఖలైంది.

## బీహార్‌లో కూలుతున్న బ్రిడ్జిలు

- పదిహేను రోజుల్లో 10 ఘటనలు

**పాట్నా :** బీహార్‌లో వంతెనలు వరుసగా కూలుతున్నాయి. దీంతో నిర్మాణ నాణ్యతపైనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలోని తాజాగా ఒక రోజులోనే సివాన్ జిల్లాలో మూడు చిన్న వంతెనలు కూలిపోగా, సరన్ జిల్లాలో మరొకటి కూలిపోయింది. జూన్ 18 నుంచి బీహార్‌లో ఇలాంటి సంఘటనల సంఖ్య పదికి చేరింది. తాజా ఘటనలు నమోదైన రెండు జిల్లాల అధికార యంత్రాంగాల నుంచి నితీశ్ సర్కార్ సమగ్ర నివేదికను కోరింది. అయితే, నాలుగు ఘటనల్లో ఎలాంటి ప్రాణనష్టమూ జరగలేదు. గతనెల 18 నుంచి బీహార్‌లోని కిషన్‌గంజ్, అరారియా, మధుబని, తూర్పు చంపారన్, సివాన్‌లలో వంతెనలు కూలిపోయాయి. అయితే, పొరుగుదేశం నేపాల్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అదనపు నీటి విడుదలవుతున్న ఉత్తర బీహార్ నదుల నీటి మట్టాన్ని పర్యవేక్షించాలని జలవనరుల శాఖ.. చీఫ్ ఇంజనీర్లను ఆదేశించింది. రాష్ట్రంలో వంతెనలు కూలిపోతున్న ఘటనలపై ప్రధాన ప్రతిపక్షం ఆర్జేడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆర్‌జెడి నేత, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి ప్రసాద్ యాదవ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "చూడండి, బీహార్‌లో ఒకే రోజులో 4 వంతెనలు ఎలా కూలిపోయాయో? దోషులెవరో ఎన్‌డిఎ ప్రభుత్వం చెప్పాలి" అని ఆయన ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇప్పటికైనా వంతెనలు కూలిపోవడంపై నోరు మెదపాలని ఆయన డిమాండ్ చేశారు.

## నియంత్రణ సంస్థల అప్రమత్తత అవశ్యం

- స్టాక్ మార్కెట్లలో భారీ హెచ్చుతగ్గులపై సిజెఐ చంద్రచూడ్



**ముంబయి :** స్టాక్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో హెచ్చుతగ్గులు నమోదవుతున్న నేపథ్యంలో అత్యంత అప్రమత్తంగా వుండాలని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ గురువారం మార్కెట్ రెగ్యులేటర్ సెబికి, సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎస్ఎటి)లకు సూచించారు. 'వెన్నెముక స్థిరంగా వుండేలా' చూసేందుకు మరిన్ని ట్రిబ్యునల్ బెంచ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. బిఎస్ఇ సెన్సెక్స్‌లో 80 వేల పాయింట్ల మైలురాయికి చేరుకోవడానికి సంబంధించిన ఇటీవలి వార్తలను ఉదహరిస్తూ, భారత్ చాలా ఉన్నత స్థాయిలోకి ప్రవేశిస్తున్న క్షణమిదని వ్యాఖ్యానించారు. అయితే ఇటువంటి సమయాల్లోనే రెగ్యులేటరీ అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, సమతుల్యత కోల్పోకుండా చూడాలని కోరారు. ముంబయిలోని కొత్త ఎస్ఎటి సముదాయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. స్టాక్ మార్కెట్‌లో ఊపు, ఉత్సాహాన్ని ఎక్కువగా చూస్తున్నపుడు సెబి, ఎస్ఎటిల పాత్ర మరింత పెరుగుతుందని చెప్పారు. సుస్థిరమైన, భవిష్యత్ పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని నెలకొల్పడంలో సెబి, ఎస్ఎటి వంటి వేదికలకు గురుతరమైన జాతీయ ప్రాముఖ్యత వుందని ఆయన చెప్పారు. తమ పెట్టుబడులను చట్టం కాపాడుతుందని, వివాదాలు తలెత్తితే వాటిని పరిష్కరించే సమర్ధవంతమైన యంత్రాంగం వుందని పెట్టుబడుదారులు నమ్మేలా వ్యవహరించాలన్నారు. దేశ మార్కెట్లలో వారు మరింగా పెట్టుబడులు పెట్టేలా చూడాలన్నారు. ఇలా పెట్టుబడులు వెల్లువెత్తడం వల్ల మరింత మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరతాయని అన్నారు. ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, మొత్తంగా సర్వతోముఖాభివృద్ధి చోటు చేసుకుంటుందన్నారు.

## రాజస్థాన్ మంత్రి మీనా రాజీనామా

**జైపూర్ :** రాజస్థాన్ బిజెపి నేత కిరోడి లాల్ మీనా (72) రాష్ట్ర కేబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన సన్నిహితుడు గురువారం తెలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో తన బాధ్యత కింద ఉన్న ఏడు పార్లమెంటు స్థానాల్లో బిజెపి ఓడిపోతే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మీనా ప్రకటించారు. అయితే జూన్ 4 వెలువడిన ఫలితాల్లో ఆ రాష్ట్రంలో బిజెపి పోటీ చేసిన లాల్ మీనా తన స్థానిక దౌసాతో సహా కొన్ని స్థానాల్లోనూ ఓడిపోయింది. దీంతో ఎన్నికలకు ముందు ప్రకటించినట్లు.. లాల్ మీనా తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పదిరోజుల క్రితమే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మకు పంపారని ఆయన సన్నిహితుడు తెలిపారు.

## కోటాలో కొనసాగుతున్న ఆత్మహత్యలు

- ఫ్యాన్‌కు ఉరేసుకుని జెఇఇ విద్యార్థి మృతి
- ఈ ఏడాదిలో 13వ సంఘటన

**కోటా :** కోటాలో విద్యార్థుల ఆత్మహత్యల పర్వం కొనసాగుతోంది. తాజాగా జెఇఇ పరీక్షకు కోచింగ్ తీసుకుంటున్న 17ఏళ్ళ విద్యార్థి ఇక్కడ తన పిజి రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు గురువారం తెలిపారు. జనవరి నుండి ఇది 13వ కేసు. గతేడాది కోటాలో 26మంది విద్యార్థులు ఇలాగే ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ఏడాది ఇప్పటికే 13మంది చనిపోయారు. బీహార్‌లోని నలంద జిల్లాకు చెందిన సందీప్ కుమార్ కుర్మి జెఇఇ కోసం కోటాలో పిజిలో వుంటూ గత రెండేళ్ళుగా కోచింగ్ తీసుకుంటున్నాడు. గురువారం ఉదయం 7గంటల సమయంలో సందీప్ క్లాస్‌మేట్ అతని గది దగ్గరకు వెళ్ళి పిలిచినా ఎంతసేపటికీ సమాధానం రాకపోవడంతో కిటికీ గుండా లోపలకు చూసేసరికి ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడని మహవీర్ నగర్ ఎస్‌హెచ్‌ఓ మహేంద్ర మారు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం తెలియచేశారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ సంఘటన జరిగి వుంటుందని భావిస్తున్నారు. గదిలో గానీ, విద్యార్థి వద్ద గానీ ఎలాంటి ఆత్మహత్యా నోట్ కనబడలేదని పోలీసులు చెప్పారు. కుర్మి సోదరుడు సంజీత్ కోటాలో నీట్ కోసం కోచింగ్ తీసుకుంటున్నాడు. విడిగా పిజిలో వుంటున్నాడని హెడ్ కానిస్టేబుల్ మహవీర్ ప్రసాద్ తెలిపారు. నాలుగేళ్ల క్రితమే వీరికి తల్లిదండ్రులు చనిపోయారు. వారి మావయ్య వీరి చదువు బాధ్యతలు చూస్తున్నారని చెప్పారు. కుర్మి సగటు విద్యార్థి అని, తరచుగా కోచింగ్ తరగతులకు గైర్హాజరవుతూ వుంటాడని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

## తొక్కిసలాట కేసులో ఆరుగురు అరెస్టు

**లక్నో :** హత్రాస్ తొక్కిసలాట కేసులో ఆరుగురుని అరెస్టు చేశారు. వీరంతా భోలే బాబా సేవాదార్లుగా పనిచేసినవారే. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ప్రకాశ్ మధుకర్‌పై రూ.లక్ష రివార్డు ప్రకటించారు. అలాగే భోలే బాబా నేర చరిత్రపై కూడా విచారణ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. హత్రాస్‌కు సమీపంలోని పుల్రాయ్ గ్రామంలో మంగళవారం జరిగిన తొక్కిసలాటలో 121 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట కేసు విచారణ వివరాలను గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అలీగఢ్ ఐజి శలభ్ మథూర్ వెల్లడించారు. భోలే బాబా నేర చరిత్రపై కూడా విచారణ చేస్తున్నామని, మంగళవారం జరిగిన కార్యక్రమానికి భోలే బాబా పేరుతో అనుమతి తీసుకోలేదని కూడా వెల్లడించారు. 'ఈ ఘటనతో సంబంధం ఉన్న నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలను అరెస్టు చేశాం. వీరంతా కూడా నిర్వహణ కమిటీ సభ్యులు, సేవాదార్లుగా పనిచేస్తున్నవారు' అని ఐజి తెలిపారు. వీరంతా కూడా తొక్కిసలాట జరిగిన తరువాత సంఘటనా స్థలం నుంచి పారిపోయినట్లు చెప్పారు. పరారీలో ప్రధాన నిందితుడు ప్రకాశ్ మధుకర్ గురించి సమాచారం ఇస్తే రూ.లక్ష రివార్డు ప్రకటించినట్లు తెలిపారు. అలాగే అతనిపై త్వరలో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్య సేవాదర్‌గా పేర్కొంటూ ప్రకాశ్ మధుకర్, ఇతర నిర్వహకులపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 105, 110, సెక్షన్ 126(2), సెక్షన్ 223 , సెక్షన్ 238 కింద కేసు నమోదు చేశారు.

## ముకుల్ రాయ్ పరిస్థితి విషమం

**కోల్‌కతా :** తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) పార్టీ సీనియర్ నేత, రైల్వే మాజీ మంత్రి ముకుల్ రాయ్ బుధవారం బాత్‌రూమ్‌లో జారిపడ్డారు. ఆయన తలకు బలమైన గాయమై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్సనందిస్తున్నారని, ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు ముకుల్‌రాయ్ కుమారుడు సుభ్రంగంషూ రాయ్ చెప్పారు. తన తండ్రి బుధవారం రాత్రి ఇంట్లోని బాత్‌రూమ్‌లో కాలుజారి పడ్డారని, తలకు గాయమైందని, వెంటేనే వాంతులు కూడా చేసుకున్నారని సుభ్రంగంషూ రాయ్ తెలిపారు. ఇప్పటికే నరాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయనకు ఈ గాయం ఆయన ఆరోగ్యం క్షీణించేలా చేసిందని అన్నారు. కాగా, ముకుల్ రాయ్ టిఎంసి వ్యవస్థాపకుల్లో ఒకరు. ఆయన 2017లో బిజెపిలో చేరారు. 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తర కృష్ణానగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మళ్లీ ఆ తర్వాత టిఎంసి పార్టీలోకే చేరారు.

## చైనా విదేశాంగ మంత్రితో భేటీ అయిన జై శంకర్

**అస్తానా :** షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సదస్సులో బుధవారం భారత విదేశాంగ మంత్రి జై శంకర్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యితో భేటీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తూర్పు లడఖ్‌లో మిగిలిన సరిహద్దు సమస్యలను పరిష్కరించేందుకు దౌత్య మరియు సైనిక మార్గాల ద్వారా ప్రయత్నాలను రెట్టింపు చేయాలని వాంగ్‌యి అంగీకరించారని అన్నారు. వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఏసి)ని గౌరవించాలని, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి మరియు ప్రశాంతతను మెరుగుపరచడం అత్యవసరమని జైశంకర పేర్కొన్నారు.

## ఇకపై బహుళ ధ్రువ ప్రపంచం !

- మారుతున్న ప్రపంచ శక్తి కేంద్రాలు
- షాంఘై సదస్సులో చైనా, రష్యాల ఉద్ఘాటన



**అస్తానా :** అంతర్జాతీయంగా రాజకీయాల్లో అనూహ్యమైన మార్పులు సంభవిస్తున్నాయని, ప్రపంచ శక్తి కేంద్రాలు మారిపోతున్నాయని చైనా, రష్యాలు పేర్కొన్నాయి. బహుళ ధ్రువ ప్రపంచమనేది సాకారం కానుందని, ఆ దిశగా రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని చైనా, రష్యా నేతలు పేర్కొన్నారు. ప్రపంచ రాజకీయాలపై అమెరికా గుత్తాధిపత్యాన్ని ఎంత మాత్రమూ సహించేది లేదని వారు స్పష్టం చేశారు.

కజకస్తాన్ రాజధాని అస్తానాలో గురువారం షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) నేతల సమావేశానికి రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌లు హాజరయ్యారు. విదేశీ జోక్యాన్ని ప్రతిఘటించాలని జిన్‌పింగ్ దేశాలకు పిలుపిచ్చారు. పుతిన్ మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక శక్తి సామర్థ్యాలకు సంబంధించి కొత్త కేంద్రాలు ఆవిర్భవిస్తున్నాయని, బలోపేతమవుతున్నాయని చెప్పారు. రష్యా సన్నిహిత మిత్ర దేశం బెలారస్ ఎస్‌సిఓలో 10వ సభ్య దేశంగా మారడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

షాంఘై సదస్సులో జిన్‌పింగ్ మాట్లాడుతూ, విదేశీ జోక్యాన్ని ప్రతిఘటించేందుకు మనందరం చేతులు కలపాలి. ఒకరికొకరం మద్దతునిచ్చుకోవాలి. పరస్పరం ఆందోళనలను పంచుకోవాలి. మన దేశాల భవిష్యత్తు, మార్గనిర్దేశనం, లక్ష్యం, ప్రాంతీయ శాంతి భద్రతలు, అభివృద్ధి ఇవన్నీ మన నియంత్రణలోనే వుండాలి." అని జిన్‌పింగ్ సదస్సులో మాట్లాడుతూ పేర్కొన్నారు. చరిత్ర పుటల్లో ఎస్‌సిఓ ఎప్పుడూ మంచి స్థానాన్ని దక్కించుకునేలా చూడడం, న్యాయం, పారదర్శకత వైపే వుండడం చాలా కీలకమని వ్యాఖ్యానించారు. న్యాయమైన ప్రపంచ వ్యవస్థకు మనం బాసటగా నిలబడాలని, చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణకు, సాంప్రదాయ విలువలను కాపాడేందుకు కృత నిశ్చయులై ముందుకు సాగాలని పుతిన్ కోరారు. తమ సరిహద్దులకు సమీపంగా వుండే ప్రాంతాల్లో తమ ప్రభావాన్ని పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.అంతర్జాతీయ, ప్రాంతీయ భద్రతలో ఎస్‌సిఓ మరింత కీలక పాత్ర పోషించాలని సంయుక్త డిక్లరేషన్ పేర్కొంది. "బల ప్రయోగం పెరుగుతోంది. అంతర్జాతీయ చట్టాల నిబంధనలు ఒక పద్ధతి ప్రకారం ఉల్లంఘించబడు తున్నాయి. ఘర్షణలు పెరుగుతున్నాయి. ప్రపంచ సుస్థిరతకు ముప్పులు కూడా పెరుగుతున్నాయి." అని డిక్లరేషన్ పేర్కొంది. గాజాలో త్వరగా, సంపూర్ణంగా, స్థిరంగా కాల్పుల విరమణ జరగాలని పిలుపిచ్చింది. పాలస్తీనా సమస్యకు సమగ్ర పరిష్కారాన్ని కనుగొనాలని పిలుపిచ్చింది. దేశాల సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతలను పరస్పరం గౌరవించుకోవాలని డిక్లరేషన్ పిలుపిచ్చింది.

## జోరు మీదున్న లేబర్ పార్టీ

**లండన్ :** లేబర్ పార్టీ మంచి జోరు మీద ఉంది. కన్సర్వేటివ్ పార్టీపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత ఆ పార్టీకి బాగా లాభించింది. అయితే ఈ ఫలితాల తరువాత ప్రజల పరిస్థితి ఏంటన్నది పెద్ద క్వశ్చన్ మార్కుగా మిగిలి ఉంది. కన్సర్వేటివ్ పార్టీ వినాశకర ఫలితాలకు ఆ పార్టీ గత పద్నాలుగేళ్లలో అనుసరించిన విధానాలే కారణం. ఒకరి తరువాత ఒకరు చివరికి రిషి సునాక్ పాలనతో టోరీల పాలన ముగియబోతోంది. ఒకప్పుడు బలమైన నెట్‌వర్కుగా ఉన్న నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్)ని కన్సర్వేటివ్స్ ప్రభుత్వాలు కోలుకోలేని రీతిలో దెబ్బ తీశాయి. వలసదారులను వేధించారు. రువాండాలోని నిర్బంధ శిబిరాలకు వీరిని తరలించారు. ఆహార వస్తువులతో సహా అన్ని రకాల సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో జనం ఫుడ్ బ్యాంక్‌లపై ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చింది. పోషకాహార లోపం వల్ల పిల్లల్లో ఎదుగుదల మందగించినట్లు పలు నివేదికలు సూచిస్తున్నాయి. వారు మునుపటి కంటె పొట్టిగా, పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. కార్యక్రమం, విలువల వారీగా చూస్తే రెండు పార్టీల మధ్య తేడా పెద్దగా ఏమీ కనిపించడం లేదు. ఉదాహరణకు ఎన్‌హెచ్‌ఎస్‌నే తీసుకుంటే ఈరంగానికి తగినన్ని వనరులను ప్రభుత్వ పరంగా సమకూర్చుతానని లేబర్ పార్టీ ఎలాంటి హామీ ఇవ్వలేకపోయింది. పైగా హెల్త్ కేర్‌లో ప్రైవేట్ రంగం పాత్ర గురించి నొక్కి చెప్పింది. ప్రైవేట్ ప్రొవైడర్లు వస్తే ఆసుపత్రుల్లో వెయిటింగ్ లిస్టులను తగ్గించవచ్చని చెప్పింది. స్టార్మర్ నాయకత్వంలోని లేబర్ పార్టీ ఎన్నికలకు ముందు పార్టీలోని వామపక్ష అనుకూలవాదులను బయటకు పంపింది. బడా వ్యాపార, ప్రైవేట్ సెక్టార్ అనుకూల ఆలోచనలతో కొంతమంది సాంప్రదాయక కన్సర్వేటివ్ ఓటర్ల మద్దతు పొందగలిగింది. అదే సమయంలో లేబర్ పార్టీకి సాంప్రదాయకంగా పునాది వర్గంగా వున్న శ్రామికులు, వలసదారుల్లో గణనీయమైన భాగాన్ని అది దూరం చేసుకుంది.గాజాపై ఇజ్రాయిల్ దాడులపై స్టార్మర తీసుకున్న వైఖరి అత్యంత వివాదాస్పదంగా మారింది. కిందిస్థాయి పార్టీ కేడర్ పాలస్తీనాకు సంఘీభావం తెలపాలని చేసిన విజ్ఞప్తులను స్టార్మర బేఖాతరు చేస్తూ ఇజ్రాయిల్‌కు వత్తాసు పలికారు. పాలస్తీనాలో శాంతి, సంఘీభావం కోసం పాటుపడే అభ్యర్థుల నోరు నొక్కేశారు. 40 సంవత్సరాలుగా పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న జెరిమి కార్బిన్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. దీంతో కార్బిన్ ఇస్లింగ్టన్ నుంచి ఇండిపెండెంట్‌గా ఈసారి పోటీ చేశారు. ఆయనకు మద్దతు బిలియనీర్లు, బడా వ్యాపారుల నుంచి కాదు,సామాన్య ప్రజల నుంచే వస్తున్నది. లేబర్ పార్టీని నమ్ముకోవడం కంటె సొంత సామాజిక ఉద్యమాలను నమ్ముకోవడం తప్ప ప్రజలకు వేరే దారి లేదు.




కేరళలో రాజభవన్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టిన విద్యార్థులు

## ఉద్యమించిన విద్యార్థి లోకం

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతం చేశారు. ముఖ్యంగా విద్యార్థుల మద్దతు, ఉత్సాహం కారణంగా బెంగాల్‌లోని చాలా పాఠశాలలు, ఇతర విద్యా సంస్థలు మూసివేశారు. జల్పాయిగురి జిల్లాలో ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేశారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు)లో రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి విద్యాశాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. వందలాది మంది విద్యార్థులు బంద్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని ధ్వజమెత్తారు. మోడీ హయాంలో పేపర్ లీకేజీలు, మోసం, అవినీతి నీట్, నెట్ సహా పలు పరీక్షల్లో అంతర్భాగాలుగా మారాయని విమర్శించారు.. ఈ పోరాటం ఎస్ఎఫ్ఐ ఒక్క సంఘానిదే కాదని, అనేక మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, వైద్యులతో ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని అన్నారు. ఫీజు పెంపు నుండి కోవిడ్ అనంతర సమస్యల వరకు విద్యార్థి ఉద్యమం ఐక్యతను ఈ దేశం చూసిందని అన్నారు.. నీట్, నెట్ పరీక్షలు రాసిన విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలని, పిహెచ్‌డి అడ్మిషన్లల్లో నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రవేశ పరీక్షల మాఫియాలను ప్రోత్సహించే జాతీయ స్థాయి ఉమ్మడి ప్రవేశ పరీక్షలతో అడ్మిషన్లు చేసే విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. టిస్ ముంబాయి, ఐఐటి ముంబాయి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై దాడులను ఆపాలని, ప్రభుత్వ బడులను ఎత్తివేయడాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు.







**మీకోసం**

పెరుగు పుల్లగా ఉంటే అందులో కొద్దిగా పచ్చి కొబ్బరి పేస్టు కలిపితే, పులుపు తగ్గి రుచిగా ఉంటుంది.

**జీవన సౌరభం**

గతం నేర్పిన పాఠాలతో భవిష్యత్తు నిర్మించుకోవడం ఉత్తమ మార్గం.



## సుడి ఒకచోట.. చురకొక చోట ...



బయట నుంచి పరుగున వచ్చిన రుద్ర నట్టింట్లో ఓ మూల కూర్చున్నాడు. 'ఆ మూల ఏం చేస్తున్నావ్?" అని గట్టిగా అరచింది పెద్దమ్మ. 'ఏం లేదు పెద్దమ్మా ఆడుకుంటూ ఉంటే కాలికి దెబ్బ తగిలింది. దానికి మందు రాస్తున్నాను' అన్నాడు రుద్ర.

'ఏదీ ఇలా రా చూస్తాను!" అని పిలిచింది పెద్దమ్మ. రుద్ర మెక్కుతూ పెద్దమ్మ దగ్గరకు వెళ్ళాడు. 'దెబ్బ తగిలింది కాలి వేలికి. నువ్వు మందు రాసింది మోకాలికి. ఇలా అయితే దెబ్బ తగ్గుతుందా?' అని నవ్వుతూ అడిగింది పెద్దమ్మ.

'నోట్లో మాత్ర వేస్తే కడుపు నొప్పి తగ్గింది కదా. అలాంటప్పుడు ఇక్కడ మందు రాస్తే అక్కడ ఎందుకు తగ్గదు?' అని అమాయకంగా అడిగాడు రుద్ర.

'అల్లరోడా! నీకెప్పుడూ ఇలాంటి సందేహాలే! అందుకే అన్నారు 'సుడి ఒకచోట చురక ఒక చోట' అని' అంది పెద్దమ్మ. 'అంటే ఏంటో చెప్పవా?" అని అడిగాడు రుద్ర. 'అయితే చెప్తాను విను.

పూర్వం వెంగళప్ప అనే ఆసామి దగ్గర రెండు ఆవులు ఉండేవి. ఒకసారి అతడికి డబ్బులు అవసరమై ఒక ఆవుని అమ్మడానికి సంతకు తోలుకెళ్ళాడు. ఆ ఆవుకి నెత్తిమీద సుడి ఉండటంతో కొనడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఉసూరుమంటూ ఇంటికి తిరిగి వచ్చాడు.

'సుడి మీద చురక పెట్టు. నీ ఆవు అమ్మకమౌతుంది" అని సలహా ఇచ్చారు ఇరుగు పొరుగు వాళ్ళు. 'సరే'నని చెప్పి, సుడి ఉన్నచోట కాకుండా వేరే చోట చురకలు పెట్టాడు వెంగళప్ప. కొన్నాళ్ళ తర్వాత ఆవుని మళ్ళీ సంతకు తీసుకెళ్లి అమ్మకానికి పెట్టాడు. సుడి అలాగే ఉండటంతో ఈసారి కూడా కొనడానికి ఎవరూ ముందుకు రాలేదు. వెంగళప్ప చేసిన తెలివి తక్కువ పనికి అందరూ నవ్వుకున్నారు.

అప్పటి నుంచి 'సుడి ఒకచోట చురక ఒకచోట' అని సామెత వాడుకలోకి వచ్చింది. సామెతనే లోకోక్తి అని కూడా అంటారు. దెబ్బ తగిలిన చోట కాకుండా వేరొక చోట మందు పెట్టినప్పుడు, తెలివి తక్కువగా పనిచేసినప్పుడు ఈ సామెత వాడతారు' అంది పెద్దమ్మ.

'ఓహో ఇప్పుడు అర్థమయ్యింది. దెబ్బ తగిలిన చోటే మందు పెట్టాలన్న మాట' అన్నాడు రుద్ర. 'నీకు బాగా అర్థమయ్యింది' అంటూ మాటల్లోపెట్టి దెబ్బమీద మందు రాసింది పెద్దమ్మ.


**- కాశీ విశ్వనాథం పట్రాయుడు,**
**94945 24445.**





## సరైన అక్షరాలు రాయండి

**పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన బొమ్మలను ఆంగ్లంలో ఏమంటారో పక్కనే ఇచ్చాం. అయితే వాటిలో కొన్ని అక్షరాలు లేవు. సరైన అర్థాలు వచ్చేలా ఆ ఖాళీలను మీరు పూరించండి చూద్దాం.**

## నేను గీసిన బొమ్మ



**కావ్య శ్రీ**
**5వ తరగతి,**
**అరవింద హైస్కూల్,**
**కుంచనపల్లి,**
**గుంటూరు జిల్లా.**




**పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com**

# 12th ఫెయిల్... ఇంగ్లీషులో విజేత

**ఇన్‌స్టా ప్లాట్‌ఫామ్‌లో రీల్స్ చేయడంతోనే చాలామందికి రోజు మొదలవుతుంది. తిండి, తిప్పలు, బట్టలు, నగలు, వినోదం, విజ్ఞానం ఒకటా రెండా ... ఎన్నెన్నో వీడియోలు కుప్ప తెప్పలుగా చేస్తున్నారు. వాటి మధ్యలోనే ఉంటాయి, భాషా సంబంధమైన బోధనా వీడియోలు. ఒరిస్సాకు చెందిన 21 ఏళ్ల ధీరజ్ టక్రీ... అమెరికన్ ఉచ్ఛారణతో ఎలా మాట్లాడాలో చెబుతూ చేసే రీల్స్‌ను లక్షలాది మంది ఫాలో అవుతున్నారు. అంతమాత్రాన అతడు తొలినుంచీ ఇంగ్లీషులో నిష్ణాతుడు అనుకోకండి. ఒకప్పుడు ధీరజ్ ఇంగ్లీష్ అంటే ఆమడదూరం పరుగెత్తేవాడు. మరి ఇప్పుడు సులభ సూత్రాలు చెప్పేంత ప్రతిభ, పరిజ్ఞానం ఎలా సంపాదించాడు?**

ధీరజ్‌ది ఒరిస్సాలో ఓ చిన్న గ్రామం. తండ్రిది సైకిలు రిపేరు షాపు. తల్లి, ఊరూరు తిరిగి గాజులు విక్రయిస్తుంది. ఇంత పేదరిక కుటుంబంలో ఐదుగురు పిల్లల మధ్య ధీరజ్ ఒకడు. చదువు అబ్బలేదు. ఇంగ్లీషే కాదు, అన్ని సబ్జెక్టులూ అతనికి కొండంత భారంగా ఉండేవి. 11వ తరగతి వరకు ఎలాగోలా గట్టెక్కినా 12వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అన్ని సబ్జెక్టులూ మిగిలిపోయాయి. 90 కోట్ల 9 లక్షల జనాభా గల గ్రామీణ భారతం మనది. అక్కడ విద్యనభ్యసించే పిల్లల్లో 14 నుండి 18 ఏళ్ల మధ్య వారిలో 42 శాతం మంది చిన్న చిన్న ఇంగ్లీషు వ్యాక్యాలు కూడా చదవలేరని ఇటీవల విడుదలైన ప్రథాన్ ఫౌండేషన్ సర్వేలో తేలింది. వారిలో ఒకడే ధీరజ్ అన్నమాట.

అయితే అందరిలో అతనూ ఉంటే ఇప్పుడు మనం చెప్పుకునే వాళ్లమే కాదు. పరీక్షల్లో ఫెయిల్ అయిన ధీరజ్ 2019 నాటికి కేరళ బైబిల్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరాడు. అక్కడ చర్చి ప్రార్థనా గీతల్లో ఒక సభ్యుడిగా ఉండాలని ప్రయత్నించాడు. అయితే ఇంగ్లీషు పరిజ్ఞానం లేకపోవడం వల్ల ఆ అవకాశం అతనికి దక్కలేదు. కానీ, ఇంగ్లీషులో ఎలా పరిణతి సాధించాలో నేర్చుకున్నాడు.

'నాకు ఇంగ్లీషు భాష గొప్పతనం తెలీదు. కానీ ఏదైనా భాషపై పట్టు సాధిస్తే అది మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని మాత్రం తెలుసు. ఆ ప్రయత్నంలో భాగంగా చిన్న చిన్న ఇంగ్లీషు వీడియోలు చూడడం ప్రారంభించాను. వాటిలో వ్యక్తులు మాట్లాడే యాసని గమనించేవాడిని. నాకు ఆ మాటలు భలే గమ్మత్తుగా అనిపించేవి. చాలా స్పీడ్‌గా, పదాలన్నీ కలిపి పలకడం చూసి చాలాసార్లు నవ్వుకునేవాడ్ని. లాక్‌డౌన్‌లో ఇంటికే పరిమితమయ్యాక ఎక్కువ సమయం దొరికింది. ఈసారి ఇంగ్లీషు ఎలా పలకాలో నేర్చుకోవాలనుకున్నాను. ఒక బ్రెజీలియన్ యూట్యూబర్‌ని ఫాలో అయ్యేవాడిని. అతను అసలు ఇంగ్లీషు నేర్చుకోలేదు. అయినా స్పోకెన్ ఇంగ్లీషు పాఠాలు చెప్పేవాడు. అలా నేను యూట్యూబ్‌లో చాలామంది ఇంగ్లీషేతర దేశాల వారు ఇంగ్లీషు బోధించడం చూశాను. అవి నన్ను బాగా ఆకర్షించాయి. నేను కూడా అలాంటిది ఏదైనా చేయాలనుకుని గట్టిగా నిర్ణయించుకున్నాను' అని ధీరజ్ తన ఇంగ్లీష్ ప్రయాణం గురించి చెబుతున్నాడు.

ధీరజ్ పెద్దన్న ఫిరోజ్ అప్పటికే యూట్యూబ్‌లో కొన్ని స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు నిర్వహిస్తున్నాడు. వాటితో వచ్చిన ఆదాయంతో ఇంటి అవసరాలు కూడా తీరుస్తున్నాడు. ధీరజ్ తన ఆలోచనను అన్నతో పంచుకోగానే అతను చాలా ప్రోత్సహించాడు. 2023 నుండే ధీరజ్ సోషల్ మీడియాలో ప్రవేశించాడు.



ధీరజ్ వీడియోలను మొదట అతని స్నేహితులే అనుసరించేవారు. 65 వీడియోల వరకు 160 మంది ఫాలోవర్స్ మాత్రమే ఉండేవారు. కొత్తదనం కోసం ప్రయత్నిస్తున్న ధీరజ్ గతేడాది డిసెంబరులో ఇంగ్లీషుతో పాటు హిందీలో కూడా తన వీడియోను ప్రచారం చేశాడు. ఆ వీడియో రాత్రికి రాత్రే వైరల్ అయిపోయింది. నెల రోజుల వ్యవధిలోనే లక్షమంది ఫాలోవర్లు తయారయ్యారు.

చెప్పుకోదగ్గ వేతనం అందుతోంది. అయినా ధీరజ్ తన వీడియోలను ఇంకా వి స్త్ర తం చేయాలనుకుంటున్నాడు. నేను ఈ వీడియోలని ఇంకా కొనసాగిస్తాను. ఎప్పటివరకు అంటే, మా గ్రామంలో ఓ స్కూలు నిర్మించాలి. అందులో ఇంగ్లీషుతో పాటు అన్ని భాషలపై పట్టు సాధించేలా శిక్షణ ఇవ్వాలి. సబ్జెక్టుల్లో మార్కులు రావడం కాదు, ఆ భాషని ఉపయోగించడంలో నైపుణ్యం సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి' అని తన ఇన్‌స్టా ఖాతాలో రాసుకొచ్చాడు. ధీరజ్ ఫాలోవర్లు అంతా ఇప్పుడు ఆ మాటలకు కూడా ఫిదా అయిపోతున్నారు.

'బ్రదర్... నువ్వు మా మైండ్‌సెట్‌ని పూర్తిగా మార్చేశావు', 'బ్రో నువ్వు అసలు సిసలైన ఇంగ్లీషుని నేర్పిస్తున్నావు', 'ధీరజ్ బ్రో నువ్వు మా ఇంగ్లీషు టీచర్ కంటే బాగా చెబుతున్నావు' అంటూ అతని అభిమానుల నుంచి లెక్కలేనన్ని ప్రశంసలు వచ్చి పడుతున్నాయి.

పరీక్ష తప్పిన పిల్లలు ఆకతాయిలుగా తయారవుతారని అందరూ భావిస్తారు. కానీ, ధీరజ్ లాంటి వారు ఆ అభిప్రాయాలు తప్పని నిరూపిస్తున్నారు. ఎవరిలో ఏ టాలెంట్ ఉందో ఎవరికి తెలుసు? తమకు తగ్గ అవకాశం ముందుకు వచ్చినప్పుడు బ్రహ్మాండంగా రాణించే పిల్లలు మనచుట్టూ ఎంతోమంది!



## దురదలను ఇలా వదిలించుకోండి..

**వర్షాకాలం వచ్చిందంటే చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా చర్మ సమస్యలు, ఫంగల్ ఇన్ ఫెక్షన్స్. కాళ్లు, చేతి వేళ్ల మధ్యలో ఎక్కువగా దురదగా అనిపిస్తుంది. ఈ సమస్యలను కొన్ని చిట్కాలతో త్వరగా పరిష్కరించుకోవచ్చు.**

**పసుపు :** తడి వాతావరణంలో ఎక్కువగా ఉన్నప్పుడు వేళ్ల మధ్య దురద వస్తుంటుంది. ఈ సమస్యను తగ్గించడంలో పసుపు చక్కగా పని చేస్తుంది. దురదగా వున్నచోట కాస్తంత పసుపులో కొంచెం కొబ్బరినూనె వేసి మర్దనా చేసుకోవాలి.

**బేకింగ్ సోడా :** దురదగా అనిపించిన చోట బేకింగ్ సోడా పెట్టడం వల్ల దురద తగ్గడమే కాక, మరో చోటికి వ్యాపించకుండా చేస్తుంది. గోరు వెచ్చటి నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా వేసి అందులో కాళ్లను కూడా ఉంచవచ్చు.

**వేప ఆకులు :** వేప ఆకులతో కూడా దురద, ఇన్ ఫెక్షన్ వంటివి తగ్గించుకోవచ్చు. వీటిల్లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి కాబట్టి మంచి ఉపశమనం లభిస్తుంది. వేప ఆకులను నీటిలో మరిగించి చల్లారిన తర్వాత దురద లేదా చర్మం ఇన్ ఫెక్షన్ ఉన్న చోట రాయాలి. రెండు రోజుల్లో ఫలితం కనిపిస్తుంది.

**కొబ్బరి నూనె :** కొబ్బరి నూనెతో కూడా కాళ్ల మధ్యలో వచ్చే ఇన్ ఫెక్షన్ తగ్గించుకోవచ్చు. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇవి చర్మానికి ఎంతో ప్రయోజనం చేకూర్చుతాయి. కొబ్బరి నూనెని వేడి చేసుకుని గోరు వెచ్చగా ఉన్నప్పుడు రాయాలి. ఇందులో పసుపు కూడా కలిపి రాసుకోవచ్చు.

**యాంటీ ఫంగల్ పౌడర్ :** వర్షాకాలంలో బయటికి వెళ్లే ముందు పాదాలకు యాంటీ ఫంగల్ పౌడర్‌ను పూయాలి. ఆ తర్వాత సాక్స్, షూస్ ధరించాలి. అలాగే రాత్రిపూట యాంటీ ఫంగల్ లోషన్ రాయాలి. ఇలా చేయడం వల్ల వర్షాకాలంలో పాదాల నుండి దుర్వాసన పోవడమే కాకుండా ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి పాదాలను కాపాడుతుంది.




## 'మా కాళి' మూవీ టీజర్

రైమా సేన్ ప్రధాన పాత్రలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోన్న చిత్రం 'మా కాళి'. 'ద స్టోరీ ఆఫ్ మదర్‌లాండ్' అనేది ట్యాగ్‌లైన్. విజయ్ యాలకంటి రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు.

## డబ్బింగ్‌లో 'విశ్వంభర'

హీరో చిరంజీవి నటిస్తున్న చిత్రం 'విశ్వంభర'. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుంది. ఈ సినిమా డబ్బింగ్ పనులు కొనసాగుతున్నాయి. అత్యున్నత స్థాయి విఎఫ్ఎక్స్ ఉపయోగిస్తున్నారనేది సమాచారం. మరికొద్ది రోజుల్లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభంకానున్నాయి. యువి క్రియేషన్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. త్రిష, కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కునాల్ కపూర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం, డిపిఒ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్.



## లాంగ్‌షూట్‌లో 'మిరాజ్'

హీరోగా చరణ్, హీరోయిన్‌గా దీపిక నటిస్తున్న సినిమా 'మిరాజ్'. విష్ణుదేవ్ రచన, దర్శకత్వంలో తామాడ ప్రదీప్ మేనేజర్‌గా ఈ సినిమా నిర్మాణం కొనసాగుతోంది. తెలుగు, ఒడియాలో ద్విభాషా చిత్రంగా ఏకకాలంలో నిర్మిస్తున్నారు. లాంగ్‌షూట్‌లో మలి షెడ్యూల్ కొనసాగుతోంది. దుర్గా కళ్యాణి, లక్ష తామాడ కీర్తన, దీపిక, ఆర్.శృతి, ఎం.శృతి, ఎం.స్వాతి, ఎం.మహాలక్ష్మి నటిస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా శరత్, డిఒపిగా ఎండిబి ఖలీల్ వ్యవహరిస్తున్నారు. క్యారెక్టర్ ఆర్టిస్టులు డాక్టర్ కుమార్ నాయక్, రమేష్ యాదవ్ కీరోల్‌లో నటిస్తున్నారు. ఈనెలాఖరు వరకూ కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించనున్నట్లుగా చిత్ర మేకర్లు ప్రకటించారు.



## చంద్రబోస్ సొంతూళ్లో ఆస్కార్ గ్రంథాలయం

ప్రముఖ సినీ గేయరచయిత కనుకుంట్ల సుభాష్ చంద్రబోస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగెలో ఆస్కార్ గ్రంథాలయం నిర్మించారు. ఆర్ఆర్ఆర్ సినిమాలో చంద్రబోస్ రాసిన నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన సమయంలో తన గ్రామ ప్రజలు ఆయనకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా చల్లగరిగెలో తనకు దక్కిన గౌరవానికి గుర్తుగా 'ఆస్కార్ గ్రంథాలయం' ఏర్పాటు చేస్తానని చంద్రబోస్ మాట ఇచ్చారు. గ్రామంలో ఇది వరకే ఉన్న పాత గ్రంథాలయ భవనం స్థానే రూ. 36 లక్షలతో కొత్త భవనాన్ని నిర్మించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, చంద్రబోస్ చేతుల మీదుగా గురువారం నాడు ఈ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. రెండంతస్తులతో అన్ని వసతులతో దానిని ఆయన నిర్మించారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న గ్రామంలోని యువకులకు అవసరమయ్యే అన్ని పుస్తకాలను అక్కడ ఏర్పాటు చేయనున్నారు. సుమారు 30 ఏళ్ల కెరీర్‌లో సినీ పాటల రచయితగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు చంద్రబోస్. 860 సినిమాల్లో 3600కిపైగా పాటలు రాశారు. సామాన్యుడిగా ప్రయాణం మొదలుపెట్టిన చంద్రబోస్ అసామాన్యంగా చిత్రసీమలో ఎదిగారు. ఆర్ఆర్ఆర్ సినిమాలో ఆయన రచించిన పాటకు ఆస్కార్ అవార్డు దక్కింది. కొండపొలం (2021) సినిమాలోని ధమ్ ధమ్ ధమ్ పాటకు జాతీయ ఉత్తమ గీత రచయితగా జాతీయ అవార్డును కూడా ఆయన సొంతం చేసుకున్నారు ఎస్సార్ విశ్వ విద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ ఆయన అందుకున్నారు.

## 'కెప్టెన్ మిల్లర్'చిత్రానికి అంతర్జాతీయ అవార్డు




హీరో ధనుష్- అరుణ్ మాథవేశ్వరన్ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'కెప్టెన్ మిల్లర్'. ఈ ఏడాదిలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పించటమే కాకుండా తాజాగా అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. లండన్‌లో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో సత్తా చాటింది. యుకె నేషనల్ ఫిల్మ్ అవార్డులలో ధనుష్ నటించిన కెప్టెన్ మిల్లర్ ఉత్తమ విదేశీ భాషా చిత్రంగా అవార్డును సొంతం చేసుకున్నట్లు మాథవేశ్వరన్ తెలిపారు. గ్రే మ్యాన్ సినిమా ద్వారా ధనుష్‌కు అంతర్జాతీయ గుర్తింపు ఉంది. తాజాగా ఈ అవార్డు రావటంతో ఆయన పేరు ఇప్పుడు హాలీవుడ్‌లో ట్రెండ్ అవుతోంది. పలు హాలీవుడ్ చిత్రాలతో పోటీపడినప్పటికీ విజేత కెప్టెన్ మిల్లర్ కావటంతో పలువురు భారతీయ సినిమా అభిమానులు సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఇక ఇదే కేటగిరిలో భూమి పెడ్నేకర్ కీలకపాత్రలో నటించిన 'భక్షక్' కూడా నామినేషన్‌లో చోటు దక్కించుకుంది. కానీ ఈ అవార్డు అందుకోలేకపోయింది. ధనుష్‌తోపాటుగా ఈ చిత్రంలో సందీప్‌కిషన్, ప్రియాంక మోహన్, నివేదిత సతీష్, ఎడ్వర్డ్ సోనెన్‌బ్లిక్ కీలకపాత్రలు పోషించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం ధనుష్ 'రాయన్'లో నటిస్తున్నారు. ఆయనే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈనెల 26న విడుదల కానుంది. సందీప్‌కిషన్, ఎస్‌జె సూర్య, కాళిదాస్ జయరామ్ వంటివారు ఇందులో కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

# ఛాంపియన్స్‌కు నీరాజనాలు




టి20 ప్రపంచకప్‌లో ముంబయి బీచ్‌రోడ్డులో టీమిండియా ఆటగాళ్లు

**న్యూఢిల్లీ:** బార్బొడాస్‌నుంచి భారత్‌కు విచ్చేసిన ఐసిసి టి20 ఛాంపియన్స్‌కు ఘన స్వాగతం లభించింది. ప్రధాని మోడీని కలిసిన అనంతరం ముంబయిలోని బీచ్‌రోడ్డుకు చేరిన వీరిని చూసేందుకు అభిమానులు లక్షలాదిగా విచ్చేశారు. అనంతరం వాంఖడే స్టేడియంలో భారత ఆటగాళ్లు వరల్డ్ కప్ సంబరాలను అభిమానులతో పంచుకున్నారు. రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, పేసర్ బుమ్రాలు ట్రోఫీ విజయంలో కీలకమైన హార్దిక్ పాండ్యాను బిసిసిఐ అధికారులు అభినందించారు. ఆ తర్వాత బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్ని, కార్యదర్శి జై షా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లాలు రూ.125 కోట్ల ప్రైజ్‌మనీ చెక్‌ను అందించారు. తొలుత రోహిత్ బృం దం స్టేడియమంతా కలియదిరుగుతూ.. సంతకా లు చేసిన బంతుల్ని స్టాండ్స్‌లో అభిమానులకు విసిరారు.





**వర్షాన్ని లెక్కచేయకుండా.**

ముంబయి బీచ్ రోడ్డుకు చేరుకున్న చేరుకున్న టీమిండియా క్రికెటర్లను చూసేందుకు అభిమానులు పోటెత్తారు. ఆ సమయం లో వర్షం కురుస్తుండగా.. వర్షాన్ని సైతం లెక్కచేయ కుండా వరల్డ్ కప్ వీరులకు స్వాగతం పలికేందుకు బారులు తీరారు. బార్బడోస్‌లో జూన్ 29న పొట్టి ప్రపంచకప్ ను ముద్దాడిన భారత జట్టు.. బెరిల్ తుఫాన్ కారణంగా ఆలస్యంగా స్వదేశంలో అడుగుపెట్టింది. బీసీసీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో జూలై 4 ఉదయం టీమిండియా ఢిల్లీ విమానాశ్రయంలో దిగగానే దేశమంతా మరొకసారి సంబరాల్లో మునిగిపోయింది. వరల్డ్ కప్ ట్రోఫీతో ఉదయం ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన భారత జట్టు సభ్యులు.. అశేష అభిమానుల సమక్షంలో విక్టరీ పరేడ్‌లో పాల్గొన్నారు. మెరైన్ డ్రైవ్ పరేడ్ అనంతరం వాంఖడే స్టేడియంలో జగజ్జేతలకు బీసీసీఐ సన్మానం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దిగ్గజ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, రవిశాస్త్రి, సునీల్ గవాస్కర్ తదితరులు హాజరయ్యారు.

## మూడోరౌండ్‌కు జకోవిచ్

- డిమిత్రోవ్, షెల్టన్ కూడా..
- వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ



**లండన్:** వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో 2వ సీడ్ నొవాక్ జకోవిచ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో జకోవిచ్ 6-3, 6-4, 5-7, 7-5తో ఫెరెమ్లై(బ్రిటన్)ను ఓడించాడు. మరో పోటీలో 10వ సీడ్ డిమిత్రోవ్(బల్గేరియా) ఐదుసెట్ల హోరాహోరీ పోరులో షంగ్(చైనా)పై చెమటోడ్చి నెగ్గాడు. హోరాహోరీగా సాగిన ఆ మ్యాచ్‌లో డిమిత్రోవ్ 5-7, 6-7(4-7), 6-4, 6-2, 6-4తో విజయం సాధించాడు. ఇక 14వ సీడ్ షెల్టన్(అమెరికా) 4-6, 7-6(7-5), 6-7(5-7), 6-3, 7-6(10-7)తో హారీస్(దక్షిణాఫ్రికా)ను ఓడించి మూడోరౌండ్‌కు చేరారు.

**పెగూల ఔట్..**

ఇక మహిళల సింగిల్స్‌లో మరో సంచలనం నమోదైంది. 5వ సీడ్, అమెరికాకు చెందిన టైటిల్ ఫేవరెట్ పెగులా అనూహ్యంగా రెండోరౌండ్‌లోనే ఓటమిపాలైంది. మూడోసెట్ల హోరాహోరీ పోరులో పెగూల 4-6, 7-6(9-7), 1-6తో చైనాకు చెందిన వాంగ్ చేతిలో ఓడింది. మరో పోటీలో 13వ సీడ్ ఒస్టాపెంకో 6-3, 6-0తో స్నిగుర్(ఉక్రెయిన్)ను, 14వ సీడ్ కసట్కినా(రష్యా) 6-3, 6-0తో మియాజకా(డెన్మార్క్)ను ఓడించి మూడోరౌండ్‌కు చేరారు.

బాంబ్రీ జోడీ ముందంజ..

పురుషుల డబుల్స్‌లో యుకీ బాంబ్రీ జోడీ ముందంజ వేసింది. గురువారం జరిగిన తొలిరౌండ్ పోటీలో బాంబ్రీ-ఒలివెట్టి(ఫ్రాన్స్) జంట 6-4, 6-4తో కజకిస్తాన్ జంటను చిత్తుచేసింది. మరో పోటీలో ఎన్ బాలాజీ(భారత్)-జాన్సన్(డెన్మార్క్) జంట 4-6, 5-7తో క్రొయేషియా-ఎస్టోనియా జంట చేతిలో వరుససెట్లలో ఓడారు.

## స్పెయిన్‌తో జర్మనీ ఢీ

### నేటినుంచి యూరో క్వార్టర్ ఫైనల్స్




**బెర్లిన్(జర్మనీ):** యూరో-2024 క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లు నేటినుంచి జరగనున్నాయి. ఆతిథ్య జర్మనీతో ఫిఫా ప్రపంచకప్ మాజీ ఛాంపియన్ స్పెయిన్ జట్టు తలపడనుంది. స్పెయిన్-జర్మనీ జట్ల మధ్య జరిగే తొలి క్వార్టర్‌లో ఆతిథ్య జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ప్రి క్వార్టర్స్‌లో జర్మనీ జట్టు 2-0గోల్స్‌తో డెన్మార్క్‌ను ఓడించగా.. మరో మ్యాచ్‌లో స్పెయిన్ జట్టు 4-1గోల్స్‌తో జార్జియాను చిత్తుచేసి క్వార్టర్స్‌కు చేరింది. నేడు జరిగే మరో క్వార్టర్స్ పోటీలో పోర్చుగల్-ఫ్రాన్స్ జట్లు తలపడనున్నాయి.

**క్వార్టర్‌ఫైనల్స్...**

5(శుక్ర) : స్పెయిన్ × జర్మనీ (రా.9.30గం॥)
పోర్చుగల్ × ఫ్రాన్స్(రా.12.30గం॥లకు)
6(శని) : ఇంగ్లండ్ × స్విట్జర్లాండ్(రా.9.30గం॥)
నెదర్లాండ్స్ × టర్కీ(రా.12.30గం॥లకు)


Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68